



# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం

మంగళవారం 27-01-2026 పేజీలు : 24


# ఘనంగా గణతంత్ర వేడుకలు

➩ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ➩ 498 మంది ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం సంక్షేమ,అభివృద్ధి పథకాల తాలూక స్టాళ్ల ఏర్పాటు



2వ పేజీలో

## సముద్ర గర్భంలో త్రివర్ణ పతాకం..

☆ ఋషికొండ తీరంలో అరుదైన దేశభక్తి కార్యక్రమం
☆ 15 అడుగుల లోతుకు వెళ్లిన స్కూబా డైవర్స్ డైవ్ అడ్డా ఆధ్వర్యంలో ప్రత్యేక ఆవిష్కరణ



## ఐ అండ్ పీఆర్ డిప్యూటీ డైరెక్టర్ సదారావు కు దక్కిన గౌరవం

● గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదగా ప్రతిభా పురస్కారం



6వ పేజీలో

## మొదలైన క్రికెట్ సందడి,,

➢ 28నభారత్-న్యూజిలాండ్ టీ20 మ్యాచ్ ➢ నగరానికి చేరుకున్న ఇరు జట్లు ➢ ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో పూర్తి ఏర్పాట్లు ➢ మ్యాచ్ తిలకించేం దుకు భారీగా రానున్న అభిమానులు ➢ మ్యాచ్ కు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు ➢ వాహనదారులకు ప్రత్యేక పార్కింగ్ సదుపాయం ➢ ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా తగు చర్యలు ➢ మ్యాచ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న అభిమానులు




6వ పేజీలో

## కలెక్టరేట్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జేసీ



## పెందుర్తిలో దారుణ హత్య

➩ బీరు సీసాలు, కర్రలతో దాడి..! ➩ హత్య కు దారితీసిన పాత కక్షలు..! ➩ మద్యం సేవించిన సమయంలో జరిగిన ఘటన



(వార్త 3వ పేజీలో)

## రికార్డులు తారుమారు..?



⮩ పద్మనాభం లో రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం

2వ పేజీలో

## జిల్లా కోర్టులో జాతీయ పతాక ఆవిష్కరణ



3వ పేజీలో

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**• 13,113 మందికి నగదు ప్రోత్సాహకాలు అందజేత**

**• అవార్డులు పొందినపోలీసు అధికారుల కు సీపీ అభినందనలు**

(విశాఖపట్నం : మేజర్ న్యూస్)

విశాఖ పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. విశాఖ జిల్లా కలెక్టర్.ఎన్. హరేంధిర ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ప్రగతిని తెలియజేస్తూ కొనసాగిన శకటాల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సంక్షేమ పథకాల కింద నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఉత్తమ సేవలందించిన అధికారులకు పురస్కారాలను కూడా అందించారు. సోమవారం నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. స్వాంతత్ర్య సమరయోధులు, పద్మ అవార్డుల విజేతలు, రాజకీయ ప్రముఖులు, న్యాయ, పరిపాలనా అధికారులు వేడుకల్లో భాగస్వామ్యమయ్యారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీతో కలిసి జిల్లా కలెక్టర్ ఓపెన్ టాప్ వాహనంపై మైదానాన్ని సందర్శించారు. అనంతరం పరేడ్ కమాండర్ సారథ్యంలో మార్చ్ ఫాస్ట్ మొదలు కాగా పోలీస్ సిబ్బంది, ఎన్.సి.సి. క్యాడెట్లు కవాతు నిర్వహించారు. వారి నుంచి కలెక్టర్, వేదికపై ఆశీనులైన ఇతర అతిథులు గౌరవ వందనం స్వీకరించారు. శాంతికి చిహ్నం, జాతి సమైక్యతను చాటి చెబుతూ జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులు జాతీయ జెండా రంగులతో కూడిన బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు. అనంతరం జిల్లా ప్రగతి విశేషాలను వివరిస్తూ కలెక్టర్ అభివృద్ధి నివేదికను చదివి వినిపించారు.






### అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు..

గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలోజిల్లాలోని ఎనిమిది పాఠశాలలకు చెందిన 440 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యంతం దేశభక్తిని, దేశ సమగ్రతను చాటి చెప్పాయి. నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే జయహో జానకి అనే గేయ నృత్య ప్రదర్శనతో ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆసాంతం అలరింపజేశాయి. సంఘటనం ఒక యజ్ఞం అంటూ మేఘాద్రి గెడ్డ డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులం విద్యార్థులు, ఏ దేశమేగినా అంటూ మధురువాడ సన్ స్కూల్ విద్యార్థులు, జయ భారత జనని అంటూ తగరపువలస కేథరిన్ పాఠశాల విద్యార్థులు, ఖూబ్ నహీ ఫర్ జష్న్ యే భారత్ అంటూ విశాఖ వ్యాలీ పాఠశాల విద్యార్థులు, నెత్తురు మరిగితే ఎత్తర జెండా అంటూ పద్మనాభం కేజీబీవీ విద్యార్థులు, దేశ రంగీలా పేరుతో సేక్రడ్ హార్ట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, యే వతన్, వతన్ అంటూ పెందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేశారు.

### సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతిబింబించేలా శకటాల ప్రదర్శన..

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతిబింబించేలా జిల్లాలోని వివిధ శాఖల ఆధ్వర్యంలోని ప్రగతిని తెలియజేస్తూ ఎనిమిది శకటాల ప్రదర్శన నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ విశాఖ లక్ష్యాలను తెలుపుతూ జీవీఎంసీ, భవిష్యత్తు విశాఖ కొరకై సుస్థిరమైన మౌలిక వసతుల అభివృద్ధి, శాఖాపరమైన కార్యకలాలను మేళవిస్తూ వీఎంఆర్డీఏ, దీపం పథకం ఫలాలను వివరిస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థ విభాగం, నా ఆరోగ్యం - నా హక్కు అనే అంశంతో వైద్యారోగ్య శాఖ, మన ఇల్లు.. మన గౌరవం పేరుతో గృహ నిర్మాణ శాఖ, ఐటీ కంపెనీల రాక... కేటాయింపులను వివరిస్తూ ఏపీఐఐసీ, మహిళా సాధికారతను ప్రతిబింబిస్తూ స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, నైపుణ్య విలువలతో అభివృద్ధి, సమగ్రాభివృద్ధి నినాదంతో సమగ్ర శిక్ష, పాఠశాల విద్యాశాఖలు శకటాలను ప్రదర్శించాయి.

### శకటాల ప్రదర్శనలో విజేతలు..

ప్రగతి విశేషాలను తెలుపుతూ ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శనలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ విశాఖ పై జీవీఎంసీ తయారు చేసిన శకటం అందరినీ విశేషంగా ఆకట్టుకొని ప్రథమ స్థానంలో నిలిచింది. నైపుణ్య, విలువలతో విద్యార్థి సమగ్ర అభివృద్ధి అనే అంశంపై విద్యాశాఖ ప్రదర్శించిన శకటం ద్వితీయ స్థానం సొంతం చేసుకోగా, మహిళా సాధికారతలిను తెలియజేస్తూ మహిళా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ రూపొందించిన శకటం తృతీయ స్థానంలో నిలిచింది. ఇదిలా ఉండగా సివిల్ సప్లైస్ విభాగం రూపొందించిన శకటం ప్రోత్సాహక బహుమతి గెలుచుకుంది. కలెక్టర్ చేతుల మీదుగా ఆయా విభాగాల అధికారులు బహుమతులు అందుకున్నారు.

### నగదు ప్రోత్సాహకాలు..

సంక్షేమ పథకాలను, ప్రయోజనాలను వివరిస్తూ డీఆర్డీఏ, జీవీఎంసీ-యూసీడీ, సమగ్ర శిక్షా, పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ, ఉద్యాన శాఖలు, ఏపీఎంఐపీ, డ్వామా, మత్స్యశాఖ, బీసీ, ఎస్సీ కార్పొరేషన్, బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో స్టాళ్లు ఏర్పాటు చేశారు. స్టాళ్లను సందర్శించిన జిల్లా కలెక్టర్ వివిధ సంక్షేమ పథకాల కింద 13,113 మందికి రూ. 809.15 కోట్ల నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా 498 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు ఇచ్చారు.

### 498 మందికి ప్రతిభా పురస్కారాలు..

ఉత్తమ సేవలందించిన 498 మంది అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాధుర్, డిప్యూటీ కలెక్టర్లు ఎస్.డి. అనిత, బి.వి. రమణ, జీవీఎంసీ అదనపు కమిషనర్లు రమణ మూర్తి, వర్మ, సీఈ



సత్యనారాయణ రాజు, సీసీపీ ప్రభాకర్, సీఎంవో నరేశ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు కలెక్టర్ నుంచి ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు.

వివిధ విభాగాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన 35 మంది జిల్లా స్థాయి అధికారులు, మిగిలిన కింది స్థాయి అధికారులు, సిబ్బంది పురస్కారాలు స్వీకరించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు, న్యాయ, పోలీసు, రెవెన్యూ అధికారులు, రాజకీయ ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డులు తారుమారు..

**• పెంట గ్రామంలో జిరాయితీ భూములను ఇనాం భూములుగా నమోదు • పెంట గ్రామంలో భూమి-గంధవరంలో చూపిస్తున్న నూతన సర్వే నెంబర్లు**

**• డ్రాఫ్ట్ పాసుబుక్ చేతికిచ్చి బలవంతంగా ఈ కేవైసీ తీసుకున్న రెవిన్యూ అధికారులు**

**• తప్పు జరిగిందని వీఆర్వో వాట్సప్ స్టేటస్ లు హల్ చల్**

గాఢ నిద్రలో రెవిన్యూ అధికారులు

**పద్మనాభం, జనవరి 26, మేజర్‌న్యూస్:** అధికారుల నిర్లక్ష్యం అడుగడుగునా స్పష్టంగా కనిపిస్తోంది. చేసింది తప్పు అని తెలిసినా, తమ తప్పులను సరిదిద్దుకునే ప్రయత్నం చేయకపోగా, సమర్ధించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారుల తప్పిదాల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. తమ జీవితాలతో ఆటలాడుకుంటున్నారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టాదారు పాసు పుస్తకాలలో జిరాయితీకి బదులుగా ఇనాం భూములుగా తప్పులు దొర్లిన పట్టించుకునే వారు లేరు. అధికారులు చేసిన తప్పులను రైతులు గుర్తించి నిలదీసిన, చేసిన పోరబాట్లును రెవెన్యూ అధికారులు సమర్ధించుకుంటూ,బెదిరింపులకు పాల్పడటం విశేషం... పద్మనాభం మండలం పెంట పంచాయితీ, రెవిన్యూ గ్రామంలో రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం బట్టబయలైంది. పెంట రెవిన్యూ గ్రామంలో రైతులకు కొద్ది రోజుల క్రితం ఇచ్చినటువంటి డ్రాఫ్ట్ 1-బి పట్టాదారు పాస్ పుస్తకాల లో జిరాయితీకి బదులుగా,ఇనాం భూములుగా తప్పులు పడినట్లు రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. వందల సంవత్సరాల నుండి జిరాయితీ భూములుగా ఉన్నటువంటి భూములను, ఇనాం భూములుగా రికార్డులలో ఎలా నమోదు చేస్తారని రైతులు రెవిన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫేజ్-1 లో నిర్వహించిన రీ సర్వే లో చాలా సర్వే నెంబర్లు తప్పుగా నమోదు అయినట్లు రైతులు చెబుతున్నారు. పెంట గ్రామంలో ఉన్నటువంటి చాలా కుటుంబాలు తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాలకు బ్రతుకుతెరువు కోసం వలస వెళ్లాయని, వాళ్లకి ఎవరికీ కూడా తగు సమయం ఇవ్వకుండా రీ సర్వేను పూర్తి చేసినట్లు రైతులు రోదిస్తున్నారు. పెంట రెవిన్యూ గ్రామంలో సుమారు 200 మంది రైతులకు సంబంధించిన డ్రాఫ్ట్ 1-బి పాస్ పుస్తకాలలో అవకతవకలు జరిగినట్లు రైతులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా పెంట రెవెన్యూ గ్రామంలో ఓసి కులానికి సంబంధించిన వారు ఎవరూ లేరని, కానీ చాలామంది రికార్డులలో బీసీ కులానికి సంబంధించిన వారిని ఓసి కులస్తులుగా నమోదు చేసినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఓసి కులస్తులుగా రికార్డులలో చూపించడం వలన, రైతులకు రావలసిన సబ్సిడీ లోన్స్ కూడా రావని రైతులు బాధపడుతున్నారు. చాలామంది రైతుల పేర్లు కూడా తప్పు పడ్డాయని, మరికొంతమంది రైతుల తండ్రి పేరు కూడా తప్పు పడిందని, ఇంకొంతమందికి రికార్డులలో ఫోటో కూడా ముద్రించలేదని రైతులు లబోదిబోమంటున్నారు. పెంట రెవెన్యూ గ్రామంలో రైతులందరూ ఆశ్చర్యపడే విషయం ఏమిటంటే కొంతమంది రైతుల సర్వే నెంబరు పరిశీలించగా పెంట రెవిన్యూ గ్రామంలో ఉన్న భూమి, గంధవరం గ్రామంలో చూపిస్తుంది. దీంతో కొంతమంది రైతులు ఒక్కసారిగా అవాక్కయ్యారు.

### తప్పు జరిగిందని వీఆర్వో వాట్సప్ స్టేటస్ లు హల్ చల్

పెంట రెవిన్యూ గ్రామంలో రైతులకు జరిగిన ఈ అన్యాయంపై ఆ నోట ఈ నోట విషయం బయటకు తెలియటం వలన, మండల రెవిన్యూ అధికారులు, గ్రామ రెవిన్యూ అధికారులు కలిసి అర్ధరాత్రి వరకు పనిచేయడం జరిగింది. అంతేకాకుండా గ్రామ రెవిన్యూ అధికారులు వాట్సప్ స్టేటస్ లో 1- బి పాస్ పుస్తకాలలో రైతుల వివరాలు తప్పుగా నమోదయ్యాయని, గ్రామంలో ఉన్నటువంటి రైతులందరూ కూడా గ్రామంలో ఉన్నటువంటి రెవిన్యూ అధికారులను ,గ్రామ సర్పంచ్ ను రైతుల యొక్క పూర్తి వివరాలతో సంప్రదించవలసినదిగా వాట్సాప్ మెసేజ్ లు హల్ చల్ చేశాయి. రెవిన్యూ అధికారులు ఎంత ప్రయత్నం చేసినప్పటికీ, రైతులకు జరిగినటువంటి తప్పిదాన్ని సరి చేయలేకపోయారు. దీంతో చేసేదేమీ లేక భీమిలి ఆర్డివో సంగీత్ మాధుర్ పెంట గ్రామంలో సుడిగాలి పర్యటన చేపట్టడం కూడా జరిగింది. ఈ పర్యటనలో రెవిన్యూ అధికారుల పనితీరు వలన అన్యాయం జరిగినటువంటి రైతులు ఆర్డీవోను నిలదీయడం జరిగింది. ఆర్డివో రికార్డులలో తప్పుగా నమోదైన వివరాలను వీలైనంత త్వరగా సరి చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఏ ఒక్క రైతుకు న్యాయం జరగలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### గాడ నిద్రలో రెవిన్యూ అధికారులు

పెంట రెవిన్యూ గ్రామంలో సుమారు 200 మంది రైతులకు ఇంత పెద్ద ఎత్తున అన్యాయం జరుగుతున్నప్పటికీ, మండల స్థాయి అధికారులు ఎవరూ కూడా పూర్తిస్థాయిలో భాద్యత తీసుకోకుండా, తూతూ మంత్రంగానే పనిచేస్తున్నారని రైతులు వాపోతున్నారు. మాకు ఇచ్చినటువంటి డ్రాఫ్ట్ 1- బి పాసు పుస్తకాలు చేతికిచ్చి రైతుల నుండి ఈ కేవైసీ తీసుకోవటం ఎంతవరకు న్యాయమని రైతులు అధికారులను ప్రశ్నించగా, వీలైనంత త్వరగా మీకు జరిగినటువంటి తప్పిదాన్ని సరి చేస్తామని చెబుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రాజముద్రతో కూడినటువంటి పట్టాదారు పాసు పుస్తకాలు ఈ కేవైసీ రైతుల నుండి తీసుకున్న తర్వాత పంపిణీ చేయాలని, కానీ ఇలా డ్రాఫ్ట్ 1- బి లు ఇచ్చి రైతుల నుండి ఈ కేవైసీలు తీసుకోవడం దారుణమని రైతులు వాళ్ళ యొక్క బాధను వ్యక్తపరుస్తున్నారు. రికార్డులలో జరిగినటువంటి తప్పిదాలను సరి చేస్తామని చెప్పిన అధికారులు, గాడ నిద్రలోకి జారుకున్నట్లు మరి కొంతమంది రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెంట రెవెన్యూ గ్రామంలో రైతులకు జరిగినటువంటి ఈ అన్యాయంపై త్వరత గతిన న్యాయం జరిగేలా చూడకపోతే, ఇలా న్యాయం జరగని పక్షంలో విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగుతామని మండల రెవెన్యూ అధికారులను హెచ్చరించారు. ఏది ఏమైనప్పటికీ జరిగిన తప్పిదాన్ని వీలైనంత త్వరగా పద్మనాభం మండల తహశీల్దార్ కాకర ఆనందరావు పరిష్కరించాలని మరికొంతమంది రైతులు కోరుకుంటున్నారు.

## కేంద్రకారాదారంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**ఆరిలోవ, జనవరి 26, మేజర్‌న్యూస్:** విశాఖ కేంద్రకారాగారం లో సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కారాగార పరేడ్ గ్రౌండ్ నందు 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ (ఐ.జి) ఆంధ్రప్రదేశ్ డాక్టర్. వి. శ్రీనివాసరావు గౌరవ వందనం స్వీకరించి తదుపరి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం సిబ్బంది కవాతు నిర్వహించడమైనది. శ్రీయుత ఐ. శ్రీనివాసరావు, ఐ.జి. ఆఫ్ ప్రిజన్స్ వారు పెరేడ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ. గణతంత్ర దినోత్సవం గురించి వివరిస్తూ, తదుపరి సిబ్బంది తను ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని అన్నారు. సిబ్బంది కొరత తీర్చే దిశగా కొత్తగా మూడు వందల మంది గార్డింగ్ సిబ్బంది నియామకాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం రాష్ట్రపతి సేవా పతకాలకు ఎంపిక అయిన జైళ్ళశాఖ సిబ్బందిని, జిల్లా కలెక్టర్ అవార్డులు అందుకోనున్న సిబ్బందిని అభినందించారు. ఈ కార్యాక్రమంలో కోస్తాంధ్ర, కడప రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ శ్రీయుత యం. ఆర్. రవి కిరణ్ మరియు విశాఖపట్నం కేంద్రకారాగారం పర్యవేక్షణాధికారి యం. ముహేష్ బాబు, రాష్ట్రంలోని వివిధ జైళ్ళ పర్యవేక్షనాధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టించుకోని పంచాయతీ అధికారులు



**శృంగవరపుకోట, జనవరి 26, మేజర్‌న్యూస్:** పట్టణంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్ వద్ద జాతీయ రహదారికి మార్జిన్లో అనధికారికంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని తొలగించుటలో అధికారులు నిర్లక్ష్య వహిస్తున్నారని 13వ వార్డు మెంబర్ డాక్టర్ చిప్పాడ శేషగిరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం పంచాయతీ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్కు మేజర్ పంచాయతీ సర్పంచ్ సంతోష్ కుమారి కి ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం శేషగిరి మాట్లాడుతూ.పట్టణములో అరకు-విశాఖ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలంలో అనధికారికంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని తొలగించాలని జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, ఆర్ అండ్ బి, అదేవిధంగా స్థానిక ఎమ్మార్వో ఎంపీడీవోలకు ఫిర్యాదు చేశామని ఆర్ అండ్ బి అధికారులు విగ్రహాన్ని తొలగించాలని నోటీసులు అందజేసినప్పటికీ విగ్రహం తొలగించలేదు దీంతో అధికార పార్టీ నాయకులు అండ ఉండగా మనల్ని ఎవడ్రా ఆపేది అన్న రీతిలో ఆక్రమణదారులు ప్రవర్తిస్తున్నారని ఇక్కడినుంచి ఇప్పటికైనా అధికారులు స్పందించి అనతకాలికంగా ఏర్పాటుచేసిన విగ్రహాన్ని తొలగించాలని వినతి పత్రాన్ని అందజేశామన్నారు.

## జిల్లా కోర్టులో జాతీయ పతాక ఆవిష్కరణ

### గౌరవ వందనం సమర్పించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు

**విశాఖపట్నం, జనవరి 26, మేజర్‌న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయస్థాన ప్రాంగణంలో సోమవారం ఉదయం జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. గణతంత్ర దినోత్సవ న్యాయ అధికారులకు సిబ్బందికి వివరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయాధి కారులు, లాయర్లు సిబ్బంది తదితరులు ఈ వేడుకల్లో భాగస్వామ్యం అయ్యారు.

# పెందుర్తిలో దారుణ హత్య

- కేసు నమోదు చేసిన పోలీసులు
- గంటల వ్యవధిలో నిందితుల పట్టివేత
- పెందుర్తి పోలీసుల పనితీరు భేష్..

(పెందుర్తి : మేజర్ న్యూస్)

పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ హత్య జరిగింది. బీరు బాటిళు , కర్రలతో దాడి చేసి కిరాతకంగా హత్య చేశారు. మద్యం సేవిస్తున్న సమయంలో వచ్చిన గొడవ కారణంగా ఈ హత్య జరిగింది.ఈ హత్యకు పాత కక్షలే కారణమని తెలుస్తుంది.సమాచారం అందుకున్న పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి గంటల వ్యవధిలో నిందితులను అరెస్టు చేశారు. ఇక పూర్తి వివరాల్లోకి వెళితే..ఆదివారం రాత్రి పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గల మేఘాద్రిగెడ్డ సమీపంలో కొందరు మందు పార్టీ చేసుకున్నారు.ఆ సమయంలో వారి మధ్య వచ్చిన గొడవ ఒకరి ప్రాణాన్ని బలి తీసుకుంది.పాత కక్షలు నేపథ్యంలో ఒక వ్యక్తిని బీరు సీసాలు, కర్రలతో దాడి చేసి దారుణంగా హత్య చేశారు. పోలీసులకు సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు.నిందితులు తీవ్రంగా దాడి చేయడంతో మృతుడి మొఖం బాగా చిత్రమైపోయింది.దీంతో మృతుడు ఎవరన్నది గుర్తించేందుకు కొంత సమయం పట్టింది.కేసు నమోదు చేసిన పెందుర్తి పోలీసులు సాంకేతిక ఆధారాలతో స్థానిక సమాచారంతో అతి తక్కువ సమయంలోనే మృతి చెందిన వ్యక్తి వివరాలు తెలుసుకోవడం జరిగింది.మృతుడు 22 ఏళ్ల గుంటూరు కళ్యాణ్ చక్రవర్తిగా పోలీసులు గుర్తించారు. అయితే ఇతనిపై గతంలో ఆస్తి సంబంధిత కేసులు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం.పెందుర్తిలో దారుణ హత్య కలకలం రేపడంతో రంగంలోకి దిగిన పోలీసులుతమకు లభించిన ఆధారాలతో పూర్తిస్థాయిలో దర్యాప్తు కొనసాగించారు.ఈ విచారణలో మృతుడు ఎవరన్నది గుర్తించారు. అలాగే సాంకేతిక పరిజ్ఞానంతో హత్య చేసిన నిందితులను కూడా గుర్తించడం జరిగింది. వినోద్ కుమార్,మనోజ్ కుమార్ కళ్యాణ్ చక్రవర్తిని అతి కిరాతకంగా హత్య చేసినట్లు నిర్ధారించిన తర్వాత ఆ ఇద్దరిని పోలీసులు అరెస్టు చేయడం జరిగింది.పాత కక్షల నేపద్యంలో మందు పార్టీలో ముగ్గురి మధ్య వచ్చిన గొడవ ఒక ప్రాణం పోవడానికి కారణమైంది.



### గంటల వ్యవధిలో కేసు ఛేదించిన పోలీసులు..

ఈ హత్య కేసును పెందుర్తి పోలీసులు గంటల వ్యవధిలో చేదించడం జరిగింది. ఈ కేసు విషయంలో పోలీసులు విచారణ చాలా వేగవంతంగా కొనసాగించారు. ఎక్కడ ఆ లక్ష్యం వహించకుండా తమకు లభించిన ఆధారాలతో విచారణ వేగవంతం చేస్తూ చనిపోయిన వ్యక్తి ఎవరన్నది గుర్తించి ఆ తర్వాత అతనిని హత్య చేసిన నిందితులను కూడా గుర్తించి కొన్ని గంటలలోనే ఆ ఇద్దరు నిందితులను అరెస్టు చేయడం జరిగింది.గతంలో కూడా ఇక్కడ కొన్ని కేసుల విషయంలో పోలీసులు చూపిన శ్రద్ధ, చేపట్టిన వేగవంతమైన విచారణ చాలా ఫలితాలు ఇవ్వడం జరిగింది. స్టేషన్ ఎస్ హెచ్ ఓ తన సిబ్బందితో అప్రమత్తంగా ఉంటూ నిందితులకు కొరకరాని కొయ్యగా మారారు.పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ సంఘటన జరిగిన వెంటనే స్పందించి, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.విధి నిర్వహణలో ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా,పోలీస్ కమిషనర్ ఆదేశాలను కచ్చితంగా పాటిస్తూ, నేరస్థులకు చుక్కలు చూపిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎవరిని వదలడం లేదు.నేరస్తులకు చెక్ పెట్టేందుకు దూకుడుగా ముందుకు వెళ్తున్నారు.శాంతి భద్రతలే ప్రధానంగా లక్ష్యంగా తగు చర్యలు తీసుకుంటున్నారు.

# సముద్ర గర్భంలో త్రివర్ణ పతాకం..

- ☆ యువతకు దేశభక్తి సందేశం
- ☆ అలల మధ్య త్రివర్ణ పతాక గర్వం
- ☆ ప్రకృతితో మమేకమైన దేశప్రేమ
- ☆ వినూత్న ఆలోచనకు విశేష స్పందన

**మధురవాడ, జనవరి 26, మేజర్‌న్యూస్:** దేశభక్తికి సరికొత్త నిర్వచనం ఇస్తూ విశాఖ తీరంలో గణతంత్ర దినోత్సవం వినూత్నంగా ఆవిష్కృతమైంది. ఋషికొండ ఐటీ జంక్షన్ సమీపంలోని సముద్రంలో డైవ్ అడ్డా ఆధ్వర్యంలో సముద్ర గర్భంలో జాతీయ జెండాను ఎగరవేసి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.భూమి మీదే కాదు... సముద్రపు లోతుల్లో కూడా త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా చేసిన ఈ కార్యక్రమం ప్రతి భారతీయుడి హృదయాన్ని కదిలించేలా నిలిచింది. సుమారు 15 అడుగుల లోతుకు స్కూబా డైవింగ్ ద్వారా వెళ్లిన డైవ్ మాస్టర్ బాబి, కె.ఎన్. విష్ణవ్, అర్జున్?లతో పాటు స్కూబా డైవర్ సంతోష్ కనకాల సముద్ర గర్భంలో జాతీయ జెండాను గర్వంగా ఎగరవేశారు.ఈ సందర్భంగా డైవ్ అడ్డా సీఈఓ భద్రం రామిశెట్టి మాట్లాడుతూ, దేశభక్తి భావాన్ని కొత్త తరానికి మరింత దగ్గర చేయాలనే లక్ష్యంతో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భారతదేశపు స్వేచ్ఛ, గౌరవం, ఐక్యతను ప్రతిబింబించే త్రివర్ణ పతాకాన్ని ప్రకృతి ఒడిలోని సముద్ర గర్భంలో ఆవిష్కరించడం ఒక మరిచిపోలేని అనుభూతిగా నిలిచిందని అన్నారు.త్రివర్ణ పతాకం సముద్ర అలల మధ్య రెపరెపలాడుతుండగా, అక్కడ ఉన్నవారిలో దేశభక్తి ఉత్సాహం వెల్లువెత్తింది. సంప్రదాయాలకు భిన్నంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా యువతలో సాహసం, పర్యావరణ అవగాహనతో పాటు దేశప్రేమను పెంపొందించాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం స్పష్టంగా ఇచ్చింది.డైవ్ అడ్డా చేపట్టిన ఈ వినూత్న దేశభక్తి కార్యక్రమం విశాఖ తీరానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టడమే కాకుండా, గణతంత్ర దినోత్సవ వేడుకలకు సరికొత్త మెరుపును అద్దింది

## హెచ్ పి సి ఎల్, విశాఖ రిఫైనరీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 26, మేజర్‌న్యూస్:** హెచ్ పి సి ఎల్, విశాఖ రిఫైనరీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా, ఎక్స్?టిక్యూటివ్ డైరెక్టర్ రామేశ్ కృష్ణన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2026 గణతంత్ర దినోత్సవం "వందేమాతరం" గేయం 150 సంవత్సరాలను సూచిస్తుందని, ఇది జాతీయ గర్వం, ఐక్యత మరియు దేశభక్తికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. భారతదేశం అత్మనిర్భర్ భారత్ దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో, హైడ్రోకార్బన్లు ఇప్పటికీ కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన తెలిపారు. భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న హైడ్రోకార్బన్ మార్కెట్?గా ఉందని, బలమైన శుద్ధి రంగం మరియు రవాణా ఇంధనాలు, పెట్రోకెమికల్స్?కు పెరుగుతున్న డిమాండ్?తో ఉందని ఆయన పేర్కొన్నారు. హెచ్ పి సి ఎల్ విజయాలను గుర్తు చేస్తూ, కంపెనీ 1 ట్రిలియన్ మార్కెట్ క్యాపిటలైజేషన్ మైలురాతిని అధిగమించి, 2025-26 ఆదాయ సంవత్సరం మొదటి తొమ్మిది నెలల్లో రూ 12,274 కోట్ల అత్యధిక స్టాండలేన్ పి ఏ టీ సాధించినట్లు ఆయన తెలిపారు. విశాఖ రిఫైనరీ బలమైన జి ఆర్ ఏం ఎస్ తో గణనీయమైన సహకారాన్ని అందించింది, ఇందులో అత్యుత్తాహ క్యూ 3 పనితీరు కూడా ఉంది. ఈ వేడుకల్లో భాగంగా, కార్పొరేషన్?లో 35 సంవత్సరాల సేవను పూర్తి చేసిన ఉద్యోగులకు రామేశ్ కృష్ణన్ సర్వీస్ అవార్డులను ప్రదానం చేశారు. భద్రత, ఆవిష్కరణ, సహకారం హెచ్ పి ఫస్ట్ విలువలకు కట్టుబడి ఉండాలని, సంస్థాగత శ్రేష్ఠత మరియు జాతీయ పురోగతి కోసం కలిసి పనిచేయాలని ఆయన ప్రతి ఒక్కరిని కోరారు.




## ఎలమంచిలి మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద స్వేచ్ఛ రధాలను ప్రారంభించిన

**- ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**



**అచ్చుతాపురం, జనవరి 26, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా.. యలమంచిలి నియోజకవర్గం ఎలమంచిలి మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం. వద్ద స్వచ్ఛ రధాలను ప్రారంభించిన నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ సుందరపు విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యుత్తమ విజన్ తో, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి రాష్ట్రం మీద ఉన్న ప్రత్యేక శ్రద్దతో ప్రజారోగ్య పరిరక్షణకై పంచాయతీలలో ఎన్నో సంస్కరణలు తీసుకువస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో రాష్ట్ర నాయకులను ఆదర్శంగా తీసుకొని ఇప్పటికే యలమంచిలి నియోజకవర్గంలో కాలువలలో పూడికతీత పనులు, తడి పొడి చెత్త వేరు చేయుట, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి,భద్ర పరచడం వంటివి చేస్తున్నాం. నియోజకవర్గంలో ప్లాస్టిక్ సేపరేటింగ్ యూనిట్లు రెండు ప్రారంభిస్తామన్నారు.ఇంట్లో చెత్తను బయట వేయకుండా నిల్వ చేసుకుని, స్వచ్ఛ రథాలు వచ్చినప్పుడు వారికి ఇచ్చి తమకు కావాల్సిన వస్తువులు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారులకు అవార్డులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్






**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 26, మేజర్‌న్యూస్:** జిల్లాలో అత్యంత ప్రతిభ కనబరిచిన అధికారులకు, ఉద్యోగులకు దేశ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనకాపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలలో అవార్డులకు ఎంపికైన అధికారులకు ,ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ చైతుల మీదగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు నిర్వహణలో కచ్చితంగా వ్యవహరించడం వంటి వాటిని గుర్తించి అవార్డులకు ఎంపిక చేసామని అన్నారు. తాను నిరంతరం పనిచేస్తున్న అధికారులను ప్రోత్సహిస్తానని అన్నారు. అవార్డులను అందించడం ద్వారా అధికారులు ,ఉద్యోగులు మరింతగా కష్టపడి పని చేయాలని తాను కోరుకుంటున్నానని అన్నారు. అవార్డులు తీసుకున్న అధికారులు, ఉద్యోగులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది

**: హోం మంత్రి అనిత - అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణం - ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న హోం మంత్రి అనిత - ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అధికారులు - సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ కార్యక్రమాల నిర్వహణ**




**ఉపమాక, జనవరి 26, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింద నిహోం మంత్రి అనిత అన్నారు.నక్కపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామివారిని హోం మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేయగా, అధికారులు స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను మంత్రికి అందజేశారు. ఫిబ్రవరి 27వ తేదీన జరగనున్న ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో అధికారులతో మంత్రి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, స్వామివారి వార్షిక కళ్యాణాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వస్తారని పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లాలో తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో ఉన్న ఏకైక ఆలయం ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయమని మంత్రి గుర్తు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. రోజురోజుకు ఉపమాక ఆలయానికి భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.వార్షిక కళ్యాణం సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ అలంకరణలతో (లైటింగ్) సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయాలని, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి ఐదు కోట్ల 46 లక్షల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా చేపడుతున్నట్లు వెల్లడించారు. కోనేరులో స్నానాలు చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. తిరుమల తిరుపతి నుండి స్వామివారి లడ్డు ప్రసాదం ఏర్పాటు చేస్తున్నామని, నెలరోజుల పాటు ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మార్చి మొదటి వారం నుంచి ప్రతిరోజూ ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల ఆరోగ్య భద్రత కోసం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, మౌలిక వసతుల విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా వివిధ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించాలని పోలీసులను మంత్రి అనిత ఆదేశించారు. ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి నిధులు మంజూరు చేయించిన సందర్భంగా ఉపమాక గ్రామ ప్రజలు హోం మంత్రి అనితను ఘనంగా సత్కరించారు. పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, మెరైన్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం బయో టాయిలెట్లు ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమములో నక్కపల్లి పిఏసియస్ ఛైర్మన్ కొప్పిసెట్టి బుజ్జి,టిడిపి నియోజాకవర్గ కన్వీనర్ కొప్పిసెట్టి వెంకటేష్, నక్కపల్లి మండల అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు,మార్క్?టి కమిటి ఛైర్మన్ దేవర సత్య నారాయణ, కొప్పిసెట్టి కొండబాబు,అమలకాంతి అబద్దం,గోసల చినతాతారావు, వెలగా శ్రీను,జనసేన నాయకులువెలగా సుధాకర్ నాయకులు,కార్యకర్తలు తధితరులు పోల్గొన్నారు.



# సూర్య విజయనగరం



## స్మార్ట్‌గా వసూళ్లు..!

- విద్యుత్ మీటరు బిగించడానికి రూ.200 చొప్పున వసూళ్లు - చోద్యం సూస్తున్న విద్యుత్ శాఖ
- స్మార్ట్ మీటర్ బిగించుకోకుంటే విద్యుత్ కనెక్షన్ కట్ చేస్తామని బెదిరింపు

**నెల్లిమర్ల, జనవరి 26, మేజర్ న్యూస్ :** మండలంలోని పలు గ్రామాలలో ఇళ్లకు విద్యుత్ స్మార్ట్ మీటరు బిగించడానికి ఓ కాంట్రాక్టు ఉద్యోగి వినియోగదారులు నుంచి బలవంతపు వసూళ్లుకు పాల్పడుతున్నారు. ఒక్కొక్క మీటరు బిగించడానికి వినియోగదారుడు నుంచి ముక్కుపిండి రూ.200 చొప్పున వసూళ్లు చేస్తున్నారు. మీటరు వేసుకోవడానికి వినియోగ దారుడు నిరాకరిస్తే విద్యుత్ కనెక్షన్ కట్ చేస్తామని బెదిరిస్తున్నారు. ఇంత జరుగుతున్నా విద్యుత్ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శలు వినిపిస్తు న్నాయి. మండలంలో సీతారామునిపేటలో స్మార్ట్ మీటర్ల బిగిస్తున్న సువ్వానిపేటకు చెందిన కోరాడ రాము వినియోగ దారులు నుంచి మీటరుకు రూ.200 చొప్పున వసూళ్ల చేస్తున్నారని స్థానికులు బహిరంగంగానే చెబుతున్నారు. తాము పేదవారిమి అంత డబ్బులు ఇచ్చుకోలేమని ప్రాధాయపడినా విద్యుత్ కనెక్షన్ కట్ చేస్తామని బెదిరించి బలవంతపు వసూళ్లకు పాల్పడుతు న్నారని లబోదిబోమంటున్నారు.

స్మార్ట్ మీటరు బిగించాలంటే వినియోగదారుడు నుంచి విధిగా అనుమతి పత్రం తీసుకోవాల్సి ఉంటుంది. స్మార్ట్ మీటరు ముందుగా కేటగిరి 2(వాణిజ్య సముదాయం)నకు మార్చాలని ప్రతిపాదన ఉంది. తదుపరి నెలసరి వినియోగం 300 యూనిట్లు దానిటిన వారికి మీటరు మార్చాల్సి ఉన్నా నెలకు కేవలం 10 యూనిట్లు దాటిన వారికీ కూడా సదరు ఉద్యోగి మీటరు మార్చి బలవంతపు వసూళ్లుకు పాల్పడుతున్నారని స్థానికులు అంటున్నారు. స్మార్ట్ మీటరు పెట్టుకుంటే బిల్లులు అధిక మొత్తంలో వస్తాయని భయపడుతుంటే బలవంతపు వసూళ్లుకు పాల్పడి బెదిరించి మీటర్లు బిగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదరు కాంట్రాక్టు ఉద్యోగిపై విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

ఈ విషయమై ఎఇ నాగేశ్వరరావుని వివరణ కోరగా స్మార్ట్ మీటరు వేసుకోవడానికి ఎటువంటి పైకం కట్టాల్సిన చెల్లించాల్సిన అవసరం లేదు. విచారించి సదరు కాంట్రాక్టర్ ఉద్యోగిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## ఊరు వాడ.. మురిసిన మువ్వన్నెల జెండా





**పూసపాటిరేగ, జనవరి 26 (మేజర్ న్యూస్) :** గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలం లో సోమవారం ఘనంగా జరిగాయి. ఊరు వాడ ఎక్కడ చూసినా జాతీయ జెండా రెపరెపలు ప్రజల మదిలో మైమరిపించేలా చేశాయి. తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలతో కలిసి తాసిల్దారి ఎన్వి రమణ ఎగరవేసి అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రమణ మాట్లాడుతూ ప్రపంచ పటంలో భారతదేశానికి పురోబుకమైన స్థానం ఉందని, భారతదేశ అగ్రరాజ్యంగా ఎదగడం మన భారతీయులకే గర్వకారణం అన్నారు.

అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవంలో నిర్వహిం చిన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు తాసిల్దార్ రమణ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీపీ ప్రతినిధి మహంతి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఎంపీడీవో రాధిక జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనాన్ని స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాధిక మాట్లాడుతూ భారత రాజ్యాంగం అతి పవిత్ర మైన గ్రంథంగా ఎంపీడీవో అభివర్ణిం చారు.

అటువంటి రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ పరిరక్షించుకో వలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఎంపీడీవో పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి ఎస్సై దుర్గాప్రసాద్ జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో కార్యదర్శి సతీష్ కుమార్ సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. పూసపాటిరేగ గ్రామ సచివాలయం ఆవరణలో సర్పంచు సీతారాం సమక్షంలో జాతీయ జెండాను పంచాయతీ కార్యదర్శి రాంబాబు ఎగరవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. మండలంలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో కూడా ఆయా పాఠశాల యాజమాన్యాలు, ఉపాధ్యాయుల సమక్షంలో జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనాలు స్వీకరించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**దత్తిరాజేరు(మేజర్ న్యూస్) :** మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, సచివాలయాల్లోనూ జాతీయ పతాకాన్ని ఎగరవేసి జండా వందనం చేశారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ హరి కిరణ్, మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో శివాజీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి వెంకటరమణ,, పెదమానాపురం, ఎస్ బూర్జి వలస పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐలు జయంతి, రాజేష్, న్యూటన్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ బడే ప్రసాదరావు, జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ మిత్తి రెడ్డి రమేష్, ఎంఈఓ వెంకట్రావు, నాయకులు కడు బండి రమేష్ నాయుడు, దత్తి చిరంజీవి, డిటి రత్నకుమారి, సిఎస్డిటి సత్యనారాయణ, పలువురు అధికారులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాను ప్రగతిపథంలో నడిపిద్దాం

- కలెక్టర్ రాంసుందర్ రెడ్డి పిలుపు - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్
- ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు









**విజయనగరం, జనవరి 26 మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా మన జిల్లాను అన్నిరంగాల్లో ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో సోమవారం అత్యంత వైభవంగా జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సాయుధ దళాల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. జిల్లాను అభివృద్ధిపథంలో నడిపించేందుకు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. త్వరలో ప్రారంభం కానున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం జిల్లా అభివృద్ధికి గ్రోత్ ఇంజన్‌లా మారుతుందని ప్రకటించారు. రైతులకు మేలు కలిగించే విధంగా ఉద్యాన పంటల సాగును పెంచేందుకు ప్రత్యేకంగా ఉద్యాన మిషన్‌ను ప్రారంభించామని, దీనిలో భాగంగా ఈ ఏడాది అదనంగా 10వేల ఎకరాల్లో ఉద్యాన సాగును వృద్ధి చేసేందుకు ప్రణాళికను అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలను అందిస్తున్న జిల్లా అధికారులు, సిబ్బందికి, వారి సేవలను అభినందిస్తూ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి ప్రశంసా పత్రాలను అందజేశారు . ఈ వేడుకల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత, జిల్లా ఎస్పి ఎ ఆర్ దామోదర్, ఎంఎల్‌సి గాదె శ్రీనివాసులనాయుడు, జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్, ఏఎస్‌పి సౌమ్యలత, డిఆర్ఓ ఇ.మురళి, ఆర్‌డిఓ డి.కీర్తి, ఇతర ప్రముఖులు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు, వివిధ సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మొదలైన క్రికెట్ సందడి..

(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)

విశాఖ వేదికగా ఈ నెల 28న జరగనున్న భారత్–న్యూజిలాండ్ జట్ల మధ్య కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ జట్ల మధ్య జరిగే హోరాహోరీ పోరును తిలకించేందుకు పెద్ద ఎత్తున స్టేడియానికి అభిమానులు తరలి రానున్నారు. ఈ నాల్గోవ టీ20 అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్?ను విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇదిలా ఉండగా ఇరుజట్ల క్రికెటర్లు సోమవారం సాయంత్రం విశాఖ నగరానికి చేరుకున్నారు. ఈ మ్యాచ్ ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పూర్తిస్థాయిలో సిద్ధమయింది. ఇప్పటికే మ్యాచ్ టిక్కెట్ల విక్రయాలు కొనసాగినట్లు తెలుస్తుంది. భారత్ కు కలిసి వచ్చిన గ్రౌండ్ కావడంతో క్రికెట్ అభిమానులు మ్యాచ్ ఫలితం ఏకపక్షంగా ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. హోమ్ గ్రౌండ్ లో ఇప్పటికే భారత్ ఎన్నో విజయాలను తన ఖాతాలో వేసుకోవడం జరిగింది. ఇప్పుడు న్యూజిలాండ్ జట్టుతో జరిగే మ్యాచ్ లో కూడా విజయం సాధించే అవకాశం ఉన్నట్లు క్రీడ పండితులు చెబుతున్నారు. అయితే విశాఖ గ్రౌండ్ బ్యాటింగ్ ఫిచ్ కావడంతో ఇక్కడ భారీగా పరుగుల వరద పారే అవకాశం ఉంది. బ్యాట్స్మెన్ కు ఈ గ్రౌండ్ స్వర్గధామం కానుంది. బౌలర్లు వికెట్లు తీయకపోయిన పర్వాలేదు కానీ ఎక్కువ పరుగులు ఇవ్వకుండా బ్యాట్స్మెన్లను కట్టడి చేస్తే ఫలితాలు తారుమారు అయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే ఇక్కడ న్యూజిలాండ్ జట్టు భారత్ జట్టుకు ఏమాత్రం తీసుపోని విధంగా ఉంది. అనే విభాగాలలో పటిష్టంగా ఆ జట్టు ఉంది. భారత్ కు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంది. ఈ మ్యాచ్లో తామే విజయం సాధిస్తామనే ధీమాతో ఆ జుట్టు ఉంది. అయితే ఇదిలా ఉండగామ్యాచ్ ను తిలకించేందుకు రాష్ట్రం తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అలాగే జిల్లా యంత్రాంగం అదేవిధంగా విశాఖ పోలీసు శాఖ ప్రతిష్ట ఏర్పాట్లు చేయడం జరిగింది. మ్యాచ్ నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, స్టేడియం నిర్వహణ, పార్కింగ్, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురానున్నారు. మ్యాచ్ నిర్వహణ సందర్భంగాఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు విశాఖ పోలీసులు సిద్ధంగా ఉన్నారు. మ్యాచ్ కు సంబంధించి ఈ నెల 23న సాయంత్రం 5 గంటల నుంచి 'డిస్ట్రిక్ట్ బై జొమాటో' యాప్ ద్వారా టికెట్లను అమ్మకాలకు పెట్టారు. మ్యాచ్ సందర్భంగా స్టేడియం ప్రవేశ ద్వారాల వద్ద పటిష్టమైన భద్రతా తనిఖీలు నిర్వహించాలని, పార్కింగ్ ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయం తీసుకోవడం జరిగింది. అలాగే క్రికెట్ జట్లు, సహాయక సిబ్బంది భద్రతకు ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. తెలిపారు. ఏసీఏతో సమన్వయంతో మ్యాచ్?ను జీరో వేస్ట్ మేనేజ్మెంట్ విధానంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఒకపక్క విశాఖ ఉత్సవ్ కొనసాగుతూ ఉండటంతో పెద్ద ఎత్తున టూరిస్టులు ఈ ఉత్సవ్ తిలకించేందుకు విశాఖ వస్తు జరుగుతుంది. ఈనెల 31 వరకు ఈ ఉత్సవాలు కొనసాగుతాయి. ఈ క్రమంలో ఈనెల 28న విశాఖలో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తూ ఉండటంతో, చాలా మందిలో ఆసక్తి పెరిగింది. తప్పనిసరిగా ఈ మ్యాచ్ తిలకించాలని అభిప్రాయానికి రావడం జరిగింది. దీంతో భారీ సంఖ్యలో అభిమానులు విశాఖకు తరలివచ్చే అవకాశం ఉంది. విశాఖ గ్రౌండ్లో భారత్ విజయాన్ని నేరుగా చూసేందుకు క్రికెట్ అభిమానులు అమితాశక్తిని కనబరుస్తున్నారు.

## పోర్ట్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**విశాఖపట్నం, జనవరి 26, మేజర్‌న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని విశాఖపట్నం పోర్ట్ అథారిటీ... పోర్ట్ స్టేడియంలో దేశభక్తి ని ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోర్ట్ చైర్ పర్సన్ డా. ఎం. అంగముత్తు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సీఐఎస్ఎఫ్ --పరేడ్ ను పరిశీలించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా డా. ఎం. అంగముత్తు మాట్లాడుతూ విశాఖపట్నం పోర్ట్ సముద్ర రంగంలో అగ్రగామిగా నిలుస్తూ, పబ్లిక్--ప్రైవేట్ పార్ట్?నర్?షిప్ ప్రాజెక్టులు, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ నమూనాలు, పునరుత్పాదక హరిత శక్తి వినియోగం వంటి అనేక వినూత్న కార్యక్రమాల ద్వారా తన ప్రత్యేకను చాటుకుంటుందని వెల్లడించారు. గౌరవ ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన "వికసిత్ భారత్" కు అనుగుణంగా పోర్ట్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయంగా పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. విశాఖపట్నం పోర్ట్ తన సరుకు రవాణా కార్యకలాపాల్లో కొంత భాగాన్ని శ్రీకాకుళం జిల్లాలోని ములపేట పోర్ట్?కు తరలించే ప్రక్రియలో ఉందని, అలాగే దుగ్గరాజపట్నంలో నౌకా నిర్మాణ కార్యక్రమంలో కీలక భాగస్వామిగా వ్యవహరిస్తోందని తెలిపారు. పోర్ట్ పనితీరు గురించి మాట్లాడుతూ, గత ఆర్థిక సంవత్సరంలో 82 మిలియన్ మెట్రిక్ టన్నులకుపైగా కార్గో నిర్వహించామని, ప్రస్తుత సంవత్సరంలో 90 ఎంఎంటీ లక్ష్యాన్ని చేరుకునే దిశగా ఉన్నామని, తదుపరి సంవత్సరంలో 100 ఎంఎంటీ సాధించే స్థాయికి చేరుకుంటామని తెలిపారు. ఇందుకు పీపీపీ, బీఓటీ భాగస్వాములతో పాటు పోర్ట్ సిబ్బంది అందిస్తున్న సంపూర్ణ సహకారం ప్రధాన కారణమని చెప్పారు. 2025-26 సంవత్సరంలో, పోర్ట్ లో రూ.1500 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని, ఇవి పోర్ట్ వ్యవస్థను మరింత మెరుగుపరచడంతో పాటు విశాఖపట్నం నగరం, పొరుగు రాష్ట్రాలు మరియు దేశ అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. అలాగే దేశంలోనే అత్యంత విస్తృతమైన అంతర్గత రైల్వే అనుసంధానం పోర్ట్ కు ఉందని, రోడ్డు మార్గం కూడా సమర్థవంతంగా ఉండటంతో కార్గో రవాణా ఎలాంటి ఆటంకాలు లేకుండా జరుగుతోందని పేర్కొన్నారు. అధికారులు, ఉద్యోగులు తమ శక్తి సామర్థ్యాలను పూర్తిగా వినియోగిస్తూ, దేశ స్థాయిలో ప్రమాణాలను నెలకొల్పేలా పనిచేయాలని, పోర్ట్ ఉన్నత ప్రమాణాలను కాపాడాలని ఛైర్‌పర్సన్ పిలుపునిచ్చారు. వేడుకలను మరింత రంగరించేందుకు దేశభక్తి నేపథ్యంతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## ఐ అండ్ పీఆర్ డిప్యూటీ డైరెక్టర్ సదారావు కు దక్కిన గౌరవం

**విశాఖపట్నం, జనవరి 26, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సమాచార-ప్రజాసంబంధాల శాఖ (ఐ అండ్ పీఆర్) డిప్యూటీ డైరెక్టర్ సదా రావుకు ప్రతిష్ఠాత్మక ప్రతిభ అవార్డు లభించింది. విధి నిర్వహణలో నిక్కచ్చితనం, బాధ్యతాయుత సేవలు మరియు సమాచార వ్యవస్థను సమర్థంగా ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో చూపిన కృషికి గాను ఈ గౌరవాన్ని అందజేశారు. జిల్లా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు స్వయంగా సదా రావు కు అవార్డును అందజేశారు. ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారం, ప్రజాసంబంధాల నిర్వహణ, మీడియాతో సమన్వయం మరియు శాఖ పరమైన విధుల్లో నిబద్ధతతో పని చేయడం ద్వారా ఆయన ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారని అధికారులు ప్రశంసించారు. సదా రావు తన విధులను నిర్వర్తించడంలో క్రమశిక్షణ, పారదర్శకత మరియు సమయపాలనకు పెద్దపీట వేస్తూ, ప్రభుత్వ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల వరకు వేగంగా మరియు స్పష్టంగా చేరేలా కృషి చేస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సమాచారాన్ని నమ్మకమైన రీతిలో ప్రజలకు చేరవేయడంలో ఆయన పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం, ఐ అండ్ పీఆర్ శాఖ అధికారులు మరియు సహచరులు సదా రావును అభినందించారు. ప్రతిభ అవార్డు లభించడం శాఖకే గర్వకారణమని, ఇతర ఉద్యోగులకు కూడా ఇది ప్రేరణగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. అవార్డు స్వీకరించిన అనంతరం సదా రావు మాట్లాడుతూ, ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ ప్రజాసేవే లక్ష్యంగా మరింత నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు.

## కలెక్టర్ చేతుల మీదగా తాసిల్దార్ శ్రీనుబాబు అవార్డును



**ఆనందపురం, జనవరి 26, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం తాసిల్దార్ సురిసెట్టి శ్రీను బాబుకు మెరిట్ అవార్డు గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధీర ప్రసాద్ చేతుల మీదగా శ్రీనుబాబు మెరిట్ అవార్డును అందుకున్నారు. ఆనందపురం మండలంలో తాసిల్దార్ శ్రీనుబాబు సేవలు కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నారని, కలెక్టర్ శ్రీనుబాబును ప్రశంసించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు అవార్డు ప్రధానం చేశారు.

## ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గోపాలపట్నం, జనవరి 26, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ. వి. శంకర నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందనం చేశారు. రాజ్యాంగ విలువల ప్రాముఖ్యతను వివరించారు. గణతంత్ర దినోత్సవం దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఎస్సై లు సి. హెచ్. ప్రసాద్, సి హెచ్. కార్తీక్, నాగమణి, సచివాలయం మహిళా పోలీసులు, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి కోలాయిలకు శంకుస్థాపన



**అనందపురం, జనవరి 26, మేజర్‌న్యూస్:** మండలంలో బంటుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో తాతయ్య గారి కళాల వద్ద త్రాగునీటి కుళాయిలు కొరకు జిల్లా పరిషత్ నిధుల నుంచి రెండు లక్షల రూపాయలు పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు. సుమారు 40 ఇళ్లకు త్రాగునీరు అందించే దిశగా ఇంటింటికి కుళాయిలు అందించాలని ఉద్దేశంతో జిల్లా పరిషత్ నిధుల నుంచి మంజూరు చేసిన నిధులతో పనులు ప్రారంభించనున్నారు అందు కోసం స్థానిక నాయకులు ఆధ్వర్యంలో సోమవారం పనులకు శ్రీకారం చుట్టారు. కార్యదర్శి షేక్ షమ్ము స్థానిక సర్పంచ్ కోన పైడిరాజు, ఎంపీటీసీ కోరాడ అచ్యుత రాంబాబు, వేముల వలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగ రాజు, నాయకులు బంటుపల్లి శ్రీనివాస రావు, బంటుపల్లి గోవిందరావు, కోన శ్రీనివాసరావు, వార్డ్ మెంబర్లు చందక అప్పలరాజు, కొణితల సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జేసీ

**విశాఖపట్నం, జనవరి 26, మేజర్‌న్యూస్:** నేడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా విశాఖ కలెక్టరేట్ వద్ద సోమవారం ఉదయం జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గౌరవ వందనం స్వీకరించారు. అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర దినోత్సవ విశిష్టతను, ప్రధాన్యతను వివరించారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలోని పార్కు వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు, ఇతర అధికారులు గౌరవ వందనం సమర్పించి, గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. కలెక్టరేట్ ఏవో, సెక్షన్ల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకల్లో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన రామ్మోహన్ నాయుడు**

**- దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు**

**- దేశం విశ్వ గురువుగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది**



**శ్రీకాకుళం, జనవరి 26, మేజర్‌న్యూస్:** భారతదేశ ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలియజేశారు. సోమవారం నాడు న్యూ ఢిల్లీ లోని తన నివాసంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అయన పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సి.ఆర్.పి.ఎఫ్ జవాన్ల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అక్కడివారందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. మన రాజ్యాంగం అమలులోకి వచ్చి.. భారత ప్రజాస్వామ్య బలాన్ని, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను స్మరింపజేసే ముఖ్యమైన రోజు ఇది అని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ నేపథ్యంలో దేశ నిర్మాణంలో పాలుపంచుకుంటున్న సైనిక బలగాలు, భద్రతా దళాలు, శాస్త్ర సాంకేతిక రంగం, వ్యవసాయం, పరిశ్రమ, సేవా రంగాల్లో కష్టపడుతున్న ప్రతి ఒక్క భారతీయునికి కృతజ్ఞతలు తెలియజేశారు. పౌర విమానయాన రంగం దేశ ఆర్థికాభివృద్ధికి, ప్రాంతీయ సమతుల అభివృద్ధికి, దేశాన్ని ప్రపంచంతో అనుసంధానించడానికి కీలకమైన పాత్ర పోషిస్తోందని అన్నారు. . విమానయాన రంగాన్ని మరింత ప్రజా హితముగా, అందరికీ అందుబాటులో ఉండేలా, సురక్షితంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం కొత్త దశలోకి అడుగుపెడుతోందని.. రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ, వికసిస్తూ, విశ్వగురువుగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ప్రతి పౌరుడు తన తన బాధ్యతను గుర్తించి, రాజ్యాంగం అందించిన హక్కులతో పాటు కర్తవ్యాలను కూడా నిలబెట్టేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఆక్రమణలకు, అక్రమ నిర్మాణాలకు వత్తాసు నిజమేనా!

**- ప్రభుత్వ పెద్దలపై జరుగుతున్న ప్రచారం - అలుసుగా తీసుకుంటున్న అధికారగణం - భారీ మొత్తాల్లో చేతులు మారుతున్న వైనం - కోట్ల విలువైన భూములు కబ్జా.. - ప్రభుత్వ పెద్దలు దృష్టి సారించండి**



**నరసన్నపేట, జనవరి 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని సత్యవరం జంక్షన్ వద్ద కాలువ స్థలం ఆక్రమణ గురవుతుంది. కోట్ల విలువ చేసే స్థలం కబ్జా కోరల్లో చిక్కుకుంటుంది. పట్టణంలోని విలువైన భూముల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు సెలవు దినాలలో జోరుగా కొనసాగుతున్నాయి. రాజకీయ జోక్యం అధికమైందని తామేమీ చేయలేమని, తమ విధి నిర్వహణను పక్కనపెట్టి, ఆక్రమణదారులతో కలిసి అధికార యంత్రాంగం ముందుకు సాగుతుంది. అడ్డుకోవలసిన అధికార ఘనం తమకేమిపట్టనట్టు వ్యవహరిస్తుంది. నరసన్నపేట పట్టణంలో ఇటీవల పెరుగుతున్న ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలకు అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్నాయనే ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతుంది. ఈ ప్రచారానికి తగ్గట్టు ఆక్రమణలు, అక్ర నిర్మాణాలు కొనసాగుతుండడంతో అధికారులు అటువైపు చూడకపోవడంతో ప్రభుత్వ పెద్దల సహకారంతోనే జరుగుతున్నాయని పట్టణ ప్రజలు బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి, ప్రభుత్వ పెద్దలకు దీనివల్ల చెడ్డ పేరు వస్తుంది. నిజంగా ఆక్రమణకు ఏ మేరకు సహకరిస్తున్నారనిది నిగ్గు తేలాలి. అధికార పార్టీ నాయకులు పేరు చెప్పి, కొంతమంది చోటా నాయకులు ఆక్రమణదారుల నుంచి కొంత మొత్తాన్ని సేకరిస్తూ, లబ్ధి పొందేందుకు ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఇటీవల పట్టణంలో జరిగిన నిర్మాణాలు వీటికి తార్కానంగా నిలుస్తున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలన్నీ ఆది నాయకత్వం కనుసన్నలలో జరుగుతుంది అని పట్టణంలోని అధికార పార్టీ నేతలు ప్రచారం చేస్తున్నారు. దీనిని అలుసుగా తీసుకున్న అధికారులు ఆక్రమణదారుల వద్ద నుండి అధిక మొత్తలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకముందే నియోజకవర్గ పెద్దలు ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించాలని, అధికారుల పనితీరుపై పర్యవేక్షించాలని, జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుకొని, ప్రభుత్వ పనితీరుపై నమ్మకం పోతున్న పరిస్థితులపై దృష్టి సారించాలని పట్టణ ప్రజలు, మేధావులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆక్రమణలు అక్రమ నిర్మాణాలపై జరుగుతున్న ప్రచారం వల్ల ప్రభుత్వానికి, అధికారుల నుండి, ప్రజా ప్రతినిధుల నుండి చెడ్డపేరు వచ్చే ప్రమాదం ఉందని బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారు.

## రాజ్యాంగ వ్యవస్థ తోనే సమానత్వం..

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, జనవరి 26, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవ సందర్భంగా శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి నరసన్నపేట తహాశీల్దార్ కార్యాలయంలో, టిడిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలు వేసి, నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగరవేశారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగ వ్యవస్థతోనే నేడు మన దేశం భద్రత, సమానత్వం లభిస్తుందని పేర్కొన్నారు.స్వాతంత్రం అనంతరం అమల్లోకి వచ్చిన రాజ్యాంగం అన్ని వర్గాలకు ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందిస్తూ, సంక్షేమము అభివృద్ధిని అందిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బందితో, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# గణతంత్ర వేడుకల్లో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, జనవరి 26, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం మున్సిపాలిటీలో అందిస్తున్న ఉత్తమ పని తీరుకు గాను వివిధ శాఖల అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మున్సిపల్ కమిషనర్ ఇ శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పి విఠల్ రావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్, మల్లా శ్రీనివాసరావు, టంకాల రవిశంకర్ గుప్తా, కూటమి నాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. పలాస తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ టి కళ్యాణ చక్రవర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ వాయిలపల్లి గిరి రాజు, ఆర్ ఐ ప్రసాదరావు, విఆర్‌ఓలు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు. పలాస ఆర్ డి ఓ కార్యాలయంలో. ఎఓ ప్రకాష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో భాగ్యలక్ష్మి,కరుణ, పైల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పలాస కోర్టులో సివిల్ జడ్జి మాధురి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు అనిల్ రాజు, దేవరాజు, రాజారత్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు. పలాస ఎంపీడీవో కార్యాలయంలో. ఎంపీడీవో కే వసంత్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మెట్ట వైకుంఠ రావు, ఎఓ అనురాధ, సీనియర్ అసిస్టెంట్ మన్మధరావు,ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఎంఈఓగా శాంతారావు



**నరసన్నపేట, జనవరి 26, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతరావు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పున్కర్ చేతుల మీదుగా ఉత్తమ మండల విద్యాశాఖ అధికారి అవార్డును అందుకున్నారు. నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారిగా సేవలందిస్తున్న శాంతారావు కచ్చితత్వానికి, నిబద్ధతకు, అంకితభావానికి , విద్యార్థుల ప్రగతికి నిరంతరము కృషి చేస్తూ, ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఉత్తమ విద్యాశాఖ అధికారి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా నరసన్నపేట మండల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘ నేతలు మండల విద్యాశాఖ అధికారికి అభినందనలు తెలియజేశారు.ఖ




## ఉత్తమ డిపిపిగా మంతిని మానస



**సీతానగరం జనవరి 26 మేజర్ న్యూస్ :** జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగంలో డిపిపిగా పనిచేస్తున్న మంతిని మానస ఉత్తమ అధికారిగా ఎంపికై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డిల చేతుల మీదుగా 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారంనాడు ప్రశంసా పత్రాన్నీ తీసుకున్నారు. ప్రకృతి వ్యవసాయవిభాగంలో చేసినకృషికి గాను ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రాన్నీ తీసుకున్నారు. ఆమెను జిల్లా వ్యవసాయ అధికారి రెడ్డి అన్నపూర్ణ, జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం డిపిఎం ఎం.శ్రావణ్ కుమార్ నాయుడు, మండల వ్యవసాయ అధికారి అవినాష్, ప్రకృతి వ్యవసాయ విభాగంఅధికారులు, సిబ్బంది,కార్యకర్తలు అభినందించారు.

# నేడు శంబర పోలమాంబ సిరిమాను సంబరం

**– 40 అడుగుల సిరిమాను ఊరేగింపుకి సిద్ధం – సిరిమాను అధిరోహించిన పూజారి జన్ని పేకాపు జగదీశ్వరరావు – సిరిమాను రథానికి నాణ్యత పరీక్షలు**









**మక్కువ, జనవరి 26, (మేజర్ న్యూస్) :** ఉత్తరాంధ్రల కల్పవల్లి శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో ప్రధాన ఘట్టమైన సిరిమానోత్సవం నేడు శంబర గ్రామంలో మధ్యాహ్నం మూడు గంటల సమయంలో అంగరంగ వైభవంగా జరగనుంది. సిరిమానుకు అవసరమైన తాడి చెట్టు ను శంబర గ్రామ సమీపంలో గల సోమదవలస పొలిమెరల నుండి సేకరించి ఆదివారం మధ్యాహ్నం గ్రామంలోకి తీసుకువచ్చారు. సిరిమాను క్రను సోమవారం ఉదయం నుండి గ్రామానికి చెందిన వడ్రంగి కుటుంబీకులు సిరిమానుగా మలచే పనిలో నిమగ్నమైనారు. వడ్రంగుల చేతిలో వంపులు తిరిగిన సిరిమాను చెట్టు గ్రామంలో ఊరేగించేందుకు సిరిమానుగా మార్చబడింది. గత చేదు అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అనువనువున నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సిరిమాను తయారు చేయడం జరిగింది. ఈ ఏడాది సిరిమాను పొడుగునా పసుపు పూత పూసి కుంకుమతో అద్దడం జరిగింది. సిరిమానికి ఉపయోగించే రథానికి సప్త వర్ణాలు రంగరించుకునని జాతరలో సిరిమాను తిప్పేందుకు ఉపయోగించనున్నారు. సిరిమాను తోపాటు రథానికి నాణ్యత పరీక్షలు రోడ్లు భవనాల శాఖ మరియు అటవీ శాఖ చేపట్టారు. మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో జరిగే సిరుల తల్లి సిరిమాను సంబరానికి ఉత్తరాంధ్ర జిల్లాల నుండే గాక సమీప రాష్ట్రాలైన ఒరిస్సా, చతిస్గడ్ రాష్ట్రాల నుండి లక్షలాది లో భక్తులు హాజరవుతారు. సిరిమాను ఉత్సవాన్ని తిలకించేందుకు అధిక శాతం మంది గిరిజనులు హాజరవుతారు.

**సినిమాను తిరుగుతుంది ఇలా... :** ముహూర్తం గడియలు సమీపించగా మంగళవారం మధ్యాహ్నం పూజారిని చదురు గుడి నుండి భుజాలపై మోసుకుంటూ యాత్రాస్థలంలో గల సిరిమాను వద్దకు తీసుకువస్తారు. అనంతరం అమ్మవారి ఘటాలను చదురు గుడి నుండి యాత్ర స్థలానికి బాజాభజంత్రీలతో నూతన వస్త్రాలపై నడుచుకుంటూ తీసుకు వస్తారు. అప్పటికే సిరిమాను వద్దకు చేరుకున్న పూజారి అమ్మ వారికి నమస్కరించి సిరిమాను అధిరోహించేందుకు సిద్ధమవుతారు. అమ్మవారి ఘటాలు తొలి పూజ కోసం గిరిడ వారింటికి, తదుపరి పూజ కోసం కుప్పిలి వారి ఇంటికి, అనంతరం అప్పటి గ్రామ మునసబు ఇంటికి నడవగా... యాత్ర స్థలములో సిరిమాను సంబరం మొదలవుతుంది. సిరిమానుకు పూజలు నిర్వహించి, యాత్రాస్థలంలోనే మూడుసార్లు తిప్పుతారు. సిరిమాను కూడా అమ్మవారి ఘటాల వలె తొలి పూజ కోసం గిరడ వారింటికి, రెండవ పూజ కోసం కుప్పిలి వారి ఇంటికి, మూడవ పూజ కోసం అప్పటి గ్రామ మునసబు ఇంటికి వెళ్లి పూర్వాచార ప్రకారం. అనంతరం అమ్మవారి ఘటాలు తిరువీధి నిమిత్తం పణుకు వీధి మీదుగా పయనమవగా... సిరిమాను ప్రధానవీధి, పణుకు వీధి, గొల్లవీధి, కొత్తవీధి, గాంధీనగర్ మీదుగా చదురు గుడి వీధి గుండా ప్రధాన వీధికి చేరుకుంటుంది. పూర్వాచార ప్రకారం అక్కడ సిరిమాను రథం తో సహా తిరగ వేయడం ఆనవాయితీ. ఈ విధంగా శంబర సిరుల తల్లి సిరిమాను సంబరం సాగుతుంది.

**ఇలా అమ్మవారు తిరువీధి చేస్తారు :** శ్రీ పోలమాంబ అమ్మవారు మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో యాత్రా స్థలం నుండి తిరువీధి కోసం బయలుదేరి, బుధవారం ఉదయం పది గంటల సమయానికి యాత్రా స్థలం లోగల గద్దె వద్దకు చేరుకుంటారు. అనంతరం ఉయ్యాల కంబాల ఉత్సవం జరిగిన పిమ్మట అంకోత్సవానికి వనం గుడికి బయలుదేరుతారు.

# అట్టహాసంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి – జిల్లా ప్రగతి నివేదికను, అభివృద్ధి అంశాలను వివరించిన కలెక్టర్**





**పార్వతీపురం, జనవరి 26 (మేజర్ న్యూస్) :** పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పోలీసు రక్షక దళాలు, సీఆర్పిఎఫ్, ఎన్.సి.సి క్యాడెట్లు, హోమ్ గార్డ్స్ చేసిన విన్యాసాలు, మార్చ్ ఫాస్టు, గౌరవ వందనం తదితర అధికారిక ప్రక్రియల నడుమ గణతంత్ర వేడుకలు ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగాయి. తొలుత వేదికకు చేరుకున్న జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డికి జిల్లా ఎస్.పి ఎస్.వి.మాధవ్ రెడ్డి స్వాగతం పలుకగా, కలెక్టర్ మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. పరేడ్ కమాండర్ ఆధ్వర్యంలోని పోలీసు దళం కలెక్టర్‌కు సెల్యూట్ సమర్పించగా, బ్యాండ్ బృందం జాతీయగీతాన్ని ఆలపించింది. పరేడ్ కమాండర్ స్వాగతం మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వాహనంలో పరేడ్ మైదానాన్ని సందర్శించి పోలీసు దళాల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అతిథి సభా వేదిక వద్దకు చేరుకోగా పోలీసు దళాలు కవాతు నిర్వహించాయి.

**వినూత్న కార్యక్రమాలతో జిల్లా ప్రగతిపథం దిశగా అడుగులు :** అభివృద్ధి, సంక్షేమంలో అన్ని వర్గాల ప్రజలకు సమున్నత స్థానం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి పదంలో నడిపిస్తున్నామన్నారు. అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టామన్నారు. ముక్యంగా ప్రవేశపెట్టిన ముస్తాబ్ కార్యక్రమం రాష్టాన్నిలో అన్ని జిల్లాలలో ఏర్పాటు చేసేవిదంగాఅమలైందన్నారు. రెవిన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశ్యంతో జిల్లాలో రెవిన్యూ క్లినిక్‌ను ప్రారంభించామన్నారు. తద్వారా సత్ఫలితాలు రావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రశంసలు అందుకొని రాష్ట్ర స్థాయిలో రెవిన్యూ క్లినిక్ లు ఏర్పాటుకావడం జిల్లాకే గర్వకారణమని అన్నారు. భూ వివాదాలు లేకుండా ప్రతి రైతుకు స్పష్టమైన భూహక్కును కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఇప్పటివరకు 354 గ్రామాల్లో రీసర్వే చేపట్టి, 280 గ్రామాలకు సంబంధించి ప్రభుత్వ లోగో, క్యూఆర్ కోడ్ ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా 2,27,495 మె.ట ధాన్యాన్ని సేకరణ చేపట్టి రూ. 522 కోట్ల నిధులను 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. జిల్లాలోని ప్రతి ఎకరా వ్యవసాయానికి సాగునీరు అందించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి సారించేలా శ్రీకారం చుట్టిన ముస్తాబు కార్యక్రమం సీఎం అభినందనలు అందుకోవడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అమలైన సంగతిని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రెండవ అదనపు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.దామోదరరావు, జిల్లా సూపరిం టెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి. మాధవ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి,అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వర రావు, ఏఎస్పీ వి.మనీషా రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.దిలీప్ చక్రవర్తి, డీ.ఆర్.డి.ఏ పథక సంచాలకులు ఎం.సుధారాణి, డీఐపిఆర్ఓ కె.బాలమన్ సింగ్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి టి.కనకదుర్గ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.అన్నపూర్ణ, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు ఆచరిద్దాం

**– ఐటీడీఏ పిఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్**





**సీతంపేట జనవరి 26 (మేజర్ న్యూస్) :** మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆశయాలు ఆచరించాలని ఐటీడీఏ ఇంచార్ పీఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ పిలుపు నిచ్చారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయం ముందు 77వ గణతంత్ర వేడుకలు సందర్భంగా మువ్వన్నెలజెండాఆవిష్కరించారు. మహాత్మగాంధీ, బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలదండలు వేసి నివాళలు



అర్పించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ద్వారా చేపట్టే వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నివేదిక వినిపించారు. తొలుత పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. ఈకార్యక్రమంలో టిడబ్ల్యూఈఈపి రమాదేవి, ఏ పీఓ జి చినబాబు, డిడి అన్నదొర, పిహెచ్ఓ వెంకటి గణేష్, ఏఓ సునీల్,సూపరెండెంట్ అప్పారావు, డిప్యూటి డిఈఓ నారాయణుడు, డిఈఈ నాగభూషణ్, ఏఎంఓ చిరంజీవులు, జిసిడిఓ రాములమ్మ, సీనియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వర రావు తదితర ఐటీడీఏ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే తమ తమ కార్యాలయాలు వద్ద తహసీల్దార్ శ్రీకన్య, ఎంపిడిఓ బిబి మిశ్రా,సిడిపిఓ సోమాలమ్మ, ఎస్ఐ అమ్మన్న రావు, పంచాయతీ కార్యదర్శి బి.రామకృష్ణ, జెండాలు ఆవిష్కరించారు. హెచ్ఎంలు చంద్ర రావు, వసంత లక్ష్మి, ఉమావాణి, నల్లయ్య, భాస్కర రావు, సుందర్ రావు శ్రావణి, శారద, శ్రీనివాస రావు తదితర హెచ్ ఎమ్‌లు తమ పాఠశాలలు వద్ద గణతంత్ర వేడుకలు ఘనంగా జరిపారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో జరిగిన సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

# కస్తూరి బా పాఠశాలలో గణతంత్ర వేడుకలు

## ముఖ్య అతిథిగా ఎంపిపి ప్రతినిధి టి.వేణుగోపాల రావు, ఎంఇఓ చంద్ర శేఖర్





**మెరకముడిదాం జనవరి 26 మేజర్ న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవంను మెరక ముడిదాం మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, పాఠశాలలలోనూ ఘనంగా నిర్వహించారు. సోమవారం నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కస్తూర్బా గాంధీ పాఠశాలలో మండల పరిషత్ అధ్యక్షురాలు తాడ్డి. కృష్ణవేణి ప్రతినిధి అయిన మాజీ సర్పంచ్ తాడ్డి. వేణుగోపాల రావు, ఎంఈఓ చంద్రశేఖర్, ప్రిన్సిపల్ గౌస్యా బేగం హాజరయ్యారు. మండల రెవెన్యూ కార్యాలయంలో, ఎమ్మార్వో ఎ. సులోచన రాణి, మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు, సోమలింగాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, చినబంటుపల్లి యు పి స్కూల్లో ప్రధానోపాధ్యాయులు అల్తి. రాంబాబు, గోపన్నవలస పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో పాటు అన్ని పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ గణతంత్ర దినోత్సవం రోజున కస్తూర్బా పాఠశాల కు స్టడీ చైర్స్ కోసం మెరకముడిధాం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు పెనుమత్స. రామకృష్ణంరాజు పేరెంట్స్ మీటింగ్ లో ఇచ్చిన మాట ప్రకారం పదివేల రూపాయల చెక్కును తాడ్డి వేణుగోపాలరావు, ఎంఈఓ చంద్రశేఖర్ చేతుల మీదుగా కస్తూరు బా పాఠశాల ప్రిన్సిపల్ గౌస్య బేగంకు అందించారు. జెండా ఆవిష్కరణల అనంతరం వక్తలు మాట్లాడుతూ వేడుకల ఆవశ్యకతను చాటి చెప్పారు. ఎంతోమంది మహనీయుల ప్రాణార్పణతో సాధించుకున్న స్వాతంత్ర్య భారతావని లోని ప్రతి పౌరుడు లో పెనవేసుకున్న జాతీయ భావం ఆచంద్ర తారార్కమని అభి వర్ణించారు. 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశము అన్ని రంగాల్లో అగ్రగామిగా ప్రపంచ దేశాల్లో సర్వగంగా నిలుస్తోందని అన్నారు. "నేటి బాలలే రేపటి పౌరులు" కనుక దేశభక్తి కలిగి స్వాతంత్రం కోసం పాటుపడిన మహనీయుల అడుగుజాడలలో నడవాలని దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు. భిన్న సంస్కృతులకు ఆలవాలంగా, మత సామరస్యానికి ప్రతీకగా ప్రపంచ దేశాలతో మన దేశం జేజేలు అందుకుంటున్నదని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగడం అందరు కర్తవ్యమని పిలుపునిచ్చారు. 1950 జనవరి 26 న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుండి ప్రతీ సంవత్సరం గణతంత్ర వేడుకలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగం హక్కుల నుండి ఆత్మాభిమానం వరకు సగటు పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం, సాధికారతతో పాటు ప్రాథమిక హక్కుల రూపంలో పౌరులకు రక్షణ కల్పిస్తూ, పౌరుల యొక్క బాధ్యతలను తెలియజేస్తుందని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రాణం పోసుకున్న భారత రాజ్యాంగం అవతరణ రోజును ప్రతి ఏడాది జరుపుకోవడం హర్షదాయకమని వక్తలు దేశభక్తిని చాటి చెప్పారు.

# నగర పాలక సంస్థకు పతకాల పంట









**విజయనగరం కార్పొరేషన్, జనవరి 26: మేజర్ న్యూస్ :** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయనగరం నగర పాలక సంస్థకు పతకాల పంట లభించింది. విధి నిర్వహణలో బాధ్యతగా పని చేసినందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్ల శ్రీనివాసరావు, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఇజ్జరోతు రామకృష్ణ, ఎలక్ట్రిషియన్( గ్రేడ్ -1)కాళ్ల రమణ, మెప్మా సిఎంఎం కిలపర్తి సన్యాసిరావు, శానిటరీ ఇన్ స్పెక్టర్ ఎస్. రామారావు, ఫిట్టర్ కోట మల్లేశు, వార్డు శానిటేషన్ సెక్రటరీ సురపతి సింహాచలం, పి. హెచ్ వర్కర్ బండి పద్మ ఈ పురస్కారాలను అందుకున్నారు.

**వీఎంసీలో ఘనంగా గణతంత్ర వేడుకలు :** విజయనగరం నగర పాలక సంస్థ కార్యాలయంలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కమిషనర్ కిల్లాన అప్పలరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పిఎస్ వివి ప్రసాద్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఐవి రమణమూర్తి, పాలకవర్గ సభ్యులు ఎస్ వి.వి.రాజేశ్వరరావు, గాదం మురళి, బండారు ఆనందరావు, రేగాన రూపాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఒపీ జిందాల్ భారతి విద్యా మందిర్‌లో ఘనంగా ఘన తంత్ర దినోత్సవ వేడుకలు






**అలరించిన ఎన్‌సిసి కేడేట్ మార్చ్ పాస్ట్ లక్క వరపు కోట/కొత్త వలస)** కొత్త వలస మండలం అప్పన్న పాలెం గ్రామ కేంద్రం గా నడప బడుతున్న ఒపీ జిందాల్ భారతి విద్యా మందిర్ లో ప్రిన్సిపాల్ విశ్వనాధ్ ఆధ్వర్యంలో 77 వ ఘన తంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల కార్యదర్శి దినేష్ జెండా ను ఎగుర వేసి ఎన్ సి సి క్యాడేట్స్ మరియు విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన కరాటే అలాగే యోగా విన్యాసాలు చూపరులను అబ్బుర పరిచాయి.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 8000 లీడ్ పాఠశాలు దేశం లో ఉంటే ఒపీ జిందాల్ దేశంలోనే మొదటి స్థానం సంపాదించింది అని అలాగే 1300 కి పైగా విద్యార్థుల తో ఉన్నత విద్యా ప్రమాణాలు అందిస్తున్న ఏకైక పాఠశాల గా పేరు పొందింది అని విద్యతో పాటు ఎన్ సి సి కరాటే భరత నాట్యం వంటి కలలు కూడా విద్యార్థులకు నేర్పిస్తుంది అని ఐ ఐ టీ పౌండేసన్ కోర్స్ విద్యార్థులకు అందజేస్తున్నామని తెలిపారు విద్యార్థులు మార్చి పాస్ట్ ప్రగతి రధాల ప్రదర్శన వంటి వి ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి

# బుదరాయవలస పియస్‌లో ఘన తంత్ర వేడుకలు!



**మెరకముడిదాం జనవరి 26 మేజర్ న్యూస్ :** బుధరాయవలస పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ జె.లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. స్టేషన్ ఆవరణలో తమ సిబ్బందితో కలిసి జెండాను ఎస్ ఐ లోకేష్ కుమార్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచ పటములో మన దేశం సమున్నత స్థానాన్ని అధిరోహించే సమయం సమీప కాలములోనే ఉందని ఆయన ఆకాంక్షించారు. ఎంతోమంది మహనీయులు ప్రాణార్పణతో సాధించుకున్న స్వతంత్ర గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఎస్ఐ లోకేష్ కుమార్ తెలిపారు. ఈ పతాక ఆవిష్కరణలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# 29న కొండ కెంగువ దేవుడు బాబు యాత్ర



**రామభద్రపురం (మేజర్ న్యూస్) :** మండల పరిధిలో కొండ కెంగువ దేవుడు బాబు యాత్ర ఈనెల 29న భీష్మ ఏకాదశి రోజున నిత్యానంద స్వామి దేవుడు బాబు యాత్ర జరుగుతుందని గ్రామ సర్పంచి ప్రతినిధి కంచుపల్లి కోటీశ్వరరావు మరియు గ్రామ పెద్దలు తెలిపారు ప్రతి ఏటాభీష్మ ఏకాదశి రోజున స్వామివారి యొక్క యాత్ర జరపడం పూర్వము నుండి జరుగుతున్న ఆచారం దేవుడు బాబు యాత్రకు విజయనగరం జిల్లాలోని ఉండే కాకుండా రాజమండ్రి పక్కన ఉన్న ఒరిస్సా నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు తెలిపారు 29 గురువారం తెల్లవారుజాము నుండి నిత్యానంద స్వామివారికి పాలాభిషేకం పూజలు నిర్వహిస్తారు యాత్రకు వచ్చిన భక్తుల కోసం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తా. మనీ గ్రామ పెద్దలు తెలిపారు అదే రోజు రాత్రికి పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు మరియు కమిటీ సభ్యులు తెలిపారు.

# ఉత్తమ సేవలకు గుర్తింపు

## 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వెలుగు ఎపిఎంకు ప్రశంసాపత్రం



**బాడంగి, జనవరి 26 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలంలో వెలుగు పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తూ ఉత్తమ సేవలు అందించినందు కు గాను వెలుగు ఎపిఎం ఎ.రత్నకుమార్‌ను జిల్లా కలెక్టర్ ఎస్. రాం సుందరరెడ్డి ప్రశంసించారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరిం చుకుని జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన అధికారిక కార్యక్రమం లో కలెక్టర్ చేతుల మీదుగా ఎ.రత్నకుమార్‌కు ప్రశంసాపత్రం అందజేశారు. వెలుగు పథకాలను ప్రజల వరకు సమర్థంగా తీసుకెళ్లడంలో, స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి నిరంతరం కృషి చేసినందుకు ఈ గౌరవం దక్కిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రత్నకుమార్ మాట్లా డుతూ ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ మరింత అంకితభావంతో సేవలు అందిస్తానని అన్నారు.ఈ సందర్భంగా మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజలు రత్నకుమార్‌ను అభినందించారు.

# నెల్లిమర్లలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**నెల్లిమర్ల, జనవరి 26 (మేజర్ న్యూస్) :** గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఊరు, వాడ ఎక్కడ చూసినా జాతీయ జెండా రెపరెపలాడింది. తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను తహశీల్దార్ శ్రీకాంత్ ఎగురవేశారు. అలాగే ఎంపీడీ కార్యాలయంలో ఎంపీడీఓ రామకృష్ణ రాజు, రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ కె.రాజు, నెల్లిమర్ల నగరపంచాయతీ కార్యాలయం వద్ద కమిషనర్ జనార్ధన రావు, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ బి గణేష్ మువ్వెన్నెల జెండాను ఎగురవేసి వందనం స్వీకరించారు. అలాగే మండలంలో పాఠశాలలు, గ్రామ, వార్డు సచివాలయాల వద్ద జాతీయ జెండా రెపరెపలాడింది. నగరపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గణతంత్ర వేడుకలలో చైర్ పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మెన్ సముద్రపు రామారావు, కూటమి నాయకులు లెంక అప్పలనాయుడు, రవ్వానాని, కౌన్సిలర్లు అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, నాయకులు బయిరెడ్డి కల్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**బాడంగి,జనవరి 26,మేజర్ న్యూస్ :** బాడంగి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) ఎస్.రామ కృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విద్యార్థు లను ఉద్దేశించి ప్రసంగిస్తూ, విద్యార్థులు మౌలిక విలువలు, నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. యువత విలువలతో కూడిన ఆలోచన విధానాన్ని అలవరుచుకొని దేశ భవిష్యత్‌కు మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల టీడీపీ అధ్యక్షులు తెంటు రవిబాబు.ఎంపీపీ వై.లక్ష్మి, వైస్ ఎంపీపీ ఎస్ భాస్కరరావు, జడ్పిటిసి పి. రామారావు, అధికారులు కేజీబీవీ విద్యార్థులు పాల్గొన్నారు

## ఎరుకులపాకల్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం



**బాడంగి, జనవరి 26, మేజర్ న్యూస్ :** బాడంగి మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని ఎరుకులపాకలు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాడంగి మండలం వైస్ ఎంపీపీ పాలవలస గౌరు విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా పాలవలస గౌరు మాట్లాడుతూ, భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ కొంతకాలం పాటు బ్రిటిష్ కాలం నాటి చట్టాలే అమల్లో కొనసాగాయని గుర్తు చేశారు. అనంతరం దేశ ప్రజలు తమను తాము పరిపాలించుకునే విధంగా బ్రిటిష్ చట్టాలకు స్వస్తి పలికి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారని తెలిపారు. ఆ రాజ్యాంగం దేశవ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చిన రోజు అయిన 1950 జనవరి 26న తొలి గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నామని వివరించారు. దేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకమని, రాజ్యాంగ విలువలను ఆచరించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్ దుర్గారావుకు అవార్డు



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 26: మేజర్ న్యూస్ :** భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా ఎక్సైజ్ శాఖలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బొడ్డు దుర్గారావుకు అవార్డు లభించింది. అమరావతిలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ చేతుల మీదుగా దుర్గారావు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## పాఠశాలకు పూర్వవిద్యార్థులు వాటర్ ఫ్యూరిఫెయిర్ వితరణ



**గుర్ల,జనవరి 26మేజర్ న్యూస్ :** మండలంలో తెట్టంగి జిల్లా పరిషత్ పాఠశాలకు పూర్వ విద్యార్థులు వాటర్ ఫ్యూరిఫెయిర్ వితరణ చేసి దాతృత్వం చాటుకున్నారు. ఘన తంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంఘం నాయుడుకు అందజేశారు. 2005, 2006సంవత్సరంలో ఇదే పాఠశాలలో చదువుకున్న బ్యాచ్ సుమారు16వేల రూపాయలు విలువజేసే ఆక్వా గార్డ్ ప్యూరిఫైర్ ను అందజేయటం పట్ల ఉపాధ్యాయులు అభినందించారు. ప్రతీ విద్యార్థి తమకు ఉన్నంతలో పాఠశాల సమస్యలు తెలుసుకుని పరిష్కరించినట్లయితే సమస్యలు ఉండవన్నారు.ముఖ్యంగా సెటిల్ అయినవాలంతా ఈ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు.

## ఉత్తమ సేవలకు అవార్డు అందుకున్న తహసిల్దార్ ఆదిలక్ష్మి



**గుర్ల, జనవరి 26 (మేజర్ న్యూస్) :** చీపురుపల్లి డివిజన్ పరిధిలో గుర్ల తహసిల్దారుగా పనిచేస్తున్న పి.ఆదిలక్ష్మి సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న నేపద్యం లో రెవెన్యూవిభాగంలో ఉత్తమ సేవలు అందించినందుకు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందరరెడ్డి ప్రశంసించారు.సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆమెకు ప్రశంశాపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ గుర్తింపు తమపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ అంకితభావంతో సేవలు అందిస్తామని ఆమె అన్నారు.ఈ సందర్భంగా మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రజలు తాసిల్దార్ కు అభినందనలు తెలిపారు.

## మెంటాడలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు



**మెంటాడ:- జనవరి 26 మేజర్ న్యూస్ :** మెంటాడలో గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఊరు, వాడ ఎక్కడ చూసినా జాతీయ జెండా రెపరెపలాడింది. తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను తహశీల్దార్ ఎం.అరుణకుమారి ఎగురవేశారు. అలాగే ఎంపీడీ కార్యాలయంలో ఎంపీడీఓ పి.సుదర్శన్ మువ్వెన్నెల జెండాను ఎగురవేసి గౌరువ వందనం స్వీకరించారు. అలాగే మండలంలో పాఠశాలలు, గ్రామ, వార్డు సచివాలయాల వద్ద జాతీయ జెండా రెపరెపలాడింది. కార్యాలయం వద్ద నిర్వహించిన గణతంత్ర వేడుకలలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు,డిప్యూటీ డిఇఓ కె మోహన్ రావు, ఎంఈఓ వర్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తహసిల్దార్ ఆఫీస్ సిబ్బంది ఎంపీడీవో ఆఫీసు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్లలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**గుర్ల, జనవరి 26 (మేజర్ న్యూస్) :** మండలంలో వాడవాడల 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీడీవో రవికుమార్ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఆదిలక్ష్మి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆధికారి శ్రీధర్ జాతీయ జెండా ఆవిష్కరించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు జాతీయ గీతాలను ఆలపించారు.అలాగే కెల్ల మండల పరిషత్ పాఠశాలలో పాఠశాల బెల్లానపేట గ్రామ సచివాలయం లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి, విజయనగరం,రాజాం నియోజకవర్గ పరిశీలకులు కె.వి.సూర్యనారాయణరాజు(పులిరాజు) పాల్గొని నివాళులర్పించారు. అనంతరం వివిధ క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పొట్నూరు ప్రమీల,మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు జడ్పిటిసి సీరప్పల్ నాయుడు డీఎల్డిఏ చైర్మన్ బెల్లాన బంగారు నాయుడు మండల కేంద్రంలోజరిగిన వేడుకల్లో పాల్గొన్నారు వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ విశిష్టత వివరించారు.ఈ కార్యక్రమంలో కెల్ల,సొసైటీ చైర్మన్ విమల రాణి, ఎంఈఓ భాను ప్రకాష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## బొబ్బిలి రూరల్ సీఐకు ఉత్తమ అవార్డు





**రామభద్రపురం, జనవరి 26 (మేజర్ న్యూస్) :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ పోలీసు అధికారి అవార్డును బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయణరావుకు దక్కింది. ఈ మేరకు సోమవారం ఎస్పీ దామోదర్ చేతులమీదుగా అందుకున్నారు. ఇటీవల కాలంలో గంజాయి నిర్మూలించడంలో ఎంతో కృషి చేస్తున్న ఈయనకు ఈ పురస్కారం లభించింది. సీఐ నారాయ ఎణరావుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారి అవార్డు అందడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఉత్తమ తహసీల్దార్ అజు రఫీ జాన్ :**

స్థానిక తహసీల్దార్ అజురఫీజాన్కు ఉత్తమ తహసీల్దార్ అవార్డును జిల్లా కలెక్టర్ రాంసుందర్రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. రిపబ్లిక్ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ అవార్డును స్వీకరించారు. ఈయనకు ఈ అవార్డు రావడం పట్ల రెవెన్యూ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆరికతోట పిహెచ్చి వైద్యాధికారి అపర్ణకు కూడా ఉత్తమ సేవలు అందించినందుకు అవార్డు అందజేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రం అందించారు. మెరుగైన వైద్య సేవలు అందించడం, ఆసుపత్రిలో ప్రసవాలకు ఈమె కృషి చేశారు.

## అరికతోట వైద్యాధికారి అపర్ణ ప్రశంస పత్రం



**రామభద్రపురం.మేజర్ న్యూస్ జనవరి 26, మేజర్ న్యూస్ :** ఉత్తమ వైద్యాధికారిగా అరికతోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుఅధికారి అపర్ణప్రశంసపత్రం అందుకున్నారు. విజయనగరం పోలీసు పేరెడ్ గ్రౌండ్ లో సోమవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. గ్రామీణ ప్రాంతంలో మెరుగైన వైద్యసేవలందించినందుకు ఈ అవార్డు ప్రదానం చేశారు. డాక్టర్ దనుంజయ మాట్లాడుతూ ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని చెప్పారు. గ్రామీణ ప్రాంతంలో మరిన్ని మెరుగైన వైద్యసేవలు అందిస్తామని చెప్పారు.

# వాడవాడలా ఘనంగా 76వ ఘనతంత్ర వేడుకలు





**లక్క వరపు కోట జనవరి 26 (మేజర్ న్యూస్) :** మండలంలో 76 వ గణతంత్ర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద ఆయా కార్యాలయ అధికారులు భువన జెండాలను ఎగురవేసి జెండా వందనం చేశారు ఎల్ కోటలో ఇంచార్జ్ తాసిల్దార్ ఈ రమేష్ ఎంపీడీవో ఆఫీస్ లో ఎంపీడీఓ ఏస్ అప్పారావు ఎస్ ఐ నవీన్ పడాల్ లు జెండా ను ఆవిష్కరించారు అలాగే మహాత్మా జ్యోతి భా పూలే పాఠశాలలో ప్రిన్సిపాల్ యూ విజయ్ కుమార్ పాత్రో ఆధ్వర్యంలో ఘన తంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్బంగా విద్యారలు ప్రధర్శించిన పలు విన్యాసాలు చూపరులను అక్కట్టు కున్నాయి. ఈ సందర్బంగా బ్రిటిష్ దాస్య శృంకలాల నుంచి బయట పడి స్వతంత్ర భారత దేశం గా అవతరించి ఈ దేశం లోని ప్రజలు తమను తాము పరిపాలించు కునేందుకు అవసరం అయిన చట్టాలు పాలనా విధానాలు ఉండాలి అనే ఉద్దేశ్యం తో రాజ్యాంగం రూపొందించే భాద్యత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కి అప్పగించగా అది సిద్ధం కావడానికి రెండు సంవత్సరాల 11 నెలలు 18 రోజుల పట్టగా జనవరి 26 1950వ సంవత్సరములో పార్లమెంట్ ఆమోదం పొందింది అని ఈ రోజు నుంచి మన దేశం ప్రజాస్వామ్య సార్వ సత్తాక సార్వ బౌమ్య ఘనతంత్ర రాజ్యం గా అవతరించి మన పాలన మనం మన నాయకులు చేసుకునే వేసులు బాటు వచ్చింది అని అందుకే ఈ రోజును ఘనతంత్ర దినం గా జరుపుకుంటూ మన దేశం కీర్తి ని తలచుకుని మన జెండాను ఎగుర వేయడం జరుగుతుంది అని వక్తలు తెలిపారు.

జెండా అంటే దేశ ప్రతిష్ట కి చిహ్నాం అని మనం సాధించిన కీర్తి మన దేశం యొక్క గొప్ప దనం ఈ జెండా ను చూసి ఇతర దేశాలు తెలుసు కుంటాయి అన్నారు ప్రతి ఒక్కరు మన చట్టాలను గౌరవిస్తూ మన దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి అని దేశ అభివృద్ధి అంటే అది ప్రతి భరతీయుని అభివృద్ధి కి గుర్తు అని ప్రతి ఒక భారతీయుడు దేశ భక్తిని కలిగి దేశం కోసం దేశ కీర్తి కోసం కృషి చేయాలి అని అన్నారు ఈ సందర్బంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఎంపీపీ గేదెల శ్రీనివాస రావు జడ్పీటీసీ తూర్పటి వరలక్ష్మి మార్కెట్ కమిటీ అధ్యక్షులు మల్లు నాయుడు తదితరులు మండల ప్రజలకు ఘనతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# డిడిఓ సేవలకి కలెక్టర్ ప్రశంస



**చీపురుపల్లి జనవరి 26 మేజర్ న్యూస్ :** డివిజనల్ పంచాయతీ అధికారిగా కొత్తకోట హేమసుందరరావు అందించిన సేవలకు గాను జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రశంసా పత్రం ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా డిడిఓ కొత్తకోట హేమసుందరరావు తనకు విధినిర్వహణలో సహకరించిన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉత్తమ సేవలకు గుర్తింపు





**బాడంగి, జనవరి 26 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలంలో వెలుగు పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తూ ఉత్తమ సేవలు అందించినందుకు గాను వెలుగు ఎపిఎం ఎ. రత్నకుమార్?కు, మండలంలో రీసర్వే లో ఉత్తమ సేవలు అందించినందుకు గానూ ఆర్ ఎస్ డి టి =ాణు ఎం.అప్పలనాయుడు కి.మండలంలోని ఉపాధి హామీ పథకంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఏ పీ ఓ కే సాయిరాంకు టెక్నికల్ అసిస్టెంట్ బి సురేష్ కు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందరరెడ్డి ప్రశంసించారు.77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా వారికి ప్రశంసాపత్రాలు విడివిడిగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ గుర్తింపు తమపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ మరింత అంకితభావంతో సేవలు అందిస్తామని వారు అన్నారు.ఈ సందర్భంగా మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలు వారిని అభినందించారు

# దేముడుకు ప్రశంసా పత్రం



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 26 (మేజర్ న్యూస్) :** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయనగరం విజిలెన్స్ డిపార్ట్మెంట్ హెడ్ కానిస్టేబుల్ జి. దేముడుకు మెరిటేరియస్ సర్టిఫికెట్, ఏపీ ట్రాన్స్ కో సిఎండి,ఇమ్మడి పృథ్వీతేజ్, విజిలెన్స్ ఎస్ పి కె. రామకృష్ణారావు చేతుల మీదుగా సోమవారం విశాఖపట్నంలో ప్రశంసా పత్రం, అవార్డును అందుకున్నారు.

## ఆసుపత్రికి తరలిస్తుండగా మరొకరు మృతి

**రామభద్రపురం, జనవరి 26 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన బత్తిన అప్పారావు (45) విజయనగరం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడని పోలీసులు తెలిపారు. దీంతో ఈ రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య రెండుక చేరింది. అయితే ఈ ప్రమాదానికి కారణమైన వాహనం ఇం తవరకు ఆచూకీ దొరకలేదు. దీనిపై పోలీసులు జాతీయ రహదారిపైన సీసీ కెమెరాల ద్వారా గుర్తించే కార్యక్రమం ముమ్మరం చేస్తున్నారు. బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయణరావు సోవ వారంప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి వాహనం ఆచూకీ కనుగొనడానికి స్థానిక పోలీసులకు సూచనలు, సలహాలు అందించారు. కుటుంబంలో ఒక్కసారిగా ఇద్దరు మృతిచెందడంతో కుటుంబీకుల రోధన వర్ణణాతీతం.

# హెచ్‌సి రమణకు మరో పురస్కారం



**విజయనగరం,జనవరి 26 మేజర్ న్యూస్ :** ఆయన మరో విజయం సాధించారు..వన్ టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఆవు రమణారావు మళ్ళీ రిపబ్లిక్ దినోత్సవ పురస్కారాన్ని అందుకున్నారు.నేర పరిశోధనలో ఎన్నెన్నోజటిలమైన కేసులను చేధించి గతంలోమెడల్స్.. సర్టిఫికెట్లు అందుకున్న రమణారావు సోమవారం జిల్లా కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవ పురస్కారాన్ని అందుకున్నారు. గంజాయి రవాణా..బులెట్ల చోరీ..బంగారం చోరీ వంటి కేసులను చేధించడంలో రమణారావు అందె వేసిన చెయ్యి.. తాను గత ఏడాది కూడా గణతంత్ర దినోత్సవ పురస్కారాన్ని అందుకున్నానని,ఈ పురస్కారాలు తన బాధ్యతను మరింతగా పెంచుతూ ఇంకా అంకితభావంతో విధినిర్వహణ చేసేట్లుగా ప్రోత్సహిస్తున్నాయని పురస్కారం అందుకున్న సందర్భంగా రమణ అన్నారు.తనను పురస్కారానికి ఎంపిక చేసిన ఎస్పీ దామోదర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ వైద్యాధికారిగా దనుంజయకు ప్రశంస పత్రం



**నెల్లిమర్ల, జనవరి 26, మేజర్ న్యూస్ :** ఉత్తమ వైద్యాధికారిగా కొండవెలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వై ధనంజయ ప్రశంసపత్రం అందుకున్నారు. విజయనగరం పోలీసు పేరెడ్ గ్రౌండ్ లో సోమవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. గ్రామీణ ప్రాంతంలో మెరుగైన వైద్యసేవలందించినందుకు ఈ అవార్డు ప్రదానం చేశారు. డాక్టర్ దనుంజయ మాట్లాడుతూ ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని చెప్పారు. గ్రామీణ ప్రాంతంలో మరిన్ని మెరుగైన వైద్యసేవలు అందిస్తామని చెప్పారు.

## ఘనంగా 77వ రిపబ్లిక్ డే వేడుకలు



**బాడంగి, జనవరి 26, మేజర్ న్యూస్ :** స్థానిక బాడంగి పిఎంశ్రీ జడ్పీ పాఠశాలలో 77వ రిపబ్లిక్ డే సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యన్నా రాయణ జెండా ఎగురవేశారు. ముఖ్య అతిధులుగా ఎంపిపి ఎజ్జల లక్ష్మి,ఎంపీటీసి డి.శ్రీనివాసరావు, సర్పంచ్ కండి రమేష్ పిఎంసి చైర్మన్ భారతి పాల్గొనగా స్కాట్స్ మాస్టర్ కొల్లి ఈశ్వరరావు గైడ్ కెప్టెన్ ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల రిపబ్లిక్ డే కవాతు అందరినీ ఆకట్టుకుంది.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రామభద్రపురం, జనవరి 26 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అజరఫీ జాన్ జెండా ఎగురవేశారు. రామభద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా జాతీయ జెండా ఎగురవేశారు. మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల వద్ద పెద్ద ఎత్తున జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గిరిధర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సేవలకు గుర్తింపు...

# ఏవో జోత్స్నను వరించిన ఉత్తమ ఏవో అవార్డు

- జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఏవో జ్యోత్స్న
- అభినందనలు తెలిపిన ఎంపీపీ రామారావు
- విధి నిర్వహణలో ప్రతిభ కనబరచడంతో వరించిన అవార్డు




**గరుగుబిల్లి, జనవరి26 (మేజర్ న్యూస్) :** విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండల మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మన పల్లి జ్యోత్స్న గణతంత్రదినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ మండల వ్యవసాయ శాఖ అధికారి అవార్డు ను అందుకున్నారు.మండల వ్యవ సాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న విధి నిర్వహణలో చక్కని ప్రతిభను కనబరచడంతో పాటు ఉన్నతాధికారులు నిర్దేశించిన లక్ష్యా లను సకాలంలో పూర్తి చేస్తున్నారు. ఈనేపథ్యంలోనే మండల వ్యవ సాయ శాఖ అధికారి తుమ్మన పల్లి జ్యోత్స్న సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర రెడ్డితో పాటు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు గణతంత్రదినోత్సవం సందర్భంగా ఉత్తమ మండల వ్యవసాయ శాఖ అధికారి అవార్డుకు తుమ్మనపల్లి జ్యోత్స్నను ఎంపిక చేశారు.మండల వ్యవసాయ శాఖ అధికారిగా తుమ్మనపల్లి జ్యోత్స్న బాధ్యతలు స్వీకరించిన దగ్గరనుంచి ఉన్నతాధికారులు అందజేసిన సూచనలు, సలహాలనుపాటిస్తూ విధినిర్వహణలో చక్కని ప్రతిభ కనబరచడంతో ఈఅవార్డు వరిం చింది.అదే విధంగా వ్యవసాయ శాఖ పరిధిలో ప్రభుత్వం అమలుచేస్తున్న పలు కార్యక్రమాలకు సంబంధించి ఇటు ప్రభుత్వం, అటు ఉన్నతాధి కారులు నిర్దేశించిన సమయంలోగా లక్ష్యాలను అధిగమించేందుకు తనవంతు కృషిచేశారు.ఈనేపథ్యం లోనే తుమ్మనపల్లి జ్యోత్స్న ఉత్తమ వ్యవసాయ శాఖ అధికారి అవార్డు ను అందుకున్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న ఉత్తమ వ్యవసాయ శాఖ అధికారి అవార్డు అందుకోవడం పట్ల మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి తదితరులు అభినందనలు తెలియజేశారు.అదే విధంగా మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న ఉత్తమ వ్యవసాయ శాఖ అధికారి అందుకోవడం పట్ల అగ్రికల్చర్ అసిస్టెంట్ లు అక్కేన వంశీకృష్ణ , కుప్పిలి అనూష, ఏ సాయికుమార్, జి.జ్యోత్స్న, జి.ప్రవల్లిక, వి.శంకర్, ఎం హేమంత్, ఇ.వివేక్, ఎస్.సత్యనారాయణ, సతీష్, విద్యాసాగర్, సత్యగౌతమ్, ఏ.మణికృష్ణలు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- ఎంపీడీవో కార్యాలయంలో జెండాను ఎగురవేసిన ఎంపీడీవో పైడితల్లి
- కార్యక్రమంలో మాట్లాడిన ఎంపిపి ఉరిటి రామారావు



**గరుగుబిల్లి, జనవరి26, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లిలు పతాకా విష్కరణ చేశారు.ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపీపీ రామా రావు మాట్లాడుతూ భారత రాజ్యాం గం ఇచ్చిన హక్కులను ప్రతిఒక్కరూ పొందుతూ రాజ్యాంగానికి అనుగు ణంగా నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాండ్రంకి శ్రీనివాసరావు, బెంకిలి శ్రీనివాసరావు,గుంట్రెడ్డి కృష్ణ ప్రసాద్, అలజంగి శ్రీకాంత్ గంట విజయలక్ష్మి, డాకోజు సూర్యప్రభాకర్, అక్కేన రామక్రిష్ణ,అక్కేన నారాయణ రావు, బొత్స రాము, తూముల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యతను చాటిచెప్పిన చిన్నారుల నృత్యాలు







**పార్వతీపురం, జనవరి 26 (మేజర్ న్యూస్) :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు జాతీయ సమైక్యతను చాటి చెప్పాయి. శ్రావణి డాన్స్ అకాడమీ చేసిన వందేమాతరం శాస్త్రీయ స్వాగత నృత్య ప్రదర్శన ఆహుతులను అలరించింది. కొత్తవలస కె.పి.ఎం. హెచ్.స్కూల్ ఏరోబిక్స్ తో కూడిన జుంబా డాన్స్, రింగ్ రింగ్ నరేన గీతానికి సీతంపేట కేజీబీవి పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి.

పల్లె పాట గీతానికి సీతానగరం కేజీబీవి పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పార్వతీపురం టిఆర్ఎంఎంహెచ్ స్కూల్ విద్యార్థులు ఎత్తర జెండా గీతం దేశభక్తిని ప్రతిబింభించగా, అరసాడ జెడ్.పి. హెచ్.స్కూల్ విద్యార్థులు చేసిన కోలాటం మిక్స్ డీజే నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జాతీయ సమైక్యతను చాటిచెప్పేలా కేడి కాలనీ గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల విద్యార్థులు చేసిన విభిన్న సంస్కృతులు నృత్యాలు, సరాయివలస గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన థింసా నృత్యం గిరిజన సంస్కృతిని ప్రతిబింభించగా, జి.ఎల్.పురం కేజీబీవి విద్యార్థులు ప్రదర్శించిన జయహో గీతానికి చేసిన పిరమిడ్స్ ఆద్యంతం ఆహుతులను అలరించాయి. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించిన కళాకారులకు, చిన్నారులకు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ఆశీర్వదించి జ్ఞాపికలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి. మాధవ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు, ఏఎస్పీ వి.మనీషా రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.దిలీప్ చక్రవర్తి, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, డీ.ఆర్.డి.ఏ పథక సంచాలకులు ఎం.సుధారాణి, డీఐపిఆర్ఓ కె.బాలమన్ సింగ్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి టి.కనకదుర్గ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.అన్నపూర్ణ, జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఎస్.మన్మధ రావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంతోషపురంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- సర్పంచ్ రాంబాబు ఆధ్వ ర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు
- నాగూరులో సర్పంచ్ ప్రతినిధి అచ్యుతరావు ఆధ్వర్యంలో కార్యక్రమం
- పథకావిష్కరణ చేసిన కార్యదర్శిలు నాగమణి,ఆర్ సంధ్యలు



**గరుగుబిల్లి, జనవరి 26 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని సంతోషపురం గ్రామ పంచాయతీలోని గ్రామ సచివాలయంలో సోమవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా గ్రామ సచివాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగమణి పతాకావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు(రాంబాబు) మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను తెలుసుకోవాలని పేర్కొన్నారు. నాగూరు గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి కేతిరెడ్డి అచ్యుతరావు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆర్ సంధ్య జెండాను ఎగరవేశారు. ఈకార్యక్రమంలో అంబటి పురుషోత్తమునాయుడు, దత్తి పరిసినాయుడు, గాడి వెంకట నాయుడు, నగిరెడ్డి వెంకటనాయుడు,కిల్లాడ తిరుపతిరావు, తరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# పద్మావతికి డాక్టరేట్

- నిస్వార్ధమైనా సేవలకు విలువైన గౌరవం
- సంజీవరక్ష ఫౌండేషన్ సేవలకు దక్కిన గుర్తింపు
- శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సేవలకు ప్రశంసలు

**పాలకొండ, మేజర్ న్యూస్ :** నిరాడంబరం,నిస్వార్ధమైన మనస్తత్వం, కల్మషంలేని మానవత్వం, ప్రజాసేవాలో ద్రాతృత్వం మంచి లక్షణాలు పునికి పుచ్చుకున్న మనవీయ తత్వం. మానవ సేవే... మాధవ సేవగా నమ్మిన మహిళా మానవత్వం. అందరూ బాగుండాలి...అందులో మనముండాలి అనే సంకల్పం తో ముందుకు వెళుతు దుబ పద్మావతి డాక్టరేట్ సాధించారు. నిజం తప్ప అబద్దాలు తెలియని, కష్టం తప్ప కల్మషం లేని గిరిజన ప్రజలకు సేవ చెయ్యాలనే లక్ష్యం తో దూబ పద్మావతి సంజీవరక్ష ఫౌండేషన్ సంస్థను స్థాపించారు.

ఈ సంస్థతో పాటు పాలకొండ లో ఉన్న శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం సహాయ సహకారంతో ఆరోగ్య శిబిరాలు, పేద ప్రజలకు వస్త్రాలు పంపిణి, ప్రభుత్వ పాఠశాలలో చదువు కుంటున్న విద్యార్థినీల ఆరోగ్యానికి అండగా శేనిటరీపేడ్స్ పంపిణి వంటి పలు సేవా కార్యక్రమాలు అందిస్తూ, ఆపద సమయంలో మేమున్నాం అనే భరోసాను కలిపిస్తూ ఎటువంటి ఆధారంలేని నిరు పేదలకు అండగా నిలబడుతూ వారి కష్టం తమ కష్టంగా భావించి సేవలు అందిస్తున్న దూబ పద్మావతికి అంతర్జాతీయంగా గుర్తింపు లభించింది. సంజీవరక్ష ఫౌండేషన్తో పాటు శ్రీ విజయ మల్టీస్పెషల్టి హాస్పిటల్ యాజమా న్యం సహకారం ద్వారా పేద ప్రజలను ఆదుకుంటున్న తీరును గుర్తించిన అమెరికా లోని డల్లాస్ పట్టణంలో ఉన్న అఫిలేటెడ్ డైస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ (డిఐయు) పద్మావతి చేసిన ప్రజా సేవలను కొనియా డుతూ రిపబ్లిక్ డే రోజున శ్రీకాకుళంలో డైస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ (డిఐయు) ప్రతినిధులు చేతులు మీదుగా పద్మావతికి విశిష్ట గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసి సత్కరించారు. పద్మావతికి ఈ గౌరవం లభించడంతో నిస్వార్ధ మైన సేవలకు నిజమైన గుర్తింపు లభించిందని సంజీవరక్ష ఫౌండేషన్ సభ్యులకు,శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యాన్ని ప్రజలు ప్రశంసలతో కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టరేట్ తీసుకున్న పద్మావతి మాట్లాడుతూ ఈ మా బాధ్యతలను మరింత బాధ్యతలు పెంచాయని, డాక్టరేట్ ప్రజా సేవలుపై మా బాధ్యత మరింత పెంచాయని, గిరిజన ప్రజలకు, నిరు పేదలకు, కిషోర్ బాలికలకు, పాఠశాల విద్యార్థినీలకు మరింత విస్తృతంగా సేవలు అందించడానికి కృషి చేస్తామని అన్నారు.ఈ డాక్టరేట్ ను తనకు అందించిన అమెరికాలోని డల్లాస్ పట్టణంలో ఉన్న డైస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ (డిఐయు) ప్రతినిధులకు,నేను డాక్టరేట్ అర్హత పొందడానికి సహకరించిన పాలకొండలో ఉన్న శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి పద్మావతి కృతజ్ఞతలు తెలిపారు.

### జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసం పత్రం అందుకున్న

# ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్, ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు




**- అభినందనలు తెలిపిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు**

**సీతానగరం, జనవరి26 (మేజర్ న్యూస్) :** విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండల అభివృద్ధి అధికారి ఎంఎల్ ప్రసాద్ గణతంత్రదినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ మండల అభివృద్ధి అధికారిగా ప్రశంసం పత్రం అందుకున్నారు. మండల అభివృద్ధి అధికారిగా విధి నిర్వహణలో చక్కని ప్రతిభను కనబరచడంతో పాటు ఉన్నతాధికారులు నిర్దేశించిన లక్ష్యా లను సకాలంలో పూర్తి చేస్తున్నారని. ఈనేపథ్యంలోనే ఆయన సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా పంచాయతీరాజ్ అధికారులు గణతంత్రదినోత్సవం సందర్భంగా ఆయన ను ఎంపిక చేశారు.మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన దగ్గరనుంచి ఉన్నతాధికారులు అందజేసిన సూచనలు, సలహాలనుపాటిస్తూ విధినిర్వహణలో చక్కని ప్రతిభ కనబరచడంతో ప్రశంసం పత్రం వరిం చింది.అదే విధంగా పంచాయతీ కార్యదర్శులు అయిన కామేశ్వరరావు (కోట సీతారాంపురం). శశి భూషణ్ (రామవరం) ప్రభుత్వం అమలుచేస్తున్న పలు కార్యక్రమాలకు సంబంధించి ఇటు ప్రభుత్వం, అటు ఉన్నతాధి కారులు నిర్దేశించిన సమయంలోగా లక్ష్యాలను అధిగమిస్తూ ప్రశంసం పత్రలు అందుకోవడం పట్ల మండల పరిషత్ అధ్యక్షురాలు బలగ రమణమ్మ తో పాటు జడ్పిటిసి బాబ్జి సహా ఉద్యోగస్తులు. మండల పరిషత్ అధికారులు వివిధ శాఖల అధికారులు అభినందించారు .

## ఏనుగులు ధ్వంసం చేసిన పంటలను పరిశీలించిన సిపిఎం పార్టీ జిల్లా నాయకులు

### రైతుల పంటలకు రక్షణ కల్పించాలని డిమాండ్





**సీతానగరం జనవరి 26 మేజర్ న్యూస్ :** మండలంలో ఏనుగులు ధ్వంసం చేసిన పంటలను సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఒరిస్సా నుంచి వచ్చిన ఏనుగుల గుంపు అనేక ఏళ్లుగా జిల్లాలో పంట నష్టం,ప్రాణ నష్టం కలిగిస్తున్నాయని, ఏనుగులను తరలించే విషయంలో ప్రభుత్వం,అటవీ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని, సీతానగరం మండలంలో గత మూడు రోజులుగా ఏనుగులు హల్చల్ చేస్తున్నాయి, ప్రస్తుతం గుమ్మడివరం రైతులు పూడి అప్పలనాయుడు చెందిన రెండున్నర ఎకరాల జొన్న పంట, కర్రీ మన్మధరావుకు చెందిన 40 సెంట్లు జొన్న పంటను పూర్తిగా ధ్వంసం చేశాయని, పెట్టుబడి 70 వేలు నుండి 80,వేలు వరకుఖర్చు అయిందని సిపిఎం పార్టీ బృందం వద్ద ఆవేదనను వెలిబుచ్చారాని, ఆర్ వెంకంపేటకు చెందిన రైతు పెంట పరిశి నాయుడు కళ్ళంలో నిల్వ చేసిన సంవత్సరం సరిపడా తిండి గింజలు (ధాన్యాన్ని) నాశనం చేశాయని, బక్కుపేటకు చెందిన బర్ల జానకి బర్ల బేబీ ప్రత్యూష బర్ల సుష్మా తేజ ఐదు ఎకరాల ఫామ్ ఆయిల్ తోటలను ధ్వంసం చేశాయని, రైతులు ప్రజలు ఏనుగులు వలన భయంతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు, కావున తక్షణమే సంబంధిత అటవీశాఖ అధికారులు, ప్రభుత్వము ఏనుగులు ఎక్కడ నుండి వచ్చాయో అక్కడికే తరలించాలని లేనిపక్షంలో రైతులు ప్రజలను కూడగట్టి ఆందోళన ఉదృతం చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో రెడ్డి ఈశ్వరరావు,రెడ్డి రమణమూర్తి, రైతులు పూడి అప్పలనాయుడు,కర్రి మన్మధ రావు పాల్గొన్నారు.

## జెయల్యంలను రివర్స్ చేయాలనే నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడుదాం



**యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (యుఇఇయు-సిఐటియు)**

**సీతానగరం జనవరి 26 మేజర్ న్యూస్ :** విద్యుత్ శాఖ జెయల్యంలను రివర్స్ చేయాలనే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా కలిసికట్టుగా పోరాడుదమని సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ అన్నారు ఈ మేరకు సీతానగరం సబ్ స్టేషన్ వద్ద యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ మరియు సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో జూనియర్ లైన్మెన్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రం లో 2019అక్టోబర్ 2న జెయల్యం గ్రేడ్ -2గా వేలాది కార్మికులను విద్యుత్ శాఖ రీక్రూట్ మెంట్ చేసి విద్యుత్ సంస్థలో డ్యూటీలతో పాటు గ్రామ/వార్డు సచివాలయాల్లో ఇతర పనులను కూడా చేయిస్తున్నది, ఇటీవల ఐదు సంవత్సరంలో జేఎల్ఎం గ్రేడ్ 2గా సేవలందించిన వారందరిని జెయల్ఎంలుగా మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. కానీ వెంటనే దానిని రివర్స్ చేస్తూ జేఎల్ఎం గ్రేడ్ 2 గానే కొనసాగించాలని మరో ఉత్తరవ్యూలను ఇవ్వడం తుగ్లక్ పాలనను తలపిస్తుంది. ఇది చర్యలను యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు తీరేవరంగా ఖండిస్తున్నది దీనికి వ్యతిరేకంగా జేఎల్ఎం లంతా ఐక్యంగా పోరాటానికి ముందుకు రావాలని కోరుతున్నది జేఎల్ఎంల జీవితాలతో విద్యుత్ శాఖ రాష్ట్ర ప్రభుత్వం ఆటలాడుకోవటం మానుకోవాలని, ప్రాణాలు పణంగా పెట్టి రాత్రింబవళ్లు కష్టపడుతున్న జేఎల్ఎం గ్రేడ్ 2 ఉద్యోగులు అందరిని వెంటనే జేఎల్ఎంలుగా మార్చి పూర్తి జీతాలు చెల్లించాలి, రాష్ట్ర ప్రభుత్వం జేఎల్ఎం గ్రేడ్ 2గా రిక్రూట్ చేయడమే తప్పు ఆనాడే వీరికి ఫోల్డ్ టెస్ట్ మీటర్ ట్రస్టులు సైకిల్ టెస్టులు నిర్వహించి 10వ తరగతి ఐటిఐ మార్కుల ఆధారంగా రిక్రూట్ చేయడం జరిగింది. గతంలో ఈ పరీక్షలు నిర్వహించి నేరుగా జయలములుగానే రిక్రూట్ చేసేవారు కానీ 2019లో పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వకుండా జేఎల్ఎం గ్రేడ్ 2గా కొత్త డిజిగ్నేషన్ సృష్టించి వీరంతా సచివాలయ ఉద్యోగులని, గత ప్రభుత్వం తమ అనుయాయులతో గత ప్రభుత్వం ప్రచారం చేయించింది, నాడు కొన్ని యూనియన్లు చేసిన తప్పుడు ప్రచారాన్ని సిఐటియు ఖండించింది, పైగా వీరితో విద్యుత్ శాఖ పనులతో పాటు అదనంగా సచివాలయాల పనులు కూడా చేయించుకుంటున్నారు. విద్యుత్ శాఖ ఉద్యోగులుగా రిక్రూట్ చేసిన వారిని సచివాలయ ఉద్యోగులని ఎలా అంటారని, వారితో శాఖకు సంబంధం లేని పనులు ఎలా చేయించుకుంటారని ఎద్దేవ చేశారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని లేబర్ కోడ్లను ఎత్తివేయాలని దేశవ్యాప్తంగా కార్మిక వర్గం, అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు 2026 ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయి, కావున విద్యుత్ కార్మికులంతా ఈ సమ్మెలో పాల్గొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లానాయుకులు ఆర్, రాము, జె యల్ యం లు సి హెచ్, కర్ణ, బుడితి ఉమా మహేష్, మిర్తిపాటి జనార్దన్ బోగి గణేష్, బి. లక్ష్మణ్తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఆయుర్వేద వైద్య సేవలకుగాను జిల్లా కలెక్టర్‌చే డాక్టర్ హేమాక్షికి అవార్డు




**సీతానగరం, జనవరి26 (మేజర్ న్యూస్) :** ఉత్తమ ఆయుర్వేద వైద్య సేవలు అందచేసినందుకు గాను బూర్జ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ టి. హేమాక్షి కి అవార్డు వరించింది. ఈమేరకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి సోమవారం అవార్డు ప్రధానం చేశారు. సీతానగరం మండలంలో వైద్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాల ద్వారా అందజేసిన విస్తృత ఆయుర్వేద వైద్య సేవలను గుర్తించి ఆయుష్ జోన్1 ప్రాంతీయ ఉప సంచాలకులు అవార్డుకు ప్రతిపాదనలు పంపించారని డాక్టర్ హేమాక్షి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయుష్ సిబ్బంది, కుటుంబ సభ్యులు ఆమెకు అభినందలు తెలిపారు.

## సిరిమాను అధిరోహించడం పోలమాంబ కల్పించిన మహాభాగ్యం

**వారసత్వంగా జన్నిపేకాపు గిరిజన కుటుంబీకులకే సిరిమాను అధిరోహించే భాగ్యం**

**ఇద్దరి సోదరులం ఏటా ఒకరి వంతున సినిమాను అధిరోహణ**



**మక్కువ, జనవరి 26, (మేజర్ న్యూస్) :** రాష్ట్ర గిరిజన జాతరగా ఖ్యాతికెక్కిన ఉత్తరాంధ్రల ఇలవేల్పు శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో నేడు అనగా మంగళ వారంసిరిమానోత్సవ కార్యక్రమంలో సిరిమాను అధిరోహించడం మా పూర్వజన్మ సుకృతం, ఆ పోలమాంబ అమ్మవారికల్పించిన మహా భాగ్యమని పూజారి జన్నిపేట జగదీశ్వరరావు తన మనోభావాన్ని వ్యక్తం చేశారు. తమ గిరిజన కుటుంబంలో వెలసిన శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో అలనాడు మా తాత ముత్తాతల నుండి మా తండ్రి జన్నిపేకాపు జగ్గందొర మరణం తరువాత వారసులమైన తాను, నా సోదరుడు జన్మి పేకాపు రామారావే సిరిమాను అధిరోహిస్తున్నామని పూజారి జన్నిపేకాపు జగదీశ్వరరావు తెలిపారు. ఇది ఆ తల్లి పోలమాంబ అమ్మవారు మాకు కల్పించిన వరమని ఈ సందర్భంగా పూజారి తెలపడం విశేషం.! తాము ఇద్దరు సోదరులు సోదరులమైనందున ఒక ఏడాది నేను సిరిమాను అధిరోహించగా..! మరో ఏడాది నా సోదరుడు జన్నిపేకపు రామారావు సిరిమాను అధిరోహిస్తారని ఆయన తెలిపారు.

## రేపు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక గ్రీవెన్స్

**- ఎంపీడీవో గిరడపల్లి పైడితల్లి వెల్లడి**



**గరుగుబిల్లి, జనవరి 26 (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి నేతృత్వంలో బుధ వారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంనిర్వహించడం జరుగు తోందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గిరడపల్లి పైడితల్లి అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మధ్యాహ్నం రెండు గంటల నుంచి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడంతో పాటు సమస్యలను తెలుసుకుంటా రని పేర్కొన్నారు. ఈమేరకు మండల పరిధిలోని ఆయా శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించనున్న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమానికి పూర్తి సమాచారంతో హాజరుకావాలని వివరించారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమమును మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పైడితల్లి కోరారు.

## షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాలు వెంటనే చేపట్టాలి

**- ఆదివాసీ సత్యాగ్రహ యాత్రలో వక్తలు పిలుపు**



**సీతంపేట జనవరి 26 (మేజర్ న్యూస్) :** "షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం" వెంటనే చేయాలనీ ఆదివాసి నేతలు పిలుపు నిచ్చారు. సోమవారం కుసిమి జంక్షన్ నుండి సీతంపేట మీదుగా దోనుభాయ్ వరకు ఆదివాసీ సత్యాగ్రహ యాత్ర జరిపారు. మెగా డిఎస్సిలో అక్రమంగా ఏజెన్సీకి నియమించిన నాన్ ట్రైబల్ టీచర్స్ని వెనక్కి పంపించి, ఆ ఉద్యోగాలన్ని స్థానిక ఆదివాసీలతో భర్తిచేయాలి.1/70 భూ బదలాయింపు నిషేద చట్టం రద్దుకు, సుప్రీంకోర్టులో దఖలైన 1580/2023 కేసులో ఉభయ తెలుగు రాష్ట్రల ప్రభుత్వాలు వెంటనే ఇంప్లీడ్ ఫిటిషన్ వేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతాలలో ప్రతిపాదిత హైడ్రో పవర్ ప్రాజెక్టులు, బాక్సైట్ మైనింగ్ ప్రాజెక్టులన్ని వెంటనే రద్దుచేయాలి. పోలవరం నిర్వాసితుల సమస్యలు వెంటనే పరిష్కరించి, ప్రతి నిర్వాసిత కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. అసెంబ్లీ ప్రాంగణంలో టి.ఎ.సి భవనం నిర్మించి, పరిపాలన యంత్రాంగం నియమించాలి. "నాన్ షెడ్యూల్ గ్రామాలు"గా నిర్లక్ష్యం చేయబడిన ఆదివాసీ గ్రామాలను, సిఓ 9, .. 30 సిఓ. 50 ప్రకారం షెడ్యూల్ ఏరియాగా పునర్నిర్వచించి, ఐటిడిఎల పరిపాలన కిందికి తీసుకురావాలనీ ఆదివాసీ నేతలు డిమాండ్ చేశారు. ఈ యాత్ర లో రాష్ట్ర ఆదివాసీ జెఎసి కోఆర్డినేటర్ రామారావు దొర, జిల్లాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజ్, అధ్యక్షులు బి శ్రీనివాస్ రావు, మన్యం ప్రగతి చైర్మెన్ గేదెల రవి, పి.పురుషోత్తం, కాంతారావు, ఉమామహేశ్, వినోద్, రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు




**గరుగుబిల్లి జనవరి 26 (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈమేరకు పార్వతీపురం మన్యం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆర్.అన్నపూర్ణ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పలు కార్యక్రమాలకు సంబంధించి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆర్.అన్నపూర్ణను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్నతో పాటు ఇతర వ్యవసాయ శాఖ సిబ్బందిని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆర్ అన్నపూర్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ సిబ్బందితో పాటు మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న, ఆయా మండలాల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రక్తదానం శిబిరంకు విశేష స్పందన



**పాచిపెంట, జనవరి 26, మేజర్ న్యూస్ :** పాచిపెంట మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాతృభూమి సేవ సంఘం, రక్తదానం ప్రాణదానం పాచిపెంట సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం మరియు ఉచిత వైద్య శిబిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాచిపెంట సబ్ ఇన్స్పెక్టర్ లాలం అర్జున్ మాట్లాడుతూ.. యువత స్వచ్ఛందంగా రక్త దానం చేయాలని పిలుపునిచ్చారు. ఉచిత వైద్య శిబిరంలో సంగీవలసకు చెందిన అనిల్ నీరు కొండ ఆసుపత్రి సిబ్బంది పాల్గొని 200 మందికి పైగా రోగులును తనిఖీలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేసారు. రక్తదానం ద్వారా 40 మంది యువకులు స్వచ్ఛంధంగా రక్త దానం చేసారని మాతృభూమి సేవాసంఘం కార్యదర్శి ఇప్పలవలస గోపాలరావు తెలిపారు. స్వచ్ఛంద రక్తదాన శిబిరంకు ఇంతమంది యువత ముందుకు రావడం అభినందనీయం అని అన్నారు. సామాజిక సేవలో యువత ముందుండాలని గోపాలరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కటారి ఈశ్వరరావు, సిరిపురం జగదీష్, రవ్వా వెంకటేష్, గంగరాజు, సత్యం నారాయణ, మురళి, ఆర్ ఎమ్ పి వైద్యులు ప్రదీప్ (నాని) గ్రామ యువత పాల్గొని సహాయ సహకారాలు అందించారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న అధికారులు





**పాలకొండ, మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా వివిధ విభా గాలలో ఉత్తమ సేవలందిం చిన ఉద్యోగు లను, అధికా రులను గుర్తించి ప్రభుత్వం ఉత్తమ అవార్డులను అందిం చింది. సోమవారం గణ తంత్సో వాల్లో భాగంగా తహసీల్దార్ రాదాకృష్ణ మూర్తి, సిఐ ఆమిటి ప్రసాద రావు, సీతంపేట ఏరియా ఆసుపత్రి సూపరిడెంట్ బి. శ్రీనివాస రావులకు ఉత్తమ అవార్డులు అందాయి. కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ సేవల గుర్తించి ప్రోత్సాహం అందించటంలో భాగంగానే అవార్డులు అందిస్తున్నారని, దీంతో బాధ్యతలు మరింత పెరగనున్నాయన్నారు. పోలీస్ సిబ్బంది, ఆసుపత్రి, సచివాలయ సిబ్బందితో పాటు తహశీల్దారు కార్యాలయ సిబ్బంది, విఆర్వోల సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా పోలమాంబ తొలేళ్ల ఉత్సవం

**– తొలేళ్ల విత్తనాలు ధాన్యపు రాశులు వేస్తే పంటలు బాగా పండుతాయి – తొలేళ్ల విత్తనాలకు ఎగబడిన రైతులు**







**మక్కువ, జనవరి 26 (మేజర్ న్యూస్) :** శంబర శ్రీ పోలమాంబ జాతరలో తొలిరోజైన సోమవారం నాడు అమ్మవారి తొలేళ్ల ఉత్సవం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా సోమవారం రాత్రి తొలేళ్ల ఉత్సవాల్లో పాల్గొన్న వారంతా ఉపవాస దీక్షలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో ప్రత్యేక పూజలు, అలంకరణతో బాజాభజంత్రీలు మధ్య చదురు గుడి నుండి బయలుదేరిన శ్రీ పోలమాంబ అమ్మవారు, గ్రామమంతా తిరువీధి నిర్వహించుకొని రాత్రి 12 గంటల సమయానికి యాత్ర స్థానంలో గల గద్దె వద్దకు చేరుకున్నారు. అనంతరం తొలేళ్ల ఉత్సవం నిర్వహించేందుకు ఉపవాస దీక్షలో ఉన్న గ్రామస్తులు నాగలి పూజకి ఇరువైపులా కాడెద్దుల వలే నిల్చున్నారు. ఉపవాసంలో ఉన్న ఒక వ్యక్తి ఆ పూజ పైకెక్కి.., అమ్మవారి గుడి నుండి తెచ్చిన వరి విత్తనాలు అమ్మ వారికి నమస్కరిస్తూ, గ్రామంలో పాడి పంటలతో సిరి, సంపదలతో వర్ధిల్లాలని, రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. తదుపరి ఆ విత్తనాలను గ్రామస్తులంతా తీసుకొని వారి ఇండ్లలో గల ధాన్యం రాశుల్లో కలుపుకున్నారు.

ఇలా అమ్మవారి నుంచి తెచ్చిన విత్తనాలు తమ తమ ధాన్యంపు రాశిలో కలుపుకొని పొలములో చల్లితే పంటలు బాగా పండుతాయని గ్రామస్తుల నమ్మకం.

## ఘనంగా జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**సీతానగరం (మేజర్ న్యూస్) :** మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యాసంస్థలలో, పాఠశాలల్లో, సచివాలయాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ప్రసన్న కుమార్, డిప్యూటీ తహశీల్దార్ అల్లువాడ ఉమామహేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలన అధికారి అధికారి వెంకటరావు జెండాను ఎగురవేయగా, ఎంపీపీ బలగ రవణమ్మ, జెడ్పీటీసీ మామిడి బాబ్జిలు డిప్యూటీఎంపీడీఓలు కుమార్ వర్మ ,శివప్రసాద్లు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ లక్ష్మణరావు, ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్ లో సీఐ పద్మావతిలు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో వైద్యులు ఉషారాణి, పావని, శ్రీకాంత్ , హేమాక్షి, పశు వైద్య కార్యాలయంలో ఏడి శ్రీనివాసరావు, డాక్టర్ రామారావు, సీతానగరం విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ పోల శశిభూషణరావు, వెలుగు కార్యాలయంలో ఏపిఎం భారతిలు పతాకావిష్కరణ చేశారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ దాలినాయుడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ ఎం ఇళ్లా ప్రసన్న లక్ష్మి, నిడగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ప్రసాదపాత్రుడు, గాదెలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం మూడడ్ల శంకరరావులు పతాకావిష్కరణ చేశారు. జోగంపేట కేజీబీవీలో ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఏపీ అంబేద్కర్ గురుకులంలో ప్రిన్సిపాల్ రాజారావు, కె ఈశ్వరరావు,ప్రతిభా పాఠశాలలో ప్రిన్సిపాల్ ధర్మరాపాఠశాలలో మరిపివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం విజయలక్ష్మి, పోలేటి తవిటినాయుడు, మరిపివలస ఎస్సీ బాలికల వసతిగృహంలో వార్డెన్ జి వి ఆర్ఎస్ గౌరీశ్వరిలు పతాక ఆవిష్కరణ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనూ, ప్రాథమిక పాఠశాలలోనూ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఆసుపత్రి సేవలును మరింత అభివృద్ధి చేస్తా : అవార్డు గ్రహీత శ్రీనివాసరావు




**సీతంపేట మేజర్ న్యూస్ జనవరి 26 :** గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా వివిధ విభాగాలలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులను, అధికారులను గుర్తించి ప్రభుత్వం ఉత్తమ అవార్డులను అందించింది. సోమవారం సీతంపేట ఏరియా ఆసుపత్రి సూపరిడెంట్ బి. శ్రీనివాసరావు లకు ఉత్తమ అవార్డు అందింది. కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి చేతులమీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతమాట్లాడుతూ సేవల గుర్తించి ప్రోత్సాహం అందించటంలో భాగంగానే అవార్డులు అందిస్తున్నారని, దీంతో బాధ్యతలు మరింత పెరగనున్నాయన్నారు. సీతంపేట ఆసుపత్రి వైద్యాధికారు, సిబ్బంది అభినందనలు తెలిపారు. అలగే ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఐ.పవన్, చంద్ర శేఖర్, సంధ్యారాణి, రమణమ్మ

## గులి చోడి పద్ధతి సాగులో రెట్టింపు దిగుబడులు



**పాచిపెంట, జనవరి 26, మేజర్ న్యూస్ :** సాధారణ పద్ధతిలో చోడి పంట సాగు చేయడం కంటే గులి పద్ధతిలో సాగు చేస్తే రెట్టింపు దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయ అధికారి కే.తిరుపతి రావు అన్నారు. మండలంలో విశ్వనాథపురం గ్రామంలో ఐసిఆర్పి కుమార్ ఆధ్వర్యంలో యువరైతు రౌతు హర్షద్ 30 సెంట్లులో గుళి చోడి పద్ధతిలో నాట్లు వేసిన కార్యక్రమంలో పాల్గొంటూ గులిచోడి పద్ధతి అతి సులువైనదని, నాట్లు వేయడం కూడా చాలా సులువు అని సాధారణ నాట్లు కంటే త్వరగా నాట్లు పూర్తవుతాయని తెలిపారు. గులిచోడి పద్ధతి : ఈ పద్ధతిలో ఎత్తైన మెత్తటి నారు మడిని తయారు చేసుకొని ఎకరానికి అరకేజీ చోడి విత్తనాలను పలుచగా విత్తుకుని ప్రధాన పొలంలో. 15 నుండి 18 రోజుల వయసున్న నారు నారు శుద్ధి చేసుకుని అనంతరం అడుగున్నర దూరంలో నాటుకోవాలని తెలిపారు. నాటిన 25 రోజులకు మరియు 40 రోజులకు ఒక తేలికైన దుంగను పంట పై లాగి కణజాలాలపై ఒత్తిడిని పెంచాలని, కలుపు లేకుండా రెండుసార్లు గొప్పు తవ్వుకోవాలని, ఎరువులు వెయ్యని వాళ్లు ఘన జీవామృతం ఎకరానికి 200 కిలోలు వేసి ఒక్కోసారి 200 లీటర్ల ద్రవ జీవామృతాన్ని 20, 40, మరియు 60 రోజులకు ఒకసారి పారించాలని తెలిపారు. రైతు హర్షద్ పూర్తిగా ప్రకృతి సేద్య పద్ధతుల ద్వారా పలు రకాల పంటలను పండిస్తున్నారని రైతులు ఒకసారి ఈ క్షేత్రాన్ని చూస్తే చాలా విషయాలు తెలుసుకోవచ్చు అని తెలిపారు. అనంతరం వరి పంట నమూనా, నువ్వులు మరియు అపరాలు ఆర్డిఎస్ మోడల్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అశ్విని, లావణ్య, మోడల్ మేకర్ రాంబాబు మరియు ప్రకృతి సేద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**- ఆకట్టుకున్న 77 ఆకృతిలో మానవహారం**



**పోలాకి, జనవరి 26, మేజర్‌న్యూస్:** ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగం కావడం గర్వకారణం అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోడూరు ప్రధానోపాధ్యాయులు జి.శాంతి అన్నారు. 77 వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరంలో జాతీయ పతాకాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి డెబ్బై ఏడు వసంతాలు పూర్తి అయిన నేపథ్యంలో 77ఆకృతి లో విద్యార్థులు మానవహారంగా ఏర్పడి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ చింతాడ గున్నమ్మ మాట్లాడుతూ విద్యార్థులు భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాలు ఉపయోగించుకొని తాము ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయి కి ఎదిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు పైల మల్లేశ్వర రావు, చింతాడ ఉమామహేశ్వర రావు,కరుకోల దుష్యంత రావు, కిల్లి లక్ష్మణ రావు లు మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుండియే పిల్లలు హక్కులు, బాధ్యతలు పట్ల అవగాహన పెంచుకొని రాజ్యాంగ స్ఫూర్తిని పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థులు జాతీయ సమైక్యత,రాజ్యాంగ విలువలు ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.శాంతి,విద్యా కమిటీ చైర్మన్ చింతాడ గున్నమ్మ, గ్రామ పెద్దలు పైల మల్లేశ్వర రావు, కరుకోల ధుష్యంత రావు, చింతాడ ఉమా మహేశ్వర రావు, కిల్లి లక్ష్మణ రావు, పొట్నూరు సంధ్యా రాణి, ఉపాధ్యాయులు చింతాడ లక్ష్మణరావు, మోహిని, వెంకటరమణ, నారాయణరావు ,శ్రీహరి రావు, శాంతి, హేమలత ,జగన్ , బాడాన రాజు, వేణుగోపాలరావు, రాజేశ్వరరావు, రఫీ ,కళావతి, డోల వసంత రావు, తమరాపు రాంబాబు, సూర్య కుమారి, రమణమ్మ,గణేష్,ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లండి

**- ఎమ్మెల్యే ఎంఈఆర్ కు వినతిపత్రం అందించిన రాష్ట్ర యూనియన్ ప్రతినిధులు**



**రణస్థలం, జనవరి 26, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావుని సహకార సంఘాల ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. జి ఓ 36 అమలు చేయాలని, వేతన సవరణ చేయాలని, ఉద్యోగ వయో పరిమితి పెంచాలని వంటి అంశాలను ఎమ్మెల్యే ఎన్ఈఆర్ కి వినతిపత్రం అందజేశారు.

## విక్టరీలో 77 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పాతపట్నం, జనవరి 26, మేజర్‌న్యూస్:** విక్టరీ పాఠశాలలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ శంకర నారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జాతీయ నాయకుల త్యాగాలను కొనియాడారు. డైరెక్టర్ అప్పారావు గారు మాట్లాడుతూ, జీవితం లో ఎదగడానికి చదువు ముఖ్యమని, ఎన్ని ఉన్నా ఆరోగ్య సంపద అవసరం అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ తో ఉండాలని,అందుకు పునాది చిన్నతనంలో వేసుకోవాలని డైరెక్టర్ తారకేశ్వర రావు అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. చిన్నారుల జాతీయ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్ విన్యాసాలు చూపరులకు గగుర్పాటు కలిగించాయి. ఈ వేడుకలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దూకులపాడులో గణతంత్ర దినోత్సవ వేడుకలు..



నరసన్నపేట జనవరి 26 మేజర్ న్యూస్: నరసన్నపేట మండలం దూకులపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, భారత రాజ్యాంగ దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు పిరమిడ్స్ ఆకారంలో సాహసోపేతమైన సమైక్య స్ఫూర్తిని రగిలించారు. దేశభక్తి గీతాలతో, ఉపన్యాసాలతో అందరిని మంత్రముగ్ధులను చేసిరి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లు అసిరి నాయుడు, గ్రామ పెద్దలు అల్లు అప్పన్న, చంద్ర రావు, సత్యం, విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు, విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వేచ్ఛ,సమానత్వాన్ని పంచిన భారత రాజ్యాంగం

– డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.లత

నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్సిసి విద్యార్థుల గౌరవ వందనాలు స్వీకరించిన ప్రిన్సిపల్ పెద్దాడ లత జాతీయ జెండాని ఆవిష్కరించారు. భారత పౌరులందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సాబ్రాతృత్వం అనే పునాదులపై నిర్మించిన రాజ్యాంగం దేశ ప్రజలందరికీ సమాన హక్కుల ప్రసాదించిందని అన్నారు. గత సంవత్సరకాలంలో కళాశాల సాధించిన ప్రగతి, రాబోయే విద్యా సంవత్సరంలో సాధించవలసిన లక్ష్యాలను ఆశయాలను విద్యార్థులకు ప్రిన్సిపల్ వివరించారు. వైస్ ప్రిన్సిపల్ శాంతిహెప్ 77 గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తూ, భారతదేశం ప్రగతి పథంలో పయనిస్తుందని అన్నారు. ఎన్సిసి కెప్టెన్ జి. రవికుమార్ మాట్లాడుతూ భారతదేశం విద్య,



వైజ్ఞానిక రంగాలలో అభివృద్ధి చెందుతూ, పేదరికన్ని రూపుమాపుతూ అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో చేరిందని అన్నారు. అనంతరము వివిధ పోటీల్లో ప్రజల చాటిన విద్యార్థులకు బహుమతుల అందజేశారు. అధ్యాపకులు పి అన్నాజీ రావు, త్రినాధరావు, నాగరాజు, ఢిల్లీ శ్వరరావు, శ్రీవిద్య, పూజా, కృష్ణవేణి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం అయినది



**అచ్చుతాపురం, జనవరి 26, మేజర్‌న్యూస్:** సోమవారం25 జనవరి 2026 అచ్యుతాపురం సిఐ మరియు ఎస్ఐ కి వచ్చిన సమాచారం మేరకు అచ్యుతాపురం ఎస్ఐ సుధాకర్ మరియు సిబ్బంది కలసి తేదీ 25 జనవరి 2026 మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో అచ్యుతాపురం మండలం వెదురువాడ గ్రామంలో ఉన్న సాయి ప్రియ లేఔట్ నందు పై ఫోటోలో నలుగురు వ్యక్తులు గంజాయి త్రాగుటకు అలవాటు పడి గంజాయి త్రాగడానికి వారి వద్ద సిద్ధంగా ఉంచిన గంజాయితో పోలీసువారికి పట్టుబడగా వారిని విచారించగా చందక గోపి తండ్రి రామకోటి, 21 సంవత్సరాలు, చాకలిపేట అచ్యుతాపురం ఈ వ్యక్తి గతంలో రెండు గంజాయి కేసులలో అరెస్టయినాడు మరియు రెండు దొంగతనం కేసులలో అరెస్టు అయినాడు. ప్రస్తుతం ఈయనకి ఇది ఐదవ కేసు. చందా దాసు, తండ్రి వెంకట అప్పారావు 22 సంవత్సరాలు పూడి ఆర్ అండ్ ఆర్ కాలనీ, అచ్యుతాపురం ఇతనిపై రెండు దొంగతనం కేసులు ఒక గంజాయి కేసు కలదు. గంట్యాడ దినేష్ తండ్రి కన్నారావు, 20 సంవత్సరాలు పూడి ఆర్ అండ్ ఆర్ కాలనీ అచ్చుతాపురం, ఈ వ్యక్తిపై ఒక దొంగతనం కేసు ఒక కొట్లాట కేసు ,ఒక గంజాయి కేసు కలదు నేల్ల నవీన్ తండ్రి తోటరాజు 26 సంవత్సరాలు పూడి ఆర్ అండ్ ఆర్ కాలనీ అచ్యుతాపురం ఇతను పై గతంలో ఒక కొట్లాట కేసు ఉన్నది ప్రస్తుతము ఈ గంజాయి కేసు రెండవది. అచ్చుతాపురం మండలంలో అనేకమంది యువకులు గంజాయి త్రాగడానికి అలవాటు పడినా, వారి వద్ద గంజాయి కలిగి ఉన్న వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపబడతారు మరియుషీట్ ఓపెన్ చేయబడుతుంది. కావున యువకులు అందరూ గమనించి ఎవరైనా గంజాయి త్రాగిన గంజాయి త్రాగడానికి వారి వద్ద గంజాయి కలిగి ఉన్న వారిపై కేసులు నమోదు చేసి వారి పైన కఠిన చర్యలు తీసుకోబడతాయి. కావున ప్రతి ఒక్కరూ గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, లేనియెడల కఠిన చర్యలు తీసుకోబడతాయని అచ్యుతాపురం పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వారు హెచ్చరిక చేశారు

## నేడు పాటిపల్లి సచివాలయంలో ఇళ్ల పట్టాల పై విచారణ

**మునగపాక, జనవరి 26, మేజర్‌న్యూస్:** మండలంలో పాటిపల్లి,మంగలవరపుపేట,గ్రామ ప్రజలకు గతంలో బిసి కాలనీలో మూడు సెంట్లు పట్టా ఇవ్వడం జరిగింది కొన్ని అనివార్య కారణాలవల్ల పట్టాలు రద్దు అవ్వడం జరిగింది.మన కూటమి నాయకులు కృషి వల్ల అవి ఇప్పుడ మరల ఇప్పుడు వాటికోసం. మన శాసన సభ్యులు అయినటువంటి సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు. మంగళవారం 27 తేదీన మన పాటిపల్లి సచివాలయం వద్దకు మండల తహసిల్దార్ పి సత్యనారాయణ, రీసర్వేడిటీ భరత్ , గ్రామ రెవెన్యూ అధికారి సముద్రం, వస్తున్నారని గ్రామ జనసేన పార్టీ నాయకుడు ఆడారి గోవిందరావు తెలిపారు కావున అప్పుడు ఎవరైతే పట్టాలు వచ్చి క్యాన్సిల్ అయిపోవడం గాని లేదంటే అక్కడ ఇల్లు కట్టుకొని కరెంట్ బిల్లు గాని ఇంటి పన్ను రసీదు గాని ఉన్న. ఆ రసీదు తీసుకోని వెల్లి మునగపాక కరెంటు ఆఫీస్ కి వెళ్తే వాళ్ళు ఒక రసీదు ఇస్తారు. అప్పుడు ఆ రసీదు పట్టుకొని మన పాటిపల్లి సచివాలయం వద్దకు వస్తే వీళ్లు ముటేషన్ చేయించుకుంటారు. అప్పుడు మరల వాళ్ళకి కొత్తగా మూడు సెంట్లు పట్టా మన ప్రభుత్వం వారు జారీ చేయుటకు సిద్ధమవుతున్నారు కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని కోరుకుంటున్నాను

# శ్రీభవాని విద్యానికేతన్‌లో ఉత్సాహంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### – రాజ్యాంగ విలువలపై విద్యార్థుల్లో అవగాహన



**అచ్చుతాపురం, జనవరి 26, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీకగా నిలిచే గణతంత్ర దినోత్సవాన్ని అచ్యుతాపురం మండల కేంద్రంలోని శ్రీ భవాని విద్యానికేతన్ సీబీఎస్ఈ పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన వేడుకలు దేశభక్తి నినాదాలు, స్ఫూర్తిదాయక ప్రసంగాలతో ఉత్సాహంగా కొనసాగాయి.ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు కూండ్రపు మూర్తి ప్రసాద్, కరస్పాండెంట్ కూండ్రపు సంతోష్ కుమార్, డైరెక్టర్ శ్రీలత మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులు, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి మూల్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వతంత్ర భారత నిర్మాణంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషించిందని, దేశ అభివృద్ధిలో యువత బాధ్యత అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించడంతో పాటు ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చదువుతో పాటు విలువల ఆధారిత విద్యను అందిస్తూ సమాజానికి బాధ్యతాయుత పౌరులను తీర్చిదిద్దడమే పాఠశాల లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు పాఠశాల ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు.గణతంత్ర దినోత్సవం ప్రతి పౌరునిలో రాజ్యాంగంపై గౌరవాన్ని మరింత పెంపొందించేలా ఉండాలని, ఆ విలువలను జీవితంలో ఆచరించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎందరో అమరవీరుల త్యాగం ఈ గణతంత్ర దినోత్సవం

### – వైసిపి సీనియర్ నాయకులు పిన్నింటి సాయికుమార్



**రణస్థలం, జనవరి 26, మేజర్‌న్యూస్:** రణస్థలం మండల ప్రజా పరిషత్ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు ఎంపీపీ ప్రతినిధి పిన్నింటి సాయికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంగా మనకి స్వాతంత్రం వచ్చింది. అందులో భాగంగా 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చింది ఆరోజునే గణతంత్ర దినోత్సవం గా మనం దేశమంతా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రణస్థలం ఎంపీడీవో ఈశ్వరరావు ఎంఈఓ త్రినాధరావు,ఈఓ పిఆర్డి ప్రసాద్, ఏపీఎం ,సర్పంచ్ తాతారావు,ఎంపీటీసీలు పచ్చిగోళ్ళ సాయిరాం, ఉప్పాడ అప్పన్న ,కరిమజ్జి రమణ, మజ్జి రమేష్, మహంతి జోగు నాయుడు, రెడ్డి శ్రీనివాసరావు, లంక పాపారావు సోషల్ మీడియా కన్వీనర్ రమణ, కాంట్రాక్టర్ కిల్లరి సన్యాసినాయుడు,సన్నేన రమణ,లూకలాపు దుర్గారావు,మండల ప్రజా పరిషత్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### : సిఐటియు



**అచ్చుతాపురం, జనవరి 26, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం సిఐటియు సమన్వయ కమిటీ కమిటీ సమావేశం కే సోమునాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగులను కట్టు బానిసలుగా చేసే లేబర్ కోడ్ లు21 -11 -2025 తేదీ నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు రద్దు అయ్యాయి కేరళ రాష్ట్రం ఒకటే కొత్త లేబర్ కోడ్ లు అమలుకు నిరాకరించింది బీహార్ ఎన్నికల్లో నెగ్గిన వారానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్ లు అమలు తెచ్చింది దీంతోపాటు విద్యుత్తు సవరణ బిల్లు, విత్తనాల సవరణ బిల్లు , ఈబడ్జెట్ సమావేశాలు లో ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వం రంగశీసిద్ధం చేసిందని రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు అఖిలపక్ష ట్రేడ్ యూనియన్సు ,సంయుక్త కిసాన్ మోర్చా 520 సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయని ఈ సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ఒత్తిడితోనే పాలకవర్గం లేబర్ కోడ్స్ అమలులో తెచ్చిందని కార్మికవర్గాన్ని మరింతగా దోచుకోవడానికి ఇప్పుడున్న కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నాయని కార్మిక వర్గానికి ఇప్పుడున్న హక్కులను కూడా తొలగించింది మన రాష్ట్రంలో 8 గంటల పనిని 12 గంటలు పెంచింది ,రాత్రి సమయంలో మహిళలు పనిచేయాలని క్యాబినెట్ నిర్ణయించిందని కనుక కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్మికులు ,రైతాంగం విస్తృతంగా కదలి లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా కార్మికులు పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము, సిఐటియు నాయకులు రమణ, ముఠా కార్మిక సంఘం నాయకులు లాలం సత్యనారాయణ ,రెడ్డి నాయుడు ,మోటార్ యూనియన్ నాయకులు యు రామకృష్ణ, ఆశ యూనియన్ నాయకులు డి సరోజిని మంగమ్మ పంచాయతీ కార్మికుల నాయకులు పి నాగమణి ఏ నాగేశ్వరరావు, ఆటో యూనియన్ నాయకులు కే రాము , వి ఓఈ సంఘం నాయకులు కర్రి కుమారి, ఎస్ ఈ జెడ్ కార్మికులు ప్రసాదు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కులని కాపాడాలి

### – ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



టెక్కలి మేజర్ న్యూస్:26 రాజ్యాంగ హక్కులను కాపాడాలని బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ అన్నారు. మండలంలోని స్థానిక తొలిసురుపల్లి రహదారిలో ఉన్న బిజెపి కార్యాలయ ఆవరణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా బిజెపి నాయకులు తో కలిసి జాతీయ జెండాను రాంజీ చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ నాయకులు చేసిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ మన అడుగులు ముందుకు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు నడుపూరి లక్ష్మీనారాయణ,స్టేట్ కౌన్సిలర్ నెంబర్ జన్నీ పరమేశ్వరరావు, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజకుమార్, సీనియర్ నాయకులు ధూపాన కామేశ్వర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు గుణ మీనా కుమార్,ఉపాధ్యక్షులు పిట్ట రామ్ మోహన్ రావు, ఆకులు ప్రకాష్, ఒడిస బాబూరావు, కూన మల్లేశ్వర రావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం అందించిన చట్టసభే ప్రజాస్వామ్యానికి గుండెకాయ

### : స్పీకర్ అయ్యన్నపాత్రుడులి



**నర్సీపట్నం, జనవరి 26, మేజర్‌న్యూస్:** గణతంత్ర రాజ్యానికి మూలం ప్రజలేనని, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులు వారి ఆకాంక్షలకు అనుగుణంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు పిలుపునిచ్చారు. చట్టసభలు ప్రజాస్వామ్యానికి గుండెకాయ వంటివని, ఇక్కడ జరిగే చర్చలు, సంప్రదింపుల ద్వారానే దేశానికి అవసరమైన చట్టాలు రూపుదిద్దుకుంటాయని ఆయన వివరించారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రాష్ట్ర అసెంబ్లీ భవనం వద్ద జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన అనంతరం మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, చట్టసభల గౌరవాన్ని పెంచుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన బాధ్యత శాసన సభ్యులపై ఉందని తెలిపారు. సమగ్ర అభివృద్ధి, సామాజిక సామరస్యం, ప్రజల ఐక్యతతో బలమైన, స్వయం సమృద్ధి కలిగిన, సుభిక్షమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఉద్యోగి రాజ్యాంగానికి అనుగుణంగా నడుచుకుని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల దాకా సమర్థవంతంగా చేర్చే బాధ్యతను నిర్వర్తించాలని, అప్పుడు మాత్రమే రాష్ట్రం నిర్దేశించిన లక్ష్యాలను సాధించగలమని అన్నారు. ఈ మధ్య లక్నోలో జరిగిన 86వ అఖిల భారత స్పీకర్ల సదస్సులో పాల్గొని మూడు ప్రధాన అంశాలను ప్రస్తావించినట్లు అయ్యన్నపాత్రుడు గారు తెలిపారు. శాసనసభలు ప్రతి సంవత్సరం కనీసం 60 రోజులు పని చేయాలని, శాసన సభ్యులకు "నో వర్క్ -- నో పే" విధానం ఉండాలని, అలాగే తీరు మార్చుకోని సభ్యులపై ప్రజలకు "రైట్ టు రీకాల్" హక్కు కల్పించాలని ప్రతిపాదించినట్లు ఆయన వెల్లడించారు. గత ఏడాది తిరుపతిలో నిర్వహించిన తొలి జాతీయ మహిళా సాధికార సదస్సు విజయవంతంగా సాగిందని, మహిళా సాధికారతను మరింత విస్తరించడానికి అవసరమైన తీర్మానాలు ఆమోదించబడ్డాయని తెలిపారు. ఇటీవల బార్బడోస్?లో జరిగిన 88వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సదస్సులో "ప్రజాస్వామ్యానికి ఊతమివ్వడానికి వ్యవస్థలను బలోపేతం చేయడం" అనే అంశంపై ప్రసంగించానని, లండన్‌లో హౌస్ ఆఫ్ కామన్స్ మరియు హౌస్ ఆఫ్ లార్డ్స్ సభాధ్యక్షులను కలసి వ్యవస్థల పనితీరుపై చర్చించానని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం డీఎస్సీ (ఙూజ) ద్వారా పెద్ద ఎత్తున ఉపాధ్యాయ నియామకాలను విజయవంతంగా పూర్తి చేసిందని గుర్తుచేశారు. శాసనసభ ప్రాంగణంలో నిర్వహించిన 'మాక్ అసెంబ్లీ' ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను దేశం మొత్తానికి పరిచయం చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. ఇకపై రాష్ట్రంలో శాసన సభలు జరిగే సమయంలో ఉన్నత, కళాశాల విద్యార్థులను సందర్శకులుగా అనుమతించి, శాసన సభ్యుల పనితీరును అంచనా వేసే అవకాశం వారికి కల్పిస్తామన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం వేగంగా కొనసాగుతోందని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే పోలవరం ప్రాజెక్టు త్వరలో పూర్తికానుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సభాపతి కె. రఘురామకృష్ణ రాజు, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఎస్. ప్రసన్నకుమార్, అసెంబ్లీ ఉప కార్యదర్శి రాజ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1 నుంచి బోర్లు మరమ్మత్తులు..ఎంపీడీవో ప్రేమ్ సాగర్



**డుంబ్రిగుడ, జనవరి 26, మేజర్‌న్యూస్:** రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని మండల అభివృద్ధి శాఖ అధికారి ప్రేమ్ సాగర్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో పెట్టి మండల వ్యాప్తంగా ప్రతి పంచాయితీ, ప్రతి గ్రామంలో ఎటువంటి మంచినీటి సమస్య లేకుండా ఉండేందుకు ఫిబ్రవరి 1 నుంచి మార్చి 15 వరకు మరమ్మతులకు గురైన బోర్లను మరమ్మత్తులు చేస్తున్నమన్నారు. ఈ విషయాన్ని ప్రతి గ్రామ గిరిజనులు దృష్టిలో పెట్టుకొని ఆయా గ్రామాల్లో మరమత్తుకు గురైన బోర్లు ఉంటే తక్షణమే ఎంపీడీవో కార్యాలయానికి సమాచారం అందించినట్లయితే బోర్లు మరమ్మత్తులు చేస్తామన్నారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో మరమ్మత్తులు గురైన బోర్లను వచ్చే నెల ఫిబ్రవరి 1 నుంచి మార్చి 45 వరకు పాడైన బోర్లను మంచినీరు అందించేందుకు మరమ్మత్తులు చేస్తున్నామని ఎంపీడీవో ప్రేమ్ సాగర్ అన్నారు. ఈ అవకాశాన్ని మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామాల గిరిజనులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## బాలల హక్కుల సాధనే భారత రాజ్యాంగం

**– గిరి బాల నేస్తం జిల్లా కన్వీనర్ వి.వి.జయ**



**అరకులోయ, జనవరి 26, మేజర్‌న్యూస్:** బాలల హక్కుల సాధనే భారత రాజ్యాంగమని గిరి బాల నేస్తం అల్లూరి సీతారామరాజు జిల్లా కన్వీనర్ వి.వి.జయ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా లో గిరి బాల నేస్తం ఆధ్వర్యంలో ఆసరా చారిటబుల్ సొసైటీ సహకారంతో నిర్వహిస్తున్న 14 క్రియేటివ్ లెర్నింగ్ సెంటర్లలో గిరి బాల నేస్తం క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వి.వి. జయ మాట్లాడుతూ బాలల హక్కుల సాధనే భారత రాజ్యాంగ లక్ష్యమన్నారు. భారత రాజ్యాంగం అత్యున్నత విలువలతో కూడుకున్నదని,కుల,మత, భాష,లింగ,ప్రాంత,జాతి మొదలైన తారతమ్యాలు లేకుండా అందరూ సమానమేనని రాజ్యాంగం పునరుద్ఘటించిందని ఆమె తెలిపారు. స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతత్వం, సమన్యాయం, సమవకాశాలు లౌకికవాదం సమగ్ర తదితర అంశాలకు ప్రాధాన్యం ఇవ్వటమే కాకుండా ఆచరించేలా రూపొందించబడిందన్నారు. రాజ్యాంగం నేటి బాలల్లో చిన్నప్పటినుంచే రాజ్యాంగ విలువలు పెంపొందించడానికి ప్రజలంతా ఒక్కటే అనే భావన కల్పించడానికి అందరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు చేపట్టి జెండాలను ఎగురవేసి పిల్లల వేషధారణలతో ఆటలు క్విజ్ పోటీలు నిర్వహించి గ్రామస్తులతో బహుమతులు ప్రధానం చేసినట్టు వి.వి.జయ తెలిపారు. ఈ కార్యక్రమంలో 14 గ్రామాల్లో క్రియేటివ్ లెర్నింగ్ టీచర్స్ పాల్గొన్నారు.

# ఉత్తమ తహశీల్దార్ త్రివేణి



**డుంబ్రిగుడ, జనవరి 26, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవ వేడుకలు భాగంగా స్థానిక మండల తాసిల్దార్ త్రివేణికు ఉత్తమ తాసిల్దార్ గా అవార్డు లభించింది. ఈ సందర్భంగా అల్లూరు జిల్లా పార్టీల కేంద్రంలో సోమవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ఆమె అవార్డులు అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న స్థానిక తాసిల్దార్ కు రేవని సిబ్బంది మండల ప్రజలు హర్షం చేస్తూ అభినందించారు.

## పూల మొక్కలతో మెయిన్ రోడ్డు డివైడర్ అభివృద్ధి

**– పెదలబుడు సర్పంచ్ దాసు బాబు**



**అరకులోయ, జనవరి 26, మేజర్‌న్యూస్:** అరకలోయ పర్యాటక కేంద్రం ప్రధాన రహదారిలోని డివైడర్ మధ్య వివిధ రకాల మేలు జాతి పూల మొక్కలను నాటి చూపరులను ఆకట్టుకునేలా పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబు చర్యలు చేపట్టారు. స్థానిక మెయిన్ రోడ్డుకి మధ్య ఉన్న డివైడర్లలో వివిధ రకాల పూల మొక్కలను వేసేందుకు ప్రణాళికలను రూపొందించారు. గతంలో ఇదే డివైడర్ మధ్య లో నీడ నిచ్చే మొక్కలను నాటి అభివృద్ధికి సర్పంచ్ దాసుబాబు నడుంబిగించారు. నేడు అదే డివైడర్ మధ్య వివిధ రకాల పూల మొక్కలను నాటి పర్యాటకలను,స్థానికలను ఆకట్టుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెట్టెలి. దాసుబాబు విలేకరులతో మాట్లాడుతూ ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకునేలా, అరకులోయను మరింత అందంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రధాన రహదారిలో ఉన్న డివైడర్ మధ్యలో పూల మొక్కలను వేయనున్నట్లు తెలిపారు. క్రమ పద్ధతిలో రంగురంగుల పూల మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కాగా అరకులోయ ప్రధాన రహదారి డివైడర్ మధ్యలో గతంలో వేసిన మొక్కలను క్రమ పద్ధతిలో ఎదిగేలా కార్మికులతో పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో పిఆర్ డి,వార్డు సభ్యులు త్రినాథ్, టిడిపి నాయకుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ ప్రైమరీ స్కూలుకు ఎస్ హెచ్ వి ఆర్ అవారు



**జలుమూరు, జనవరి 26, మేజర్‌న్యూస్:** మండలంలోని మోడల్ ప్రైమరీ స్కూలుకు 77వ దినోత్సవ గణతంత్ర దినోత్సవం సందర్భముగా 2025కు ఎస్ హెచ్ వి ఆర్ గా అవార్డును స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి శ్రీనివాస్ ఐఏఎస్ చేతులమీదుగా మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇప్పిలి మాధవరావు, ఉపాధ్యాయులు మెండ రామారావులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**డుంబ్రిగుడ, జనవరి 26, మేజర్‌న్యూస్:** మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. కంద్రం ఎంపీయుపి పాఠశాలలో ఎంఈఓ 2జి గిన్ను జాతీయ జెండాను ఆవిష్కరించగా, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ త్రివేణి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్, గవర్నమెంట్ హైస్కూల్లో ప్రధాన ఉపాధ్యాయుడు కృష్ణారావు తోపాటు పలు పాఠశాలలో ఏర్పాటుశాల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి ఈశ్వరి, జెడ్పిటిసి సిహెచ్ జానికమ్మ, వైస్ ఎంపీపీ ఎస్ ఆనంద్, సర్పంచ్ టి వెంకట్రావు ఎంపీటీసీ ఎం గీత, ఉపాధ్యాయులు పడాల్, కే సంజీవరావు, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారులకు ప్రశంస పత్రాలు



**అరకులోయ, జనవరి 26, మేజర్‌న్యూస్:** విశిష్ట సేవలందించిన వివిధ ప్రభుత్వశాఖల అధికారులు ప్రశంస పత్రాలు అందుకున్నారు. భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ అధికారులకు ప్రశంస పత్రాలను అందజేసి వారిని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ అభినందించారు. జిల్లా కేంద్రం పాడేరులో ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న వైద్యాధికారులు లగుడు. రాము, ఎం.నీలవేణిదేవి, పి. సాంబయ్య, అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి,అల్లూరి జిల్లా ఉద్యానవనశాఖ అధికారి, అరకులోయ మండల ప్రత్యేక అధికారి బాలకర్ణ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు,పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు కాఫీ ఏడి లకే.బొంజుబాబు ఉన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలందుకున్న ఉత్తమ అధికారులకు ఆయా శాఖల సిబ్బంది,గిరిజన ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణిశ్రీ పూజ, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్ధర్, తెలుగుదేశం, జనసేన పార్టీల సీనియర్ నాయకులు బొర్రా. నాగరాజు, వంపురి గంగులయ్య, పలు శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా జిల్లా సోషల్ మీడియా వింగ్ కార్యనిర్వాహకుడుగా సతీష్



కోటబొమ్మాళి, జనవరి 26, మేజర్ న్యూస్: వైఎస్ఆర్సిపి జిల్లా సోషల్ మీడియా వింగ్ కార్యనిర్వాహక సభ్యుడుగా కురుదు పంచాయతీ పాకివలస గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ కార్యకర్త బలివాడ సతీష్‌కుమారును నీయమిస్తూ వైకాపా అధిష్టానం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. తనపై నమ్మకంతో ఇంతపెద్ద భాధ్యతను అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డికి, వైకాపా జిల్లా అద్యక్షులు ధర్మాన క్రిష్ణదాస్, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జీ పేరాడ తిలక్?లకు రణపడి ఉంటానని, పార్టీ గెలుపుకోసం తన వంతుసహాయసహకారాలు అందిస్తానని సతీష్‌కుమార్ తెలిపారు. సతీష్‌కుమార్ ఎంపికపట్ల మండల వైకాపా నాయకులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- రెపరెపలాడిన మువ్వన్నెల పతాకం - ఎంపీడీవో ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేత - గౌరవ వందనం స్వీకరించిన ప్రజాప్రతినిధులు**



**దేవరాపల్లి, జనవరి 26, మేజర్‌న్యూస్:** మండలంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లోనూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పి. లక్ష్మీదేవి, డిప్యూటీ తహసీల్దార్ కె. అప్పారావు, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ వి. సత్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ఎం.వి సువర్ణరాజు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారిణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్.ఉమ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెనుగుపూడి గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎస్,విక్టర్ పాల్, బేతపూడి కేజీబీవీలో ఉపాధ్యాయ సిబ్బంది దేవరాపల్లి సచివాలయం -1లో పంచాయతీ ఈవో అనంత ఉమా దేవి జాతీయ జెండాను ఎగరవేశారు. సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ తదితరులు గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకల్లో భాగంగా భారత రాజ్యాంగం- గణతంత్ర దినోత్సవం విశిష్టతను అధికారులు వివరించారు. ఎంపీడీవో కార్యాలయం పరిధిలో ఉన్న 21 మంది ఉద్యోగులకు ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మీ, జెడ్పిటిసి కర్రి సత్యం చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. మండలంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం పిలుపు**



**దేవరాపల్లి, జనవరి 26, మేజర్ న్యూస్:** అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం పిలుపునిచ్చింది. రాజ్యాంగం వర్ధిల్లాలి అనే నినాదంతో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న మనువాదులను అడ్డుకొని, లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అన్నారు. కులమతాలకతీతంగా అందరికీ జీవించే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు. వచ్చే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ ఎస్టీల సబ్ ప్లాన్ బడ్జెట్ ను పెంచాలని, జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మాలిబాబు, సంఘం గౌరవ అధ్యక్షులు కార్లి సాయి సుందరరావు, అధ్యక్ష, కార్యదర్శులు కాటపల్లి అప్పారావు, పతివాడ నాగభూషణం, సంఘం సభ్యులు మచ్చా రామారావు, కాటపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## 22న తోటాడలో మరిడిమాంబ ఆలయం ప్రారంభం



**మునగపాక జనవరి 26, మేజర్‌న్యూస్:** మండలంలో గ్రామ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయం ప్రారంభవోత్సవం కొరకు సోమవారం, అనకాపల్లి జగన్నాథస్వామి గుడి పంతులు(సత్తిబాబు వేద పండితుడు ) వచ్చి ప్రారంభోత్సవం రోజు చేయవలసిన కార్యక్రమాలు గురించి వివరంగా కార్యక్రమాలు తెలుపుతూ,మరియు ఆలయం ప్రతిష్ట 22--02--2026 వ తేదీన అనగా ఆదివారం ఉదయం 11:56 నిమిషాలకు పెట్టడం జరిగినది, అదే రోజు ఉదయం 5:00 గంటలు నుండి యజ్ఞాలు, హోమాలు, ఊరేగింపు మరియు ఇతర కార్యక్రమాలు జరపడం జరుగును , ఈ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగును, అదే రోజు మధ్యాహ్నం 12:00 గంటలు నుండి అన్నసమారాధన భారీగా జరుగును, కావున ఈ కార్యక్రమలలో భక్తులు, రెండు గ్రామాల ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు, ఆశీర్వదిం పొంది అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొనాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొడ్డి మంగ వేణి,కోటేశ్వరరావు, ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి, కాండ్రేగుల శేషు, మాజీ సర్పంచ్ పొలమరశెట్టి నాగేశ్వరరావు, పోలమరశెట్టి నరేంద్ర, రాపేటి పరమేష్, ఆడారి ప్రసాద్, జగదీష్, ఆళ్ల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు

## విద్యాలయాల సమీపంలో పొగాకు ఉత్పత్తులు నిషేదం

**- సీఐ స్వామినాయుడు**




**అనకాపల్లి, జనవరి 26, మేజర్‌న్యూస్:** విద్యాలయాల సమీపంలో పొగాకు ఉత్పత్తులు, గుట్కా, ఖైనీ తదితర మత్తు పదార్థాల విక్రయాలు పూర్తిగా నిషేధమని కశింకోట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అల్లు స్వామి నాయుడు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఐ అల్లు స్వామి నాయుడు, సబ్? ఇన్?స్పెక్టర్ లక్ష్మణ్ రావు, సిబ్బందితో కలిసి కశింకోట మండలంలోని అర్ఈసీఎస్ కాలేజీ పరిసర ప్రాంతాల్లోని పాన్ షాపులు, ఇతర దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యాసంస్థల పరిసరాల్లో సిగరెట్లు, గుట్కా, ఖైనీ తదితర పొగాకు ఉత్పత్తుల విక్రయాలు కోప్టా యాక్ట్ --2003 (సెక్షన్ 6) ప్రకారం నేరమని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో నిబంధనలు అతిక్రమించిన దుకాణాల యాజమానులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. యువత ఆరోగ్యాన్ని కాపాడడం లక్ష్యంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉన్న వారు కశింకోట పోలీస్ స్టేషన్ ను ఫోన్ నెంబర్ 9440786088 పై సంప్రదించాలని కోరారు.

## మండల స్థాయి అధికారులకు ఉత్తమ అవార్డులు



**దేవరాపల్లి, జనవరి 26, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పథకాలు అమలు చేసి సంక్షేమ, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ, ఫలితాలు సాధించిన మండల స్థాయి ఉద్యోగులకు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ చేతుల మీదుగా దేవరాపల్లి మండలానికి చెందిన పలువురు ఉద్యోగులకు ఉత్తమ పురస్కారాలు అందజేశారు. మండల స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ఈ సందర్భంగా ప్రశంస పత్రాలు అందించారు. అవార్డులు అందుకున్న వారిలో ఎంపీడీవో పరిపాలన అధికారి డి.వి లక్ష్మీనారాయణ, పి హెచ్ సి వైద్య అధికారిని పూజ్య మేఘన, మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. కిరణ్ కుమార్ లు ఉన్నారు. జిల్లాస్థాయిలో ఉత్తమ అవార్డులు అందుకోవడం పట్ల సంబంధిత కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం



**దేవరాపల్లి, జనవరి 26, మేజర్‌న్యూస్:** ప్రమాదవశాత్తు గాయపడిన చొక్కాకుల నాయుడును పలువురు పరామర్శించి, వైద్య సాయం నిమిత్తం తమ వంతు సాయం అందించి బాధితుడు కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నారు. మండలంలోని నాగయ్య పేట పంచాయతీ సీతంపేట గ్రామంలో తీర్థ మహోత్సవం సందర్భంగా ఇటీవల నిర్వహించిన కబడ్డీ పోటీల్లో పాల్గొన్న ప్లేయర్స్ ఆడుతున్న సమయంలో చొక్కాకుల నాయుడు అనే వ్యక్తిపై పడిపోవడం వలన కాలు విరిగిపోయింది. వెంటనే అతడిని విశాఖపట్నం కేజీహెచ్ కి తరలించడంతో ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న చొక్కాకుల నాయుడును నాగయ్య పేట మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి ఈశ్వరరావు మాస్టారు సోమవారం పరామర్శించి ఖర్చులు నిమిత్తం 3 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. వీరితోపాటు విశాఖ డైరీ యూనియన్ ప్రెసిడెంట్ వేచలపు నరేంద్ర, సిపిఐ నాయకులు వేమల కన్నబాబు, పంచాయతీ వార్డు మెంబర్ కొట్టాడ రవి, మాజీ వార్డ్ మెంబర్ చిటిమిరెడ్డి నాయుడు తదితరులు నాయుడును పరామర్శించారు.

## భరతమాత వేషధారణలో అలరించిన చిన్నారి నృత్య ప్రదర్శన



**మెలియాపుట్టి, జనవరి 26, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవ వేడుకలు మెలియాపుట్టి మండల వ్యాప్తంగా ఘనంగా పలు కార్యాలయాలు ,పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశ్యానికి స్వాతంత్రం తీసుకురావడానికి పోరాడిన సమరయోధుల గూర్చి, గణతంత్ర దినోత్సవం గురించి విద్యార్థులకు పలువురు తెలియజేశారు. మెలియాపుట్టి నలంద పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ జేజే ఎస్ ప్రతాప్ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థి భారతదేశ ఖ్యాతిని చాటి చెప్పే విధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా నలంద పబ్లిక్ స్కూల్లో ఆరో తరగతి చదువుతున్న శ్రీరామ్ లహరి భరతమాత వేషధారణ లో అలరించింది. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి మాయాజాలం

**- విదేశాల్లో ఉన్నా.. ప్రతి నెల జీతం.. - బయటపడిన ఏపీఓ మరో బాగోతం**



**సంతబొమ్మాళి, జనవరి 26, మేజర్‌న్యూస్:** మండల ఉపాధి హామీ ఎపిఓగా పనిచేస్తున్న పంగ నరసింహమూర్తి మరో అవినీతి బాగోతం బయటపడింది. హౌసింగ్, మినీ గోకులం, ఆర్టికల్చర్, గ్రావెల్ రోడ్లకు సంబంధించి లక్షల రూపాయల లబ్ధిదారులు పెండింగ్ బిల్లులను ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్, కొంతమంది అధికార పార్టీ నాయకుల ఆకౌంట్లకు నిధులు మళ్లించిన ఏపీఓ నరసింహమూర్తి బాగోతం మరొకటి బయటపడింది. విదేశాల్లో ఉన్న వ్యక్తి ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నట్లు జీతం చెల్లిస్తూ అడ్డంగా బుక్ అయ్యారు. మేఘవరం-2 ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సురాడ శ్రీనివాస్ కుమార్ గత ఏడాది అక్టోబర్ నెలలో విదేశాలకు వెళ్లి వెల్డర్ గా పని చేసుకుంటున్నారు. శ్రీనివాస్ కుమార్ విదేశాల్లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నట్లు చూపించి ప్రతి నెల శ్రీనివాస్ కుమార్ అకౌంట్ కు 9750 రూపాయలను జీతముగా చెల్లించారు. ఈ ఏడాది జనవరి వరకు నాలుగు నెలల పాటు చెల్లించారు. సదరు ఫీల్డ్ అసిస్టెంట్ తో ఏపీఓ ఒక అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తుంది. అలాగే మేఘవరం-1, ఆకాశలక్కవరం, గోవిందపురం ఫీల్డ్ అసిస్టెంట్లు తరపున బినామీ వ్యక్తులు ప్రతి బుధవారం జరిగే ఉపాధి హామీ సమావేశాలకు హాజరవుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో ఏపీవో నరసింహామూర్తి ఇష్టానుసారంగా వ్యవహరించడంపై పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై ఏపీఓ నరసింహామూర్తిని అడుగగా శ్రీనివాస్ కుమార్ విదేశాలకు వెళ్లినట్లు ఇటీవల తెలిసిందని జీతం ఆపుతామని అన్నారు. అయితే నెలలు తరబడి సమావేశాలకు రాకపోయినా తెలియకపోవడం కొసమెరుపు.

## కోష్టలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రణస్థలం, జనవరి 26, మేజర్‌న్యూస్:** రణస్థలం మండల కోష్ట పంచాయతీలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పిసిని జగన్నాథం నాయుడు ఆధ్వర్యంలో జెండా వందనం చేసి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆసిరినాయుడు , మాజీ ఎంపీటీసీ అప్పుడుదోర , యువ నాయకులు పిసిని హరికృష్ణ , కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గున్నారు.

# అక్రమ మద్యం పై పోలీసుల ఉక్కుపాదం..

- అక్రమ మద్యం విక్రయాలపై నగరమంతా ప్రత్యేక దాడులు
- నలుగు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకేసారి రైడ్‌లు
- 94 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు
- శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న అక్రమ వ్యాపారాలు
- బెల్ట్ దందా సీపీ కఠిన చర్యలు
- పోలీసు సిబ్బందిని అభినందించిన సీపీ డా. శంఖబ్రత బాగ్చి









**విశాఖ క్రైం, జనవరి 26, మేజర్‌న్యూస్:** నగరంలో అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా అరికట్టే దిశగా విశాఖ నగర పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. నగర పరిధిలోని మల్కాపురం, వన్-టౌన్, పద్మనాభం మరియు ఎం.వీ.పీ పోలీస్ స్టేషన్ల పరిధిలో అనుమతి లేకుండా మద్యం సీసాలు విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు, సంబంధిత పోలీస్ అధికారులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. పోలీసులు నిర్వహించిన సమన్వయ దాడుల్లో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తులను గుర్తించి,వారిని తక్షణమే అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి మొత్తంగా 94 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలను తదుపరి చట్టపరమైన చర్యల కోసం స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అక్రమ మద్యం విక్రయాలు ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారడమే కాకుండా,శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నాయని అధికారులు స్పష్టం చేశారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై ఎలాంటి ఉపేక్ష ఉండదని, భవిష్యత్తులో కూడా నగరమంతటా ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు. ఈ విజయవంతమైన దాడులపై విశాఖ నగర పోలీస్ కమిషనర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డా. శంఖబ్రత బాగ్చి, మల్కాపురం,వన్ టౌన్, పద్మనాభం మరియు ఎం.వీ.పీ పోలీస్ స్టేషన్ల అధికారులను మరియు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అక్రమ మద్యం విక్రయాల నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. నగరంలో శాంతి భద్రతలు పరిరక్షించడంతో పాటు, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అక్రమ మద్యం విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్నామని పోలీసు అధికారులు తెలిపారు. అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం అందిన వెంటనే తక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు కూడా తమ పరిసరాల్లో అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని నగర పోలీసులు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే అక్రమాలకు చెక్ పెట్టడం సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను తెలుసుకోవాలి

**- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు: పిన్నింటి వెంకట బానోజీ నాయుడు**

**రణస్థలం, జనవరి 26, మేజర్‌న్యూస్:** రణస్థలం మండల రణస్థలం పంచాయతీలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు పాల్గొని జెండా ఆవిష్కరించి గౌరవ వందనం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత చిన్నారులకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సరళ, ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్, ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకట రమణ , జనసేన నాయకులు సువ్వాడ రామారావు, గుడిపాటి ప్రదీప్, వార్డ్ నెంబర్స్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యాశాఖ కమిటీ అధ్యక్షులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# మునగపాక లో అభివృద్ధి పనులపై గ్రామసభ

**మునగపాక, జనవరి 26, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామ పంచాయతీలో సోమవారం గ్రామసభ సర్పంచ్ దిమ్మల అప్పారావు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా గణతంత్ర స్వతంత్రం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ అభివృద్ధి అధికారి ఎన్ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం కళాకారులను ప్రోత్సహించేందుకు సన్నిహాలు చేస్తుందని తెలిపారు. గ్రామీణ సంస్కృతి మరియు వారసత్వాన్ని గుర్తించడంలోనూ,



హస్త,కళాకారులు, విశిష్ట నైపుణ్యం కళ కళాకారుల వివరాలు గుర్తించ ధ్రువీకరించడం, జానపద కళాకారులు,నాటికలు, భోగాతాలు,నాటకాలు, దేవాలయ సంబరాలు, మేరగావ్ – మేరీ దొరోహర్ , పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని ప్రభుత్వం తెలిపిందని గ్రామ అభివృద్ధి అధికారి ఎన్ రమేష్ చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దిమ్మల అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం,దాడి పోలీస్,బొడ్డెడ అప్పలనాయుడు, దాడి ముసలి నాయుడు, ఆడారి గణేష్, బిలా లక్ష్మణరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మునగపాక లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు




**మునగపాక, జనవరి 26, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పి సత్యనారాయణ, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై పి ప్రసాద్ రావు, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో ఎం ఉషారాణి, జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించారు, 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి, తహసిల్దార్ పి సత్యనారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన హక్కులను కాపాడుకుందామని అన్నారు కులమతాలకతీతంగా అందరికీ జీవించే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు, ఎస్సై పీ ప్రసాదరావు మాట్లాడుతూ నేటి యువత రాజ్యాంగంలో ఉన్న హక్కుల గురించి తెలుసుకొని , చెడు మార్గంలో ప్రయాణించకుండా, అటు సమాజంలోనూ, ఇటు తల్లిదండ్రుల వద్ద,పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని అన్నారు, ఎంపీడీవో ఎం ఉషారాణి మాట్లాడుతూ రాజ్యాంగంలో ఉన్న విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించవలసిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు, ఈ ఓ ఆర్ డి ఎం సోమరాజు, రీ సర్వే డిటి భరత్, ఎంపీడీవో ఏవో ప్రసాద్, వీఆర్వోలు పి సురేష్, కే రమేష్, బిందు, ఎం రాము, సాయి, కన్నారావు, రేషన్ డీలర్స్ అధ్యక్షులు కోనపల్లి రామ మోహన్ రావు, కాండ్రేగుల మణికంత, ఆడారి కృష్ణ, నాగులపల్లి ఉపసర్పంచ్ గోసాల గోవింద,అప్పలనాయుడు, పోలీస్ సిబ్బంది రమణ, గణేష్, ధనరాజ్, లీలా కృష్ణ, వీఆర్ఏ శాంతి, చిన్న, రాజు, నాగేంద్ర, ఎమ్మార్వో ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ బిల్ కలెక్టర్ గా అప్పారావు

**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 26, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచిన అనకాపల్లి మండలంలో గల కొత్తూరు బిల్లు కలెక్టర్ దాసరి అప్పారావు ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం జాతీయ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ బిల్ కలెక్టర్ గా ఎంపికైన దాసరి అప్పారావుకు జిల్లా గ్రామపంచాయతీ అధికారి సందీప్ ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు పంచాయతీ ఉద్యోగులు అప్పారావును అభినందించారు.



# అనకాపల్లి ఉత్సవాలపై జిల్లా కలెక్టర్ ఆఫీసులో సమావేశం



**అచ్చుతాపురం, జనవరి 26, మేజర్‌న్యూస్:** అనకాపల్లి ఉత్సవ్ పై అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం. హాజరైన హోం మంత్రి అనిత. సమీక్షలో పాల్గొన్న యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ,పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, అధికారులు. ఈ నెల 29,30 తేదీల్లో జరగనున్న అనకాపల్లి ఉత్సవ్. అనకాపల్లి, కొండకర్ల ఆవ, ముత్యాలమ్మపాలెంలో వివిధ కార్యక్రమాలు. సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా కార్యక్రమాలు నిర్వహణ. అనకాపల్లిలో బెల్లం మార్కెట్లో మొదటిసారిగా నిర్వహించినున్న ఫ్లవర్ షో. ప్రత్యేక ఆకర్షణంగా నిలవనున్న క్రాకర్ షో. స్థానిక కళాకారులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. అధికారులు సమన్వయంతో పని చేయాలి. విశాఖ, అనకాపల్లి, అరకు ఉత్సవాలను విజయవంతం చేయాలి...హోం మంత్రి అనిత. ఎమ్మెల్యేలు.

# జిల్లా కలెక్టర్ చేతుల మీదు గా ఉత్తమ అవార్డు పొందిన ఏ ఎస్ డబ్ల్యూ ఓ బాబురావు



**నర్సీపట్నం, జనవరి 26, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం ఏ ఎస్ డబ్ల్యూ ఓ అడిదెల బాబురావు కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ చేతుల మీదుగా ఉత్తమ అధికారి గా అవార్డు పొందారు. వార్డెన్ బాబు నాయుడు కు కలెక్టర్ అవార్డు ఇచ్చినట్లు ఎ ఎస్ డబ్ల్యూ బాబురావు తెలిపారు. ఉత్తమ అధికారులుగా గుర్తించినందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా పలువురు ఎస్ డబ్ల్యూ ఓ ను వార్డెన్ ను అభినందించారు.

# నర్సీపట్నంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**– భారీ జాతీయ జెండా ఆవిష్కరణ – డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం మనకు వరం : చింతకాయల విజయ్‌లి**



**నర్సీపట్నం, జనవరి 26, మేజర్‌న్యూస్:** నర్సీపట్నంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక అల్లూరి సీతారామరాజు సెంటర్లో ఏర్పాటు చేసిన 54 అడుగుల భారీ జాతీయ జెండాను టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం ఆయన జాతీయ జెండాకు వందనం సమర్పించారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ.. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, మనల్ని మనం పాలించుకునే హక్కు, స్వేచ్ఛ, సమానత్వం వంటి అద్భుతమైన అవకాశాలను కల్పించింది మన రాజ్యాంగమేనని గుర్తుచేశారు. ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను ఆయన కొనియాడారు. కుల, మత, వర్గ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అందాలన్నదే మన రాజ్యాంగ లక్ష్యమని తెలిపారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, వీర్ సావర్కర్, భగత్ సింగ్ వంటి మహనీయుల త్యాగఫలమే నేటి మన స్వేచ్ఛా జీవితమని విజయ్ పేర్కొన్నారు. నేటి యువత, విద్యార్థులు రాజ్యాంగ పీఠిక ను తప్పక చదవాలని, మహనీయుల చరిత్రను తెలుసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించేందుకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, రాయల్ రిసార్ట్స్ అధినేత బంగారు రాజు. క్షత్రియ పరిషత్ సభ్యులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవం

**– జెండా ఎగురవేసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసిన కమిషనర్ సురేంద్ర**

**నర్సీపట్నం, జనవరి 26, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం పురపాలక సంఘంలో కమిషనర్ సురేంద్ర 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడా ఎగురవేసి గాంధీ చత్రపటానికి పూలమాలలు వేశారు. ఆయన మాట్లాడుతూ దేశానికి ఎంతోమంది త్యాగాల ఫలితమే గణతంత్ర దినోత్సవం అని ఆయన అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా ఈరోజు జెండా ఎగురవేసే అదృష్టం వచ్చిందని ఆయన గుర్తు చేశారు రాజ్యాంగం ద్వారా మనకు ఎన్నో హక్కులు లభించాయని గుర్తు



చేశారు. పురపాలక సంఘంలో బాగా పనిచేసిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సుబ్బలక్ష్మి. డి ఈ కామేశ్వరరావు. ఆర్ ఐ రవి.. మున్సిపల్ సిబ్బంది వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

## సైనిక సంక్షేమానికి అండగా 'యోగ' రామారావు

**– జాతీయ రక్షణ నిధికి రూ.లక్ష విరాళం**



**శ్రీకాకుళం, జనవరి 26, మేజర్‌న్యూస్:** భరతమాత ముద్దుబిడ్డలైన దేశ రక్షకుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శాసనసభ్యులు గొండు శంకర్ పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. యోగా గురువు, రెడ్?క్రాస్ జిల్లా శాఖ సభ్యులు యోగ రామారావు ఉచిత గురుకుల సంస్థ (హైదరాబాద్) సహకారంతో 'జాతీయ రక్షణ నిధి'కి ప్రకటించిన లక్ష రూపాయల చెక్కును సోమవారం ఆర్ట్స్ కళాశాల గణతంత్ర వేడుకల సభలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అమరవీరుల కుటుంబాలకు, గాయపడిన సైనికుల పిల్లల ఉన్నత చదువులకు ఈ నిధి ఎంతో తోడ్పడుతుందని, రామారావు సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అనంతరం ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డితో కలిసి యోగ రామారావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ పి.జగన్మోహనరావు, సభ్యులు చిన్మయి రావు తదితరులు పాల్గొన్నారు.

## మండల రెవెన్యూ కార్యాలయము వద్ద మానవహారం



**జలుమూరు, జనవరి 26, మేజర్‌న్యూస్:** స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఎమ్మార్వో జే రామారావు అధ్యక్షతన ఘనముగా మానవహారం ఆకట్టుకున్నది. స్లొగన్స్ తో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగం కావడం మనకు గర్వకారణం అని పేర్కొన్నారు. రాజ్యాంగంలో పొందబరిసిన మన విధులను మనము నిర్వహించినప్పుడే మనము న్యాయం చేకూర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు మొయ్యి శ్రీనివాసరావు, తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో గణతంత్ర దినోత్సవం

**– పతాక ఆవిష్కరణ చేసిన డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి.జి.డి బాలాజీ**

**శ్రీకాకుళం / ఎచ్చెర్ల, జనవరి 26 మేజర్‌న్యూస్:** ఘనంగా రాజీవ్ గాంధీ యూనివర్సిటీ లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో పతాకావిష్కరణ డైరెక్టర్ ఆచార్య కె.వి.జి.డి బాలాజీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ కొక్కిరాల వెంకటగోపాల ధనబాలాజీ, పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్ శివరామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, అధ్యాపకులు ముకుందరావు, క్యాంపస్ 2 ఇన్చార్జి సాగర్ ,ఫిజికల్ ఎడ్యుకషన్ విభాగం రాజు,దిలీప్, ఉద్యోగులుసహ ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భీమిలి బీచ్ లో పర్యాటకుల పై దాడి చేసిన ఫోటోగ్రాఫర్‌లు

**– ఫోటోగ్రాఫర్ లపై ఆగ్రహం వ్యక్తం చేసిన భీమిలి సిఐ బి తిరుమలరావు**





పద్మనాభం, జనవరి 26,మేజర్ న్యూస్: సోమవారం భీమిలి బీచ్ ని సందర్శించడానికి తిరుపతి నుండి వచ్చిన 12 మంది పర్యాటకులపై, భీమిలి బీచ్ లో ఉన్నటువంటి ఫోటోగ్రాఫర్ లు దాడి చేసిన ఘటన వెలుగులోనికి వచ్చింది. బీచ్ పర్యటనలో ఉన్నటువంటి పర్యాటకులను చూసి అక్కడ ఉన్న ఫోటోగ్రాఫర్ ఒకరు వాళ్లను చూసి వాళ్లను చూసి, లుంగీ గాడు వచ్చాడు, లుంగీ బ్యాచ్ వచ్చిందని కామెంట్ చేసినట్లు తెలుస్తుంది. ఫోటో తీసుకోవాలని ఫోటోగ్రాఫర్ లు తమను పదేపదే ఇబ్బంది పెట్టారని, మేము వద్దని ఎంత చెప్పినా వినకుండా తిరిగి మమ్మల్ని కామెంట్ చేశారని పర్యాటకులు వాపోయారు. అంతటితో ఆగకుండా పర్యాటకులపై అసభ్యకర పదజాలంతో విరుచుకుపడ్డారని, దీంతో సహించలేని పర్యాటకులు మీరు ఇలా చేయడం తగదని, దూర ప్రాంతం నుండి భీమిలి అందాలను ఆస్వాదించడానికి వచ్చిన తమను ఇలా బాధ పెట్టడం సరికాదని చెప్పినప్పటికీ, అంతటితో ఆగకుండా తమపై విచక్షణారహితంగా దాడి చేశారని , దీంతో గత్యంతరం లేక భయాందోళనకు గురి అయిన తాము 112 డయల్ చేసి పోలీస్ వాళ్లకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. దీంతో వెంటనే స్పందించిన భీమిలి పోలీసులు హుటా హుటిన బీచ్ కు వెళ్లి, పర్యాటకులపై దాడి చేసినటువంటి ఫోటోగ్రాఫర్ లను పోలీస్ స్టేషన్ కు తరలించారు. పర్యాటకులు కూడా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫోటోగ్రాఫర్ లపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ఇరు పార్టీలతో భీమిలి సిఐ బి తిరుమలరావు మాట్లాడి ఫోటోగ్రాఫర్ లపై కేసు నమోదు చేస్తామని చెప్పడంతో, పర్యాటకులు మేము దూర ప్రాంతం నుండి వచ్చామని, మరలా కేసు కోసం అంత దూరం నుండి రాలేమని, కేసు నమోదు చేయకుండా, క్షమాపణ చెప్తే సరిపోతుందని పర్యాటకులు తెలపడంతో ఫోటోగ్రాఫర్ లు పర్యాటకులకు క్షమాపణ చెప్పారు. ఈ ఘటనపై భీమిలి సీఐ బి తిరుమలరావు మాట్లాడుతూ ఎంతో రాష్ట్రంలోనే కాకుండా దేశం మొత్తం ప్రాధాన్యత ఉన్నటువంటి భీమిలి ప్రాంతానికి వస్తున్న పర్యాటకులపై ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, రాబోయే రోజుల్లో భీమిలి బీచ్ లో ఉన్నటువంటి ఫోటోగ్రాఫర్ లు పర్యాటకులతో మర్యాదగా నడుచుకోవాలని, గౌరవంగా ప్రవర్తించాలని లేనిపక్షంలో అటువంటి ఫోటోగ్రాఫర్ లపై రౌడీ షీట్ ఓపెన్ చేసి, ఇంకెప్పుడూ బీచ్ లో కనిపించకుండా చేస్తానని హెచ్చరించారు. రాబోయే రోజులలో ఫోటోగ్రాఫర్ ల అందరికీ కౌన్సెలింగ్ కూడా ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. అనంతరం వెంటనే స్పందించిన భీమిలి పోలీసులకు పర్యాటకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ వైద్యాధికారిణిగా డాక్టర్ నందిని




**సంతబొమ్మాళి, జనవరి 26, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం సంతబొమ్మాళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఎన్. నందిని కు సోమవారం శ్రీకాకుళం పట్టణంలో ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆధ్వర్యంలో డిఎం అండ్ హెచ్ఓ కె.అనిత చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. జిల్లాలో ఉత్తమ వైద్యాధికారిణిగా కలెక్టర్ ఆధ్వర్యంలో డి ఎం అండ్ హెచ్ ఓ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం గర్వకారణంగా ఉందని సంతబొమ్మాళి వైద్యాధికారిణి డాక్టర్ నందిని అన్నారు. ఈ ప్రతిభ ప్రశంస పత్రం అందుకోవడం వెనుక సిబ్బంది కృషి ఉందని అన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న

**– ఎమ్మెల్యే బగ్గు..**



**పోలాకి, జనవరి 26, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం, మబగాం గ్రామంలో మాజీ సైనికుల ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకున్నారు.ప్రజాస్వామ్యం,సమానత్వం, సమగ్ర అభివృద్ధి దిశగా ప్రతి ఒక్కరు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.యువత దేశ భవిష్యత్తును నిర్మించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా 77 వ గణతంత్ర వేడుకలు




**నర్సీపట్నం, జనవరి 26, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం ప్రభుత్వ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీవో వివి రమణ జండా ఎగురవేశారు. తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ఎల్ రామారావు జండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం రచించిన మహనీయులు డాక్టర్ అంబేద్కర్ అని ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా స్వతంత్ర ఫలాలు అందరకు అందుతున్నాయని గుర్తు చేశారు. రాజ్యాంగం మనకు అందిన హక్కుని దాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు పొందిన డిప్యూటీ తాసిల్దార్ ఎలక్షన్ బోనంగి సుధావాణి వీఆర్వో డివి లక్ష్మి, విలేజ్ సర్వేయర్ ఎస్ రమణ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నాయుడు. డిటి సత్యనారాయణ. వీఆర్వోలు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నక్కపల్లి లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు



**నక్కపల్లి, జనవరి 26, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన నక్కపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నరసింహ మూర్తి, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో చైతన్య, జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించారు, 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి, తహసిల్దార్ నరసింహ మూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన హక్కులను కాపాడుకుందామని అన్నారు కులమతాలకతీతంగా అందరికీ జీవించే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు, ఎంపీడీవో చైతన్యమాట్లాడుతూ నేటి యువత రాజ్యాంగంలో ఉన్న హక్కుల గురించి తెలుసుకొని, చెడు మార్గంలో ప్రయాణించకుండా, అటు సమాజంలోనూ, ఇటు తల్లిదండ్రుల వద్ద,పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని అన్నారు, రాజ్యాంగంలో ఉన్న విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించవలసిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమము నక్కపల్లి డిటి నారాయణ నారావు, సర్వేఈయర్ సత్తిబాబు, నక్కపల్లి మండల పరిపరిషత్ ఎవో సీతారామరాజు, ఎమ్ఈవో నరేష్, వైకాపా నాయకులు వీసకీ రామకృష్ణ,మండల వైస్ఎంపిపి వీసం నానాజీ ,మండల పరిషత్ శిబ్బంధి తదితరులు పోల్గొన్నారు.

## గణంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సంతబొమ్మాళి, జనవరి 26, మేజర్‌న్యూస్:** మండలం లో మలగం పంచాయతీ దేవల్లివానిపేట గ్రామం లో 77వ గణతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం పాటశాలలో పిల్లలకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కొన్న లింగరాజు , బిజెపి నేత కామయ్య ప్రసంగిస్తూ గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించి, జాతీయ నాయకుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేపల్లి మోహన్, పోతయ్య , వెంకటేష్, అప్పయ్య ,రాజు, రవి కుమార్, రాంకుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఇంజనీర్లకు ఉత్తమ అవార్డులు



**నర్సీపట్నం, జనవరి 26, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం ఏపీ ఈపీడీసీఎల్ విద్యుత్ శాఖ ఇంజనీర్లు కేవీ తిరునాథరావు. ఏఈ మనోజ్ కుమార్ కు చైర్మన్ పృథ్వి తేజ్ చేతులమీదుగా ఉత్తమ అధికారులుగా అవార్డులు పొందారు. ఈ సందర్భంగా డిఈఈ త్రినాధరావు మాట్లాడుతూ ప్రధాన మంత్రి సూర్య ఘర్ ప్రోగ్రాము ను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు సోలార్ పవర్ అందించినందుకు అధికారులు గుర్తించి అవార్డులు అందించారని తెలిపారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

## జిల్లాలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేత**



**అనకాపల్లి, జనవరి 26, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం, ఎస్పీ క్యాంప్ కార్యాలయం, ఎన్.టి.ఆర్ మైదానంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. రాజ్యాంగ స్ఫూర్తిని చాటుతూ పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజల సమక్షంలో ఈ ఉత్సవాలు నిర్వహించబడ్డాయి. జిల్లా పోలీస్ కార్యాలయం, ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో పతాకావిష్కరణ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వారి సతీమణి, గౌరవ 3వ అదనపు సివిల్ జడ్జ్, 13వ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ నికిత సెంగర్ సంయుక్తంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసు బలగాల నుండి జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ?"1950 జనవరి 26న మన రాజ్యాంగం అమలులోకి రావడంతో భారతదేశం సంపూర్ణ గణతంత్ర రాజ్యంగా అవతరించింది. ప్రతి పోలీస్ అధికారి రాజ్యాంగబద్ధమైన విలువలను కాపాడుతూ, ప్రజల సేవలో పునరంకితం కావాలి." అన్నారు. పరేడ్ గ్రౌండ్స్ వద్ద ఆకట్టుకున్న ప్రదర్శనలు. అనకాపల్లి పట్టణంలోని ఎన్.టి.ఆర్ మైదానంలో జరిగిన ప్రధాన వేడుకల్లో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ జాతీయ జెండాను ఎగురవేశారు. పరేడ్ కమాండర్ బి.రామకృష్ణారావు నేతృత్వంలో ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది నిర్వహించిన కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శాంతిభద్రతల పరిరక్షణలో కీలకమైన 'వజ్ర' వాహనం, మహిళా భద్రత కోసం కేటాయించిన ప్రత్యేక వాహనాలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. జిల్లా పోలీస్ జాగిలాలు (గోల్డీ, రీటా, వోల్గా, బన్నీ, రైడర్, రియో) చేసిన విన్యాసాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. విధి నిర్వహణలో అసాధారణ ప్రతిభ కనబరిచిన 79 మంది పోలీస్ అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రశంసలు పొందిన వారిలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, ఇన్స్పెక్టర్లు ఎస్.బాల సూర్యారావు, ఏ.స్వామి నాయుడు, జె.మురళి, ఎస్సైలు జి.రవికుమార్, డి.లక్ష్మీనారాయణ, కె.సన్నీ బాబు, డి.నాగేంద్ర, వై.వి.వి.సత్యప్రసాద్, ఏ.వీబీషణరావు, జీ.ఎస్.వి.మహాలక్ష్మి, షేక్ షాహిబా అంజుమ్ ఇతరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, వివిధ డివిజన్ల డీఎస్పీలు, ఎం.శ్రావణి, పి.శ్రీనివాసరావు, శ్రీ వి.విష్ణు స్వరూప్, కృష్ణ చైతన్య, ఎస్.బి డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్, ఏవో తిలక్ బాబు, ఇన్స్పెక్టర్లు, బాల సూర్యారావు, లక్ష్మణ మూర్తి, నర్సింగరావు, ఆర్.ఐలు రామకృష్ణారావు, మన్మధరావు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమరావతి నేలపాడు పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**శ్రీకాకుళం, జనవరి 26, మేజర్‌న్యూస్:** అమరావతిలోని నేలపాడు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేలా రూపొందించిన శకటాలను ప్రత్యేకంగా పరిశీలించి అభినందించారు. రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలను ప్రతిబింబించే శకటాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు స్పష్టంగా కనిపించాయని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రతి వర్గానికి న్యాయం చేకూరేలా సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ భావజాలాన్ని పెంపొందిస్తూ, ప్రజల్లో దేశభక్తిని మరింత బలపరిచాయని పాల్గొన్న అధికారులు, ప్రజలు అభిప్రాయపడ్డారు.

## ఉత్తమ సేవలు అందించినందుకు అవార్డు



**జలుమూరు, జనవరి 26, మేజర్‌న్యూస్:** మండలంలోని వైద్యరంగంలో అచ్యుతాపురం పిహెచ్సి వైద్యాధికారిని పూజారి సుజాతకు, సవిరిగాం పిహెచ్సి కి చెందిన బెస్ట్ ఎంపీహెచ్ఈఓ సిమ్మ సోమేశ్వరరావుకు జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ కే అనిత ద్వారా ఉత్తమ సేవలు అందించినందుకు 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ అవార్డును అందుకున్నారు. అదేవిధంగా విద్యారంగంలో సిఆర్ఎంటిగా మండల ఎంఆర్సి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పి వైకుంఠ రావు కు ఉత్తమ అవార్డు లభించింది. సోమవారం జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాలరావు చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేశారు ఎంఈఓ లు బమ్మిడి మాధవరావు, ఎం వి ఆర్ ఎస్ ప్రసాదరావు, ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు. ఈ అవార్డుతో తన బాధ్యతలు మరింత పెరిగాయని పేర్కొన్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 26, మేజర్‌న్యూస్:** దేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ విలువలు, దేశ సమగ్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు మరింత శోభను చేకూర్చారు. దేశభక్తి నినాదాలు, సౌహార్ద వాతావరణంతో కార్యాలయ ప్రాంగణం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది.

## విశాఖ బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గా బొడ్డేటి గంగా మహేష్



**అక్కయ్యపాలెం, జనవరి 26, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గా బొడ్డేట్ గంగా మహేష్ ని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకతో నన్ను నియమించినందుకు విశాఖ జిల్లా అధ్యక్షులు మరియు ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె.రాజుని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సతీష్ ,శ్రీ రవి రాజు , రొంగలి జగన్నాథం, సతీష్ వర్మ, సన్యాసిరావు, మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గొన్నా కళాశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడుకు సెక్రటరీ హేమచంద్ నాయుడు



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 26 మేజర్‌న్యూస్:** గొన్నా కళాశాలలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గొన్నా కళాశాల కరస్పాండెంట్ = సెక్రటరీ) జి. హేమచంద్ నాయుడు పాల్గొని జాతీయ జండాని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ దేశ ప్రగతికి యువత పాలు పంచుకోవాలన్నారు. మానవ వనరులను సద్వినియోగం చేసుకుంటే దేశాభివృద్ధి జరుగుతుంద న్నారు. నూతన ఆవిష్కరణలు ప్రోత్సా హించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి జి. పూర్ణ ప్రిన్సిపల్ డాక్టర్ మూర్తి, లెక్చరర్ కరుణ. పోతురాజు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు బజార్ సిబ్బందికి రాష్ట్ర స్థాయి అవార్డులు



**విశాఖపట్నం, జనవరి 26, మేజర్‌న్యూస్:** విశాఖలోని పలు రైతు బజార్లలో పని చేస్తున్న పలువురు ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర స్థాయి అవార్డులు దక్కాయి. ఎం వి పి కాలనీ రైతు బజార్ ఎస్టేట్ అధికారి కె. వరహాలు, గోపాలపట్నం రైతు బజార్ ఎస్టేట్ అధికారి జి. ప్రసాద్, సీతమ్మధార రైతు బజార్ సహాయకుడు కె.సతీష్ కుమార్ లు గుంటూరులోని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ప్రధాన కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రైతు బజార్ల సి ఈఓ మాధవిలత గారి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. రైతు బజార్ల నిర్వహణ, వినియోగదారులతో కలిసి బజార్ల అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు వీరికి ఈ అవార్డులు దక్కాయి. రైతు బజార్ల సిబ్బంది రాష్ట్ర స్థాయిలో అవార్డులు అందుకోవటం ఇదే మొదటి సారి కావడం విశేషం. తమకు రాష్ట్ర స్థాయిలో అవార్డులు రావటం తమ బాధ్యత ను మరింత పెంచాయని ఈఓ లు ప్రసాద్, వరహాలు, సహాయకుడు సతీష్ కుమార్ లు తెలిపారు

## ఎస్.బి.ఐ హెచ్ ఎల్ సి 2లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఏజీఎం కే మల్లికార్జునరావు





**మాధవధర, జనవరి 26, మేజర్‌న్యూస్:** ఎస్ బి ఐ హెచ్.ఎల్.సి 2 లో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా భాగస్వామ్య మయ్యారు. దేశభక్తిని ఇనుమడింపజేస్తూ కార్యాలయ సిబ్బంది దేశభక్తి గీతాలను ఆలపించారు. ముందుగా ఏజీఎం కే మల్లికార్జునరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మాజీ సైనికు ఉద్యోగులుచే గౌరవ వందనం స్వీకరించారు. కార్యాలయ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. గణతంత్ర దినోత్సవ విశిష్టతను తెలియజేశారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం సంస్థ ఏర్పాటు చేసిన విద్యార్థులు డ్రాయింగ్ కాంపిటేషన్, క్రీడల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ మేనేజర్లు ఆర్. శ్రీనివాసరావు, బసవ శ్రీనివాసరావు, తోపాటు అధికారులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# హైరైజ్ భవనాల్లో అగ్ని భద్రత సవాల్

### పాత సాంకేతికత, నిర్వహణ లోపాలపై ఆందోళనలు



**విశాఖపట్నం, జనవరి 26, మేజర్‌న్యూస్:** నగరాల్లో హైరైజ్ భవనాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో అగ్ని భద్రతపై ప్రశ్నలు మళ్లీ ముందుకు వస్తున్నాయి. భద్రతా పరికరాలు తప్పనిసరిగా అమర్చుతున్నప్పటికీ, అవి అత్యవసర పరిస్థితుల్లో సమర్థంగా పనిచేస్తాయా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలి అగ్ని ఘటనలు భవనాల్లో అమర్చిన పరికరాల పనితీరుపై దృష్టి సారించాయి. నిర్మాణ రంగ వర్గాల ప్రకారం, అనేక భవనాలు నిబంధనలకు అనుగుణంగా వ్యవస్థలు ఏర్పాటు చేసినా, వాటికి మద్దతు ఇస్తున్న సాంకేతికత పాతదే. సరైన నిర్వహణ లేకుండా ఉన్న స్మోక్ డిటెక్టర్లు, స్ప్రింక్లర్లు, కంట్రోల్ ప్యానెల్లు ప్రమాద సమయంలో స్పందనను దెబ్బతీస్తున్నాయి. అగ్ని భద్రతను కేవలం నిర్మాణ దశలో పూర్తి చేయాల్సిన విధిగా కాకుండా, నిరంతర బాధ్యతగా చూడాలని క్రెడాయ్ ప్రతినిధులు సూచిస్తున్నారు. పరికరాల స్థితిని తరచూ పరిశీలించడం, నవీకరణలు చేయడం అవసరమని పేర్కొన్నారు. క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ అధ్యక్షుడు ఈ. అశోక్ కుమార్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు వినియోగం కీలకమని చెప్పారు.ఎ ఐ ఆధారిత నమూనాలు సంక్లిష్ట వ్యవస్థలను వేగంగా విశ్లేషించి, అగ్ని ప్రవర్తనను అంచనా వేయగలవన్నారు. దీని ద్వారా నిర్ణయాలు త్వరగా తీసుకోవడం, వనరుల వినియోగం మెరుగుపరచడం సాధ్యమవుతుందని వివరించారు. ఎ ఐ సిమ్యులేషన్లతో పొగ, వేడి వ్యాప్తి మార్గాలను ముందుగానే అంచనా వేసి ప్రమాద ప్రాంతాలను గుర్తించవచ్చన్నారు. సెన్సార్ డేటాను తక్షణం విశ్లేషించడం ద్వారా అగ్ని ప్రారంభ సంకేతాలను గుర్తించి వేగంగా స్పందించవచ్చని తెలిపారు. గత డేటా ఆధారంగా ఆవిరి, వంట పొగ, దూళి వల్ల వచ్చే తప్పుడు అలారంలను తగ్గించవచ్చన్నారు. అలారంలు, స్ప్రింక్లర్లు, కెమెరాలు, వెంటిలేషన్ వ్యవస్థలు సమన్వయంతో పనిచేయడంలో ఎ ఐ తోడ్పడుతుందని, పరికరాల్లో లోపాలను ముందుగానే గుర్తించవచ్చని చెప్పారు. అయితే సాంకేతికత ఒక్కటే సరిపోదని అగ్నిమాపక శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. పరికరాల నియమిత తనిఖీలు, సిబ్బందికి శిక్షణ, భద్రతా ఆడిట్లు, మాక్ డ్రిల్లులు నిర్వహించడం ద్వారా మాత్రమే అగ్ని ప్రమాదాలపై సిద్ధత పెరుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు. అధిక జనసాంద్రత గల హైరైజ్ నివాసాల్లో ఇది మరింత అవసరమని హెచ్చరిస్తున్నారు.

## ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**మధురవాడ, జనవరి 26, మేజర్‌న్యూస్:** 77వ ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా రక్త ధాన శిబిరం నిర్వహించారు. మధురవాడ గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం (59/2012 ) అధ్యక్షులు సూరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు రక్త ధాన శిబిరం సోమవారం మధురవాడ సంఘం కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించారు. రక్త ధాన శిబిరంలో ముఖ్య అతిధులుగా గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం (59/2012 ) గౌరవ అధ్యక్షులు చలుమూరు నాయుడు బాబు పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ రక్త ధాన శిబిరం గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం (59/2012 ), ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం (59/2012 ) అధ్యక్షులు సూరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ముందుగా 77వ ఘనతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియచేసారు. అనంతరం రక్త దానం అనేది అన్ని దానాలలో ముఖ్య మైనది, రక్తం దానం చేయటం వల్ల కులామతాలకు అతీతంగా రక్తం అవసరమైన అత్యవసర సమయంలో వారికి రక్తం అందటంతో వారి ప్రాణాలను కాపాడిన వారమవుతారని అన్నారు. అదేవిధంగా సంఘం ఆధ్వర్యంలో సభ్యులు అందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నర్వహిస్తూ వెలమ సభ్యులు అభివృద్ధికి తోట్పడతామణి ఈ సందర్భంగా ఆయన తెలియచేసారు. కార్యదర్శి, బాదిరెడ్డి రవి శంకర్ మాట్లాడుతూ ముందుగా ఘనతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఘనతంత్ర దినోత్సవం నాడు గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం (59/2012) తరపున సేవా కార్యక్రమం చేయాలని సభ్యులు అందరూ కలిసి ఈ రక్త ధాన శిబిరం నిర్వహించామని తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ దొగ్గ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ముందుగా ఘనతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఘనతంత్ర దినోత్సవం స్వాతంత్ర సమరయోధులు ఎంతోమంది ప్రాణత్యాగాలు చేస్తే భారత దేశానికి 1947 ఆగష్టు 15 న స్వతంత్రయం వచ్చిందని అనంతరం దేశాన్ని పాలించాలి అంటే రాంజ్యాంగం రూపొందించాలనే నిర్ణయంతో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో 299 మంది పాల్గొని 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి దాదాపు 45లక్షల రూపాయలు వెచ్చించి 1949 నవంబర్ 26 న రాజ్యాంగం రచించారని దానిని 1950 జనవరి 26 అమలు చేశారని గుర్తు చేసారు. అంతటి విలువైన రాజ్యాంగం అమలు పరిచిన రోజున ప్రతీ యేటా ఘనతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. అందులో భాగంగా 77వ ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు చేయాలని తలంపుతో సంఘం సభ్యులు సహాయ సహకారాలతో ఎన్టీఆర్ ట్రస్ట్ భాగస్వామ్యంతో రక్త ధాన శిబిరం నిర్వహించామని తెలిపారు. ముఖ్యంగా మధురవాడ ప్రాంత వెలమ సభ్యులలో ముక్యులైన పి ఎస్ నాయుడు ఇటీవల రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్ గా నియమితులైన సందర్భంగా సంఘం సభ్యులు, మరియు వెలమ బంధువులు అందరి తరపున శుభాకాంక్షలు తెలియచేసారు. అదేవిధంగా గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం సభ్యులు వెలమ కుటుంభ సభ్యుల అభివృద్ధికి అధ్యక్షులు సూరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో అన్ని విధాలా సహాయ సహకారాలకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి: సిరిపురపు గౌరీ శంకర్,మెండ : సింహాచలం నాయుడు,తెంటు : సూర్యనారాయణ, మాస్టర్, పెద్ద పెంకి :శశికాంత్ మాస్టారు, బి: జగన్నాథం,రొంగలి: సంతోష్,అనిమిరెడ్డి : రమణ,సబ్బవరపు :లక్ష్మీనారాయణ,ముమ్ములూరి: రమేష్ నాయుడు,జాగరపు :సతీష్, సిరిపురపు: శ్రీహరి, సిరికి: సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారుల ప్రతిభకు గణతంత్ర దినోత్సవ ఘనత





























